ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

20-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 109, పేజీలు : 12 వెల : 6.50


మూడు దేశాల పర్యటనకు ప్రధాని మోడీ 9లో

అదానీ, హిండెన్‌బర్గ్ కేసులో సెబీ దర్యాప్తు సహేతుకమే

## ఎస్సీ గురుకుల పాఠశాలల టీచర్ల వేతనాలు పెంపు

### మంత్రి నాగార్జున



**విజయవాడ,మే19, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ఎస్సీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల వేతనాలను పెంచి నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మెరుగు నాగార్జున వెల్లడించారు. 1791 మంది పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల వేతనాలు పెంచుతూ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసామని తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీచర్ల తో పాటుగా వ్యాయమ ఉపాధ్యాయులు, హెల్త్ సూపర్ వైజర్ల వేతనాలు కూడా పెంచామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీఆర్ అంబేద్కర్ ఎస్సీ గురుకులాల్లో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లు. సీజీటీలు, టీజీటీలు. పీఇటీలు హెల్త్‌సూపర్ వైజర్ల వేతనాలు పెంచాలంటూ ఉపాధ్యాయులు చేసిన విజ్ఞప్తి మేరకు బోర్డు ఆఫ్ గవర్నర్స్ సమావేశంలో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. గతంలో జూనియర్ లెక్చరర్‌ల వేతనం రూ.18వేలు ఉండగా, దీనిని రూ.24,150లకు పెంచామని చెప్పారు. పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లు(పీజీటీ) వేతనం రూ.16,100లు ఉండగా దీన్ని 24,150కు పెంచామని తెలిపారు. ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు(టీజీటీ)వేతనం రూ. ≫2



# 2వేల నోటు రద్దు

● ఆర్‌బిఐ సంచలన నిర్ణయం ● సెప్టెంబర్ 30 వరకు నోట్లు మార్చుకునే అవకాశం ● రోజుకు 20వేల చొప్పున ఏ బ్యాంక్‌లోనైనా నోట్లు మార్చుకోవచ్చు ● ప్రజలకు ఇక రెండువేల నోట్లు ఇవ్వొద్దని బ్యాంకులకు ఆదేశం

**న్యూఢిల్లీ, మే 19:** ప్రస్తుతం చెలామణీలో ఉన్న రెండువేల రూపాయల కరెన్సీ నోట్లను ఇకపై ఉపసంహరిస్తున్నట్లు భారత రిజర్వుబ్యాంకు ప్రకటించింది. ప్రస్తుతం చెలామణీలో ఉన్న నోట్లను బ్యాంకుల్లో డిపాజిట్‌చేసుకోవాలని, లేనిపక్షంలో చిన్న స్థాయి నోట్లకు వచ్చే సెప్టెంబరు 30వ తేదీలోపు మార్పిడి చేసుకోవాలని ఆర్‌బిఐ ప్రకటించింది. నిర్వహణ సామర్థ్యం, వెసులుబాటుకోసం, బ్యాంకు రోజువారి కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలుకుండా రెండువేల నోట్ల ఎక్స్ఛేంజిని ఒకేసారి 20వేలకు మించకుండా చేసుకోవచ్చని ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఏబ్యాంకులో అయినా మార్పిడిచేసుకోవచ్చని తెలిపారు. బ్యాంకుల పనివేళల్లో రోజువారి విధులకు అడ్డంకిగా మారకుండా ఉండేందుకే రోజుకు ఒక వ్యక్తి 20వేల వరకూ నోట్లనునమార్పిడిచేసుకునే సౌలభ్యం ఈనెల 23వ తేదీనుంచి అమలుకు వస్తుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. స్వచ్ఛమైన కరెన్సీన చెలామణి లక్ష్యంతో ఆర్‌బిఐ ప్రస్తుతం ఉన్న రెండువేల కరెన్సీ నోట్లను ఉపసంహరిస్తోందని, సెప్టెంబరు 30వ తేదీవరకూ అన్ని బ్యాంకులు వాటిని మార్పిడిచేసుకోవడం, లేదా డిపాజిట్‌చేసుకునేందుకు కస్టమర్లకు వెఉలుబాటు కల్పించాలనిసూచించింది. ఇకపై బ్యాంకులు రెండువేల నోట్లను జారీచేయవద్దని తక్షణమే ఈ ఆదేశాలు అమలుకు వస్తాయని వివరించింది. ఆర్‌బిఐ 21 ప్రాంతీయ కార్యాలయాల్లోకూడా 20వేలకు మించకుండా రెండువేల కరెన్సీనోట్లను మార్చుకోవచ్చని వివరించింది. 2000 కరెన్సీ నోట్లను 2016లో అమలుకు తెచ్చింది. ఆర్థికవ్యవస్థలో కరెన్సీ అవసరాలకు అనుగుణంగా ఆనాడు ఈ కరెన్సీ నోట్లను చెలామణీలోకి తెచ్చింది. ఆనాడు 500రూపాయలు, 1000 రూపాయల కరెన్సీ నోట్లను రద్దుచేసి వాటిస్థానంలో 2000 నోట్లను అమలుకు తెచ్చింది. వాస్తవానికి 2016లోనే ఈ నోట్లను చెలామణిలోకి తెచ్చిఆన 2018:19 సంవత్సరాలోనే ఈ నోట్ల ముద్రణను నిలిపివేసింది. 2017 నాటికి చెలామణిలో ఉన్న నగదు మొత్తంలో రూ.2 వేల నోట్ల వాటా 89శాతంగా ఉంది. 2018 మార్చి 31వ తేదీనాటికి 6.73 లక్షలకోట్ల విలువైన నోట్లు చెలామణిలో ఉన్నాయి. 2023 మార్చినాటికి ఆ విలువ రూ.3.62 లక్షలకోట్లకు తగ్గింది. అంటే చెలామణిలో ఉన్న మొత్తం నగదులో రెండువేల నోట్ల వాటా 10.8శాతానికితగ్గినట్లు ఆర్‌బిఐ వెల్లడించింది.



రైతులకు అందుబాటులో

## విత్తనాలు, ఎరువులు

### మంత్రి ఆదిమూలపు సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు**


వ్యవసాయ సీజన్ ప్రారంభం కాబోతున్నందున రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రపురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చెప్పారు. జిల్లా వ్యవసాయసలహా కమిటీ సమావేశం శుక్రవారం ప్రకాశం భవనంలో ఛైర్మన్ ఆళ్ళ రవీంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి సురేష్ మాట్లాడుతూ గత ఏడాది వినయోగాన్ని, ప్రస్తుత ఏడాది పరిస్థితులను అంచనావేసి ముందుగానే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని చెప్పారు. ఎరువులు, విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా స్థానికంగానే రైతులకు అందించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ విధానమని చెప్పారు. ఆర్‌బికెలు రైతుల అన్ని అవసరాలు తీర్చే ఆధునిక దేవాలయాలు అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు కూడా ఆర్‌బికెల ద్వారా రైతులకు పూర్తి స్థాయిలో సేవలు అందించాలని మంత్రి స్పష్టం చేశారు. ఎంఆర్‌పి ధరలను ఉల్లంఘించి ఎరువులను, విత్తనాలను విక్రయించకుండా బహిరంగ మార్కెట్‌పైనా దృష్టిపెట్టాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెలా ఆర్‌బికె మండలస్థాయిలో జరిగే వ్యవసాయ సలహా కమిటీ సమావేశంలో సభ్యులు ప్రస్తావిస్తున్న అంశాలకు అధిక ప్రాదాన్యం ఇచ్చి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన అంశాలపై జిల్లా వ్యవసాయ సలహాకమిటీ సమావేశంలో తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపుదామని ఆయన చెప్పారు. జడ్పీఛైర్మపర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితి ఎదురైనా అండగా ఉంటామనే ధైర్యం రైతులకు కల్పించాలని పిలుపునిచ్చారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వలన పంటలు దెబ్బతిన్న రైతులను త్వరగా ఆదుకునేలా పర్యవేక్షించాలని ఆమె సూచించారు. బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ కలిసి పనిచేసి రైతులకు అండగా నిలవాలని వెంకాయమ్మ కోరారు. ఆళ్ళ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ పంటల సేకరణ, ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియలో ఎదురవుతున్న సాంకేతికసమస్యలను సత్వరమే ≫2

# ఘనంగా 'వలంటీర్‌కు వందనం'

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు సచివాలయ వలంటీర్లు బ్రాండ్ అంబాసిడర్లు

సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులు ప్రదానం

2,33,719 మంది వలంటీర్లకు రూ.243.34 కోట్ల నగదు పురస్కారాలు: సిఎం జగన్





వలంటీర్లుకు ప్రభుత్వం అందిస్తున్న నగదు పురస్కారానికి సంబంధించిన భారీ చెక్కు నకలును ఆవిష్కరించిన సీఎం జగన్

**విజయవాడ,మే19, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం రాజకీయాలకు, మతాలు, కులాలకతీతంగా నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను స్వచ్ఛందంగా ప్రజల దగ్గరకు తీసుకువెళ్తున్న సచివాలయాల వాలంటీర్ల కృషి అభినందనీయమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. అన్ని వర్గాలకు నిస్వార్ధంగా ప్రభుత్వ పథకాల లబ్ది అందించడానికి నిర్విరామంగా సహకరిస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్వహించే సంక్షేమ కార్యక్రమాలకు గ్రామ/వార్డు వాలంటీర్లు బ్రాండ్ అంబాసిడర్‌లన్నారు. వారి సేవలకు గుర్తింపుగా పురస్కారాలను, నగదు బహుమతులను ఇవ్వడం తమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజలకు, ప్రజాప్రభుత్వానికి మధ్య వారధులు, సారధులుగా వాలంటీర్లు వ్యవహరిస్తున్నారన్నారు. తూర్పున సూర్యుడు ఉదయించకముందే చిక్కటి చిరు నవ్వులతో గుడ్‌మార్నింగ్ చెప్పి ప్రతి అవ్వాతాతకు మంచి మనవడిగా, మనవరాలిగా, ప్రతి వింతువుకు, దివ్యాంగుడికి చెల్లెమ్మ, అక్కలా, తమ్ముడు-అన్నలా ప్రతి నెలా ఒకటో తారీఖున అక్షరాల 64లక్షమందికి ప్రభుత్వ పెన్షన్‌అందిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,33,719మంది గ్రామ/వార్డు సచివాలయాల వాలంటీర్లు రూ.243.34కోట్లు నగదును, పురస్కారాన్ని ఈ యేడాదికి అందిస్తోంది. ఈ మొత్తంతో కలిపి ప్రభుత్వం ఇప్పటి వరకు మొత్తం 705.68 కోట్లు అందించారు. వీరు ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రజల చెంతకు తీసుకుని వెళ్ళుతున్నారు. వారి సేవలకు గుర్తుగా ప్రతి ఏటా ప్రభుత్వం వారికి మూడు కేటగిరిలుగా క్షేత్ర స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అందిస్తోంది. సేవా వజ్ర పురస్కారాన్ని రాష్ట్ర స్థాయిలోని ప్రతి నియోజకవర్గం నుంచి ఎంపిక చేసిన అయిదుగురికి అంటే 175 నియోజకవర్గాలనుంచి మొత్తంగా 875 మందికి అవార్డును అందచేస్తారు. ఈ అవార్డు కింద బ్యాడ్జ్. మెడల్, శాలువాతో పాటు రూ.30వేల నగదును అందజేస్తారు. సేవారత్న అవార్డును ప్రతిమండలం, మున్సిపాలిటీపరిధిలో ఐదుగురు, కార్పొరేషన్ పరిధిలో ≫2



'ఉగ్ర' చర్యలు ఆపితేనే

## పాక్‌తో చర్చలు

### నిక్కీ ఏసియాతో ప్రధాని మోడీ ఇంటర్వ్యూ

**హిరోషిమా, మే 19:** జి7 దేశాల కూటమి సదస్సుల్లో పాల్గొనేందుకు జపాన్‌నగరం హిరోషిమా చేరుకున్న ప్రధాని నిక్కీ టైమ్స్‌కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. పాకిస్థాన్‌తో దౌత్యపరమైన, స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించేందుకు తాము సిద్ధమేనని, అయితే సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం వంటి చర్యలు కట్టిపెట్టాలని, అలాగే ఉగ్రవాదులు, ఉగ్రవాద స్థావారాలకు ఆశ్రయం ఇవ్వబోమన్న స్పష్టమైన వాతావరణం ఉంటేనే తాము పాకిస్థాన్‌తో దౌత్యపరమైన చర్చలకు ముందుకువస్తామని మోడీ తెలిపారు. భారత్‌తో మైత్రీబంధం అనేది ఇపుడు పాకిస్థాన్‌పై ఆధారపడి ఉందని, పాకిస్థాన్ ఇందుకు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంద ≫2

## కన్నడ కేబినెట్ ప్రమాణం నేడే



సామాజిక వర్గాలను బేరీజు వేస్తూ 34 మంది మంత్రులుండే అవకాశం

హాజరుకానున్న కాంగ్రెస్ మిత్రపక్షాల నేతలు

**న్యూఢిల్లీ, మే 19:** కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య, డిప్యూటీగా డికె శివకుమార్‌ల ప్రమాణ స్వీకారానికి సర్వం సిద్ధం అయింది. శనివారం కంఠీరవ స్టేడియంలో వీరి ప్రమాణస్వీకారానికి అధికార యంత్రాంగం సత్వర ఏర్పాట్లు చేస్తోంది. ఈ లోపు కర్ణాటక మంత్రివర్గంలోనికి తీసుకునే ఎమ్మెల్యేల పేర్లను ఎవరెవరిని తీసుకోవాలన్న ప్రణాళికలపై హైకమాండ్‌తో చర్చించేందుకు ఇరువురు నేతలు ఢిల్లీకి వెళ్లారు. మంత్రివర్గంలోనికి తీసుకునే ఎమ్మెల్యేల వివరాలు, వారికి ఏఏ పోర్టు ఫోలియోలు కేటాయించాలన్న వివరాలపై పార్టీ కేంద్ర నాయకత్వంతో చర్చించనున్నారు. ముందు రోజు సమావేశం అయిన కాంగ్రెస్ శాసనసభా పక్షం సిద్ధ రామయ్యను తమ నేతగా ఎన్నుకున్నది. అంతేకాకుండా వెంటనే గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని లేఖ ఇచ్చారు. ప్రతిగా గవర్నర్ కూడా సిద్ధ రామయ్యను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆమోదం తెలిపారు.

శనివారం మధ్యాహ్నం 12.30గంటలకు కంఠీరవ స్టేడియంలో సిద్ధరామయ్య, డికె శివకుమార్‌లు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ కార్యక్రమానికి రాహుల్, సోనియా, ఖర్గేలతోపాటు ప్రియాంకలను కూడా ఆహ్వానించేందుకు ఢిల్లీకి ఇచ్చినట్లు తెలిపారు. ప్రచారంలో వారే మాకు మార్గనిర్దేశనం చేసారని, వ్యక్తిగతంగా తాను వారందరినీ ఆహ్వానించాలని నిర్ణయించినట్లు శివకుమార్ తెలిపారు. ఎంతమంది ఇతరపార్టీల నేతలు హాజరవుతారన్న అంశంపై వారు మాట్లాడుతూ మా వరకూ మేం పార్టీ కేంద్ర అధ్యక్షుడు, గాంధీ కుటుంబ సభ్యలను ఆహ్వానించేందుకు వచ్చామని, ఇతర ≫2

# రూ.40వేల కోట్ల భూ దోపిడీ

జగన్ ప్రభుత్వాన్ని ప్రజలే తొలగిస్తారు: చంద్రబాబు

జనసంద్రంగా మారిన అనకాపల్లి



శుక్రవారం అనకాపల్లి రోడ్‌షోలో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

**అనకాపల్లి, మే 19, ప్రభాతవార్త :** ధన పిశాచి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని రానున్న రోజుల్లో గద్దె దించేరోజులు దగ్గర పడ్డాయి అన్నారు. ఇదేం ఖర్మ కార్యక్రమంలో బాగా శుక్రవారం అనకాపల్లిలో జరిగిన బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ విశాఖలో దసపల్లా భూములు మధురవాడ, భూములు దోచుకోవడంలో వైసీపీ వాళ్ళకి చెల్లింది. ప్రజల నుంచి భూములు దోచుకుంటూ వైసీపీ నాయకులు వ్యాపారాలు చేస్తున్నారని, రానున్న రోజుల్లో గద్దెదించే రోజులు దగ్గర పడ్డాయి అన్నారు. ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి భూములు దోచుకుంటూ వైసీపీ నాయకులు వా ్యపారాలు చేస్తున్నారు. బాబాయ్ చంపిన వ్యక్తిని కాపాడడానికి జగన్ తహతహలాడు తున్నారని అన్నారు. విశాఖ అనేక కంపెనీలు తీసుకోస్తే తరిమేసే ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. విశాఖ మీద ప్రేమ కన్నా భూములు మీద ప్రేమ ఎక్కువ రుషికొండను కూడా గుండు చేసిన ఘనత జగన్‌కి దక్కిందని, అనకాపల్లి అనగానే బెల్లం గుర్తోస్తుంది రాష్ట్రంలోనే బెల్లం మంచి గిరాకీ ఉండేది నేడు చెరుకు రైతులు ఆవేదన పట్టించుకునే నాధుడు కరువు, రైతుల పైన విజిలెన్స్ కేసులు పెట్టడం వల్ల రైతులుఅనేకఇబ్బందులకు గురవుతున్నారు. ≫2

లారీని ఢీకొన్న కారు

## నలుగురు విద్యార్థులు మృతి

**హైదరాబాద్, మే 19 ప్రభాతవార్త:** అందరూ ఇంటర్మీడియట్ కుర్రోళ్లు..అందరి వయస్సు 20ఏళ్లలోపు..మొత్తం 12 మంది విద్యార్థులు. అందరూ ఉండేది కూకట్‌పల్లి, నిజాంపేట, బాచుపల్లిలోనే. హాలీడేస్‌లో ఎంజాయ్ చేయటం కోసం ఫ్రెండ్స్ అందరూ రిసార్ట్స్ వెళదాం అని ఫిక్స్ అయ్యారు. దీంతో 7 సీటర్ కారును తీసుకుని..అందులో 12 మంది ఎక్కారు. ప్రసాద్ అనే యువకుడు డ్రైవ్ చేస్తున్నాడు. అసలే కుర్రోడు..ఆపై ఫుల్ స్పీడ్‌లో వెళుతున్నాడు..కారు స్పీడ్ 100కీలో మీటర్లపై ఉండగా..ఓషెన్‌పార్క్ వైపు వెళ్తుండగా నార్సింగ్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.ఓ బస్సును ఓవర్ టేక్ ≫2

# పొత్తులపై అధిష్ఠానం నిర్ణయం

రాష్ట్రాభివృద్ధికి బిజెపి ఇతోధికసాయం: జివిఎల్



చిరుధాన్యాల స్టాల్‌ని ప్రారంభిస్తున్న సోము వీర్రాజు తదితరులు

**గన్నవరం(కృష్ణా), ఏప్రిల్19, ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం ఇతోధిక సాయం చేసిందని రాజ్యసభ సభ్యులు జివిఎల్. నరసింహారావు తెలిపారు. బిజెపి రాష్ట్రకార్యవర్గ సమావేశం రాష్ట్రఅధ్యక్షులు సోము వీర్రాజు అధ్యక్షతన శుక్రవారం గన్నవరంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన జివిఎల్ తదితరులు సమావేశం లోనూ అనంతరం మీడియాతో మాట్లాడారు. జివిఎల్ మాట్లాడుతూ మన రాష్ట్రానికి గత 9ఏళ్ళలో రూ.55వేల కోట్లు ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. రహదారుల నిర్మాణానికి ఇతర రాష్ట్రాల కంటే రెట్టింపు స్థాయిలో జాతీయ రహదారుల నిర్మాణం పూర్తి చేసినట్లు వివరించారు. మన రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులకు గతం కంటే మూడు రెట్లు ఎక్కువ నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. పట్టణపేదలకు గృహాల నిర్మాణం కోసం రూ.32.5వేలకోట్లు కేంద్రం ఇవ్వగా కేంద్రం ఇస్తున్న నిధులను స్టిక్కర్లు వేసుకుని ఈప్రభుత్వం తమ ఘనతగా చెప్పుకుంటుందని ఎద్దేవా చేసారు. స్టిక్కర్ ప్రభుత్వం ప్రజలను ఏవిధంగా మభ్యపెడుతుందో ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బిజెపి చేపట్టిన చార్జిషీట్ ≫2

వయోజన ఓటింగ్‌తో

## ప్రజాస్వామ్యం సక్సెస్

### ఎంపి విజయసాయి



**విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త:** 2023 జనవరి 1 నాటికి దేశంలో మొత్తం ఓటర్లు 94.50 కోట్లకు పైన ఉన్నారని, భారత ఎన్నికల సంఘం డేటామేసప్రకారం కొత్త ఏడాది మొదటిరోజున ప్రచురించిన మొత్తం ఓటర్లసంఖ్య 94,50,25,694 ఈ సమాచారాన్ని నాటి న్యాయశాఖ మంత్రి కిరణ్‌రిజీజు రాజ్యసభకు ఫిబ్రవరి 2న ఓ లిఖిత జవాబులో తెలిపారు. రాజ్యాంగం ప్రకారం తొలిసాధారణ ఎన్నికలకు ముందు 1951లో మొత్తం నమోదైన ఓటర్లు 1కోట్ల 32 లక్షలని, ఐదేళ్ళ తర్వాత 1957 ఎన్నికల సమయానికి వారి సంఖ్య 19.37కోట్లకు పెరిగిందని కొద్ది నెలల క్రితం రాజకీయ పక్షాలకు రాసిన లేఖ ద్వారా ఎన్నికల కమిషన్ వివరించింది. ఇలా దేశంలో కేవలం నివాసం (పౌరసత్వం) .నిర్ణీత వయసుకు చేరుకోవడం అనే ప్రధానఅర్హతల ద్వారా ప్రజలకు ఓటు హక్కు కల్పించే విధానం ప్రవేశపెట్టడం వెనుక ఆసక్తికర నేపథ్యం ఉంది. ప్రజలను వర్గాలుగా విభజించి ఒక దాని తర్వాత ఒక తరగతి జనానికి ఓటుహక్కు ఇవ్వలేదు. స్వతంత్ర భారతదేశం. నిర్ణీత వయసు నిండిన 1947లో 21 ఏళ్ళ. 1989 నుంచి18) ప్రజలందరికి జాతి, మత, కుల లింగభేధం లేకుండా ఓటు హక్కుకల్పించిన దేశంగా ఇండియా ప్రపంచంలో సంచనలం సృష్టించింది. పాశ్చాత్య దేశాల్లో మొదట ఉన్నత వర్గాలకు తర్వాత కార్మికుల, స్త్రీలకు ఓటు హక్కు కల్పించారు. ఓటు కోసం శ్రామికులు, మహిళాలోకం అనేక దశాబ్దాలుపోరాటం చేయాల్సి వచ్చింది. కాని ఇండియాకు స్వాతంత్ర్యం ప్రసగించడానికి ముందు ఏర్పాటైన రాజ్యాంగ పరిషత్తులో ≫2


వలంటీర్లకు వందనం కార్యక్రమ వేదికపై అవార్డులందుకున్న వలంటీర్లతో సీఎం జగన్

# ఘనంగా 'వలంటీర్‌కు వందన'

10 మంది చొప్పున టాప్ ర్యాంకు సాధించిన 4,220 మందికి అందిస్తారు.వారికి రూ.20వేల నగదు పురస్కారాలను అందజేస్తారు. బ్యాడ్జ్,మెడల్,శాలువా ఇస్తారు.సేవా మిత్ర కింద ఏదాది పాటు ఎటువంటి ఫిర్యాదు లేకుండా పనిచేసిన 2.28,62మంది వాలంటీర్లకు బ్యాడ్జ్,మెడల్,శాలువాతో పాటు రూ.10వేలు నగదు అందజేస్తారు.శుక్రవారం విజయవాడ ఏ-ఎన్ కన్ వెన్షన్ సెంటర్లలో 'వాలంటీరుకు వందనం' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో బటన్ నొక్కి ఈ పురస్కారాల ప్రధానాన్ని సీఎం వైఎస్ జగన్ లాంఛనంగా ప్రారంభించారు.వాలంటీర్లకు నేడు అందిస్తున్న నగదు పురస్కారాల మొత్తానికి సంబంధించి భారీ నమూనా చెక్కును ఆవిష్కరించారు.సానికొండ సంధ్య(సేవా వజ్ర),గుడే సంధ్యారాణి(సేవారత్న), కకునూరి వరలక్ష్మి(సేవామిత్ర),పెన్మెట్స విజయకుమార్(సేవా వజ్ర)షేక్ గుల్నాజ్ బేగం(సేవారత్న),ఐయ్యారపు జ్యోతి(సేవా వజ్ర),జెస్సీ కాసుల(సేవారత్న),మల్లవరపు వెంకట కృష్ణారావు(సేవా వజ్ర), రాజపు మాధవి(సేవారత్న ), గుర గోపాల స్వామి అజ్మీరా(సేవా వజ్ర), పున్నయ్య కోల(సేవారత్న), నాగలక్ష్మి నల్లగట్ల(సేవా వజ్ర), నిమ్మల నాగేశ్వరరావు(సేవారత్న),కొమ్మినేని సందీప్(సేవా వజ్ర),అరుణా దేవంగుల(సేవారత్న) అవార్డులను సీఎం జగన్ స్వయంగా వేదికపై అందించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ జగనన్న వాలంటీర్ల సైన్యమైతే, విపక్షనేత చంద్రబాబుకు కడుపు మంటన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు నిస్వార్థంగా సైనికులు మాదిరిగా అందిస్తున్న వాలంటీర్ల సేవలు తాను మరువలేనన్నారు. గతంలో జన్మభూమి కమిటీల అరాచకాలు,వివక్ష,లంచాల ద్వారానే పథకాల అమలయ్యే వన్నారు.ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో ప్రజలు మరువలేదన్నారు.గ్రామ సచివాలయ వాలంటీర్ల వ్యవస్థ తులసి మొక్కలాంటిదన్నారు. పేదల ప్రభుత్వంపై అసత్య ప్రచారాలను కొన్ని మీడియాల్లో,సామాజిక మాధ్యమాల్లో చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం చేసిన మంచిని గురించి ప్రతి గడపకు వెళ్లి చెప్పే వాలంటీర్లు మనకి అండగా ఉన్నారన్నారు. ఈ వ్యవస్థకు అడ్డంకులు కలిగించాలని విపక్షనేత చంద్రబాబు ప్రయత్నించారు.న్యాయవ్యవస్థను ఆశ్రయించి భంగపడ్డారన్నారు. 10జెలైన్ మాత్రలు వేసుకున్నా చంద్రబాబుకు ఈ కడుపు మంట తగ్గదన్నారు.టీడీపీ అధికారంలోకి వస్తే తమ వారిని జన్మభూమి కమిటీలు తెస్తామని చంద్రబాబు అంటున్నారన్నారు.జగనన్న వాలంటీర్లు ఒక సైన్యమని ఆయన తన ప్రసంగంలో పలు పర్యాయాలు ప్రస్తావించారు.ఈ సైన్యం గత ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. నవరత్నాల ఫిలాసఫీ వల్లే మనం పేదలందరికి సంక్షేమాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలు విస్తృతంగా ప్రజల దగ్గరకు చేరేందుకు వాలంటీర్లు ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు.ప్రజలకు ప్రభుత్వం అందించే కార్యక్రమాలను వివరించే మెసేంజర్లుగా ఉండాలన్నారు. ఈ సభలో ఉప ముఖ్యమంత్రి బుడి ముత్యాలనాయుడు,పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్,వెల్లంపల్లి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ(వేణు)లు మాట్లాడుతూ సీఎం జగన్ ఒక ప్రత్యేక దృష్టికోణంతో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు.దేశ చరిత్రలోనే వాలంటీర్ల వ్యవస్థ అపూర్వ ప్రయోగమన్నారు.సంక్షేమ పథకాలు లబ్దిదారుల ఇంటికి నేరుగా చేరుతున్నాయన్నారు.వాలెంటరీలు ఉప్పాల నరేష్,హేమ తదితరులు సభలో సీఎం జగన్‌ను ప్రశంసిస్తూ మాట్లాడారు.సభా కార్యక్రమం ప్రారంభంలో వేదికపై ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి సీఎం జగన్ నివాళులర్పించారు.జో్యతి ప్రజ్వలనతో సభను ప్రారంభించారు.మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు,ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను,శాసనసభ్యులు మల్లాది విష్ణు,కొక్కిలగడ్డ రక్షణనిధి,వసంత కృష్ణ ప్రసాద్, ఎంఎల్సీ మొండితోక అరుణ్‌కుమార్,మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రమాణం నేడే

అంశాలను ఏఐసిసి చూసుకుంటుందన్నారు. ఎన్నికల ప్రచారంలో రాహుల్, ప్రియాంక గాంధీలు కర్ణాటక ప్రజలకు ఇచ్చిన హామీల అమలును కేబినెట్ మొదటి సమావేశంలోనే ఆమోదిస్తామని చెప్పారు. ఎలాంటి అపోహలకు తావులేని విధంగా అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉండేవిధంగానే కేబినెట్‌కూర్పు ఉంటుందని, మొత్తం మీడియాకు వివరిస్తామని డికెషి తెలిపారు. అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఉంటుందని, అన్ని వర్గాలకు కూడా సమతూకం ఉంటుందని, కొత్తపాతతరం ఎమ్మెల్యేలకు కూడా ఆందోళన అవసరం లేదన్నారు. కర్ణాటక మంత్రివర్గ సభ్యుల సంఖ్య 34 వరకూ ఏర్పాటుచేసుకోవచ్చు. అయితే మంత్రివర్గంలో బెర్త్‌కోసం ఆశావహుల సంఖ్య అంతకు రెట్టింపు సంఖ్యలో ఉంది. అనేకమంది జాతీయ పార్టీల నాయకులను కూడా ఆహ్వానించామని, వారంతా కూడా వస్తామని హామీ ఇచ్చారన్నారు. బిజెపి, జెడిఎస్ నాయకులను కూడా ఆహ్వానించినట్లు శివకుమార్ తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్; మహిళలకు 2000రూపాయలు, పదికిలోల బియ్యం, ప్రతి నిరుద్యోగ పట్టభద్రుడికి మూడువేల రూపాయల భృతి, డిప్లొమా హోల్డర్లు 18నుంచి 25 ఏళ్ల లోపువారికి యువనిధికింద 1500 రూపాయలు, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటివాటిని పాలన పగ్గాలుచేపట్టిన తొలిరోజునుంచే అమలుచేస్తామని సిఎం, డిప్యూటీ సిఎం నాయకులు తెలిపారు. కాగా ప్రమాణస్వీకారానికి తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ హాజరవుతారు. అలాగే ఇతర భాగసామ్యపక్ష కలిగిన ఎంవిఎ కూటమి నేతలు కూడా హాజరుకానున్నట్లు తెలిపారు.పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ కార్యక్రమానికి హాజరవడం లేదు. ఆమెస్థానంలో ఆమె ప్రతినిధిని ప్రమాణ స్వీకారోత్సవానికి పంపించనున్నట్లు టిఎంసి ప్రకటించింది.

# పొత్తులపై అధిష్ఠానం నిర్ణయం

కార్యక్రమం ద్వారా వైసీపీ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతుతోపాటు తాము అనుకున్న లక్ష్యం చేరుకున్నామని, తగలాల్సిన వారికి సూటిగా తగులుతున్నాయన్నారు. ఈనెల 26 వతేదీకే ప్రధానిగా మోదీ పాలన 9ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా మోదీ పాలనలో దేశంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకు ఈనెల 29వతేదీ నుండి దేశవ్యాప్తంగా భారీ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జీవీఎల్ తెలిపారు. మాజీకేంద్రమంత్రి పురందేశ్వరి మాట్లాడుతూ శుక్రవారం అవినాష్‌రెడ్డి అనుచరులు హైదరాబాద్‌లో మీడియాపై చేసిన దాడులను బీజేపీ తరుపున తీవ్రంగా ఖండించారు. గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు అవినాష్‌రెడ్డి ఫ్రస్టేషన్‌కు లోనై ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎన్నికల పొత్తుల గురించి ఎన్నికల సమయంలో అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. ప్రస్తుత తమ దృష్టంతా బీజేపీని బలోపేతం చేసే అంశంపైనే కేంద్రీకృతం చేసామన్నారు. బీజేపీ అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన రాజశ్యామల యాగం ఎవరికోసం చేసారని ప్రశ్నించారు. సియెం కుటుంబం బాగుండాలని దేవాదాయశాఖ డబ్బులతో యాగాలు చేస్తారా అని మండిపడ్డారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం భక్తుల సొమ్మును వినియోగించటం దారుణమని ఇంతకు ముందెన్నడూ ఇటువంటి ఘటనను చూడలేదని విస్మయం వ్యక్తం చేసారు. ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ వివేకానందరెడ్డి హత్య గురించి జగన్‌మోహన్‌రెడ్డి, భారతి, అవినాష్‌రెడ్డిలకు ముందేతెలుసని ఆరోపించారు. ఈరోజు సిబిఐ విచారణకు హాజరు కావాల్సిన అవినాష్‌రెడ్డి తల్లి అనారోగ్యం అంటూ కొత్తడ్రామాకు తెరతీసారని విమర్శించారు. వివేకా కేసులో దోషులకు దండన తప్పదని హెచ్చరించారు. అంతకు ముందు సమావేశం హాలు వద్ద చిరుధాన్యాల విక్రయ కేంద్రాన్ని బిజెపి రాష్ట్రఅధ్యక్షులు సోము వీర్రాజు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నాయకులు మాధవ్, శరణాల మాలతీరాణి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


హిరోషిమా నగరంలో ప్రధాని మోదీకి ప్రవాస భారతీయులు స్వాగతం పలుకుతున్న దృశ్యం

# రూ.40వేల కోట్ల భూ దోపిడీ

టీడీపీ అధికారంలోకి వస్తే బెల్లం మార్కెట్ను అభివృద్ధి పరుస్తాను టిడిపి అధికారం ఉంటే సృజల స్రవంతి పూర్తయ్యుందని వాటర్ సమస్య లేకుంటాం ఉండేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవన్నారు. బాబు వస్తే ఉద్యోగాలు వస్తాయనిబాబు యువతకు పిలిపించారు. టీడీపీ అధికారం వచ్చిన వెంటనే ఇంటింటికి కోళాయి ఏర్పాటు చేస్తామని అమ్మ ఒడి బూటకం బాబు బుడ్డి మాత్రం ఉంది టీడీపీ అధికారం ఉన్నప్పుడు పల్లెలు అందంగా ఉండేవని నేడు అధ్వనంగా తయారయ్యాను రూ పంచాయితీరాజ్ వ్యవస్థని నాశనం చేశారని ధ్వజమెత్తారుజగన్‌కి విలాసమైన ఇల్లులు పేదలకు మాత్రం సెంటు భూమి ఇవ్వలేకపోతున్న జగన్‌రెడ్డి పేదలకు మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. పేదవాళ్ళకి దమ్ముంటే మూడు సెంట్లు భూబమి ఇవ్వాలని సవాలు ఇస్తారు. గంజాయి క్యారఫ్ అండగా విశాఖ ఉందని ఆరోపించారు. అమరావతి రాజధానిగా అభివృద్ధి పరుస్తూ విశాఖ కూడా అభివృద్ధిపరుస్తున్నారు. అనకాపల్లిలో అభివృద్ధి శూన్యం అనకాపల్లి అసుపత్రి నాశనం చేశారు. విసన్నపేట భూములు దోచుకోవడంలో కొడిగుడ్డ మంత్రి సమాధానం చెప్పాలన్నారు. అనకాపల్లి పీలగోవిందరావు ఎమ్మెల్యేగా ఉండే టైంలో అభివృద్ధి చేశారని అన్నారు

**మంత్రి అమర్‌పై విరుచుకుపడ్డా చంద్రబాబు:** అనకాపల్లి రోడ్డు వేయ్యలేని కొడిగుడ్డు మంత్రి నన్ను పవన్ కళ్యాణ్ తిట్టడానికి మాత్రం సమయం ఉంటుంది. మంత్రి హయాంలో రోడ్ల భూములు దోచకున్నారని మంత్రి ఒక ఇండస్ట్రీ ఓపెన్ చేసిన సందర్భాలు లేవు ఇంత సభను సక్సెస్‌చేసిన టిడిపీ శ్రేణులకు పీలా గోవిందరావు, నాగజగదీష్‌కు చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత, చింతకాయల అయ్యన్నపాత్రుడు మాజీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, మల్ల సరేందర్‌అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు

పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. విభిన్న రకాల పంటలను సాగుచేయడానికి పలువురు రైతులు మొగ్గ చూపుతున్నందున వారి ఆసక్తి మేరకు ఇండెంట్ తీసుకుని విత్తనాలను సరఫరా చేయాలని అధికారులను కోరారు. పెండింగ్‌లో ఉన్న ఆర్‌బికెల బిల్లులను త్వరగా ప్రభుత్వం నుంచి వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వ్యవసాయ, మత్స్యశాఖ రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ మాదాసి వెంకయ్య, జిల్లా వ్యవసాయా ధికారి శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బేబీరాణి, పిడిలు అన్నపూర్ణ, బాబూరావు, రవీంద్ర బాబు తదితర జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

# టీచర్ల వేతనాలు పెంపు

రూ.14,600లు ఉండగా దీన్నికుడా రూ.19,350కి పెంచడం జరిగిందన్నారు. వ్యాయమ ఉపాధ్యాయుల(పీఇటీ) వేతనం రూ.10,900లు ఉండగా దీన్ని 16,350లకు పెంచినట్లు తెలిపారు.హెల్త్ సూపర్‌వైజర్,స్టాప్‌నర్సుల వేతనం రూ.12,900లు ఉండగా దానిని 19.350కి పెంచామన్నారు.ఈ పెంపుదలత 1791 మంది పార్ట్‌టైమ్ టీచర్లతో పాటూ ఇతర సిబ్బందికి ప్రయో జనం జరిగిందని మంత్రి వివరించారు.

# వయోజన ఓటింగ్‌తో ప్రజాస్వామ్యం సక్సెస్

1947 ఏప్రిల్ మాసంలోనే వయోజన ఓటింగ్ పద్ధతిపై సభ్యుల మధ్య ఓ అంగీకారం కుదిరింది. రాజ్యాంగ సభ సభ్యుల మధ్య ఈ ఒప్పందం కుదరడానికి రెండు దశాబ్దాల ముందే వయోజన ఓటింగ్ పద్ధతిప్రవేశపెట్టాలనే ప్రతిపాదనను పండిత నెహ్రు చేసారు.1923 నెహ్రు నివేదికతో వయోజన ఓటింగ్‌కు జాతీయోద్యమ కాలంలో హామీ: నిర్ణీత వయసు నిండిన భారత పౌరులందరికి ఎలాంటి వివక్ష లేకుండా ఓటు హక్కు ఇచ్చే వయోజన ఓటింగ్ ప్రక్రియ అమలులోకి తీసుకోస్తామని జాతీయోదమ సమయంలో భారతీయులకు స్వాతంత్ర్య పోరాటం నడిపిన నేతలు హామీ ఇచ్చారు. 1928 లో భారత జాతీయ కాంగ్రెస్ నియమించిన జవహర్‌లాల్ నెహ్రు కమిటీ-వయోజన ఓటింగ్ పద్ధతి అమలుచేయాలని సిఫార్సు చేసింది. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత దేశంలో వలసపాలనకు వ్యతిరేకంగా ఉద్భుతమైన జాతీయ పోరాటంలో ఈమేరకు జనం కూడా డిమాండ్ చేశారు. నాటి బ్రిటిష్ పాలకులు పరిమిత అధికారాలతో ఏర్పాటుచేసిన కేంద్ర, రాష్ట్రాల చట్టసభల ఎన్నికలకోసం ఓటర్ల నమోదు కార్యక్రమం ఆరంభించినప్పుడుకనీ విద్యార్హతలు, ఆస్తి,ప్రభుత్వానికి పన్ను చెల్లించే ఉన్నత వర్గాలకే ఓటు హక్కు కల్పించారు.

1935 భారత ప్రభుత్వ చట్టం అమలులోకి వచ్చాక ఈ కారణాల వల్ల దేశంలో మొత్తం ఓటర్లసంఖ్య మూడు కోట్లకు కాస్త ఎక్కువ.అటే నాటివయోజన జనాభాలో (21 ఏళ్ళు నిండినవారు) ఇది కేవలం ఐదో వంతు మాత్రమే. 1935 భారత ప్రభుత్వ చట్టం అమలులోకి తెచ్చే క్రమంలో ఓటు హక్కును ఎక్కువ వర్గాలకు విస్తరించాలనే విషయంపై నాటి బ్రిటిష్ ప్రభుత్వ అధికారులకు, చట్టసభల సభ్యులకు మధ్య పలు రకాల సంప్రదింపులు జరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో అత్యధిక పౌరులకు ఓటు హక్కు ప్రసాదించే వయోజన ఓటింగ్ ప్రక్రియ ఆచరణసాధ్యంకాదని అధికారులు వాదిం చారు. పాలనాపరంగా కూడా ఈ ప్రతిపాదన అభివర్ణించారు. 1947-50 మధ్య స్వతంత్ర్య భారతంలో వయోజన ఓటింగ్ అమలు చేయాలని నిర్ణయించి దాన్ని భారత నూతన రాజ్యాంగంలో చేర్చారు.అలా ప్రపంచంలో ఏ దేశంలోను జరగని గొప్ప ప్రయోగం 1951-52 ఎని ్నకల్లో చేసి భారతదేశం గొప్ప విజయం సాధించింది. రాజకీయ చైతన్యానినికి గొప్పచదువులు, ఆస్తులు అవసరం లేదని, సహజసిద్దమైన వివేకం ఉంటే చాలని, అదే రాజ్యాంగబద్ద ప్రజాస్వామ్యంను సక్రమ మార్గంలో నడిపిస్తుందని భారత ప్రజానీకం నిరూపించారు. సువిశాల భారతదేశంలో ఓటర్లనమోదు భాధ్యత తొలిభారత చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు 1950 మార్చిలో అప్పగించడానికి ముందు ఓటర్ల నమోదు ప్రక్రియ 1947సెప్టెంబర్‌లో ఆరంభమయ్యింది. ప్రపంచంలో అత్యధిక ఓటర్లు ఉన్న అతిపెద్దప్రజాస్వామ్య దేశంలో ఇండియా పేరు సంపాదించ దానికి, చలనశీల ప్రజాతంత్ర వ్యవస్థకు పునాదులు బలోపేతం కావడానికి ఈ వయోజన ఓటింగ్ ఎంతగానో ఉపకరిస్తుందని రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డి తెలిపారు.

# లారీని ఢీకొన్న కారు: నలుగురు విద్యార్థులు మృతి

చేయడానికి ప్రయత్నించి..రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. కారు రైట్ సైడ్..అతి వేగంతో లారీ వెనుక భాగాన్ని ఢీకొనటంతో..రైట్ సైడ్ కూర్చున్న నాలుగురు విద్యార్థులు చనిపోయారు. ప్రమాదం జరిగిన వెంటనే కారులోని ఎయిర్ బెలూన్స్ ఓపెన్ అయినా ఫలితం లేకుండా పోయింది. కారు నుజ్జునుజ్జు అయ్యింది.యాక్సిడెంట్ జరిగిన వెంటనే కారులోనే హర్షిత, అంకిత అనే సొంత అక్కా చెల్లెళ్లు చనిపోయారు. అదే ప్రమాదంలో నితిన్,అమృత్ అనే ఇద్దరు విద్యార్థులు సైతం చనిపోయారు. మిగతా వాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డవారికి మెహిదీపట్నం ప్రీమియర్ హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ అందిస్తున్నారు. డ్రైవింగ్ చేస్తున్న ప్రసాద్ కూడా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించారు.

# 'ఉగ్ర' చర్యలు ఆపితేనే పాక్‌తో చర్చలు

న్నారు. భారత్ ఇప్పటికే పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంపై అనేకపర్యాయాలు అంతర్జాతీయ వేదికలపైనా ప్రస్తావించామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చర్చలకు తగిన వాతావరణం ఏర్పాటుచేయాల్సి ఉంటుందని, ఉగ్రవాదం, ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం వంటి వాటిని ముందు కట్టిపెట్టాల్సి ఉంటుందన్నారు. ఉగ్రవాదం, చర్చలు ఒకే దారిలో నడవలేవని చెప్పారు. నిక్కీ ఏసియా ప్రతినిధితో మాట్లాడుతూ మోడీ చైనా సంబంధాలపైనా పలు సమాధానాలిచ్చారు. దక్షిణాది ప్రపంచం వాణిని వినిపించేందుకు భారత్ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని, అందుకు తగిన వాతావరణం కూడా ఏర్పాటుకు కృషిచేస్తుందన్నారు. భారత సార్వభౌమత్వం పరిరక్షణకు ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోమని మోడీ స్పష్టంచేసారు. చైనాతో శాంతి సామరస్య వాతావరణం నెలకొనేందుకు సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం ఎంతో అవసరం అవుతుందని, పరస్పర ఒప్పందాలను గౌరవించుకోవడంద్వారానే భారత్‌చైనా మధ్య సంబంధాలు మెరుగవుతాయని మోడీ చెప్పారు. సంబంధాలను సహజసిద్ధంగా కొనసాగించడంవంటివి ఇరుదేశాలకు మంచిదని, అలాగే ప్రపంచదేశాలకు సైతం ఎంతో ప్రయోజనకారి అవుతుందని తెలిపారు. ఇక ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధంపరంగా భారత్ మధ్యవర్తిత్వంపాత్ర వహిస్తుందా అన్న అంశంపై మోడీ స్పందిస్తూ భారత్ ఉక్రెయిన్ వివాదంపై ఇప్పటికే స్పష్టతనిచ్చిందని పేర్కొన్నారు. శాంతిమార్గంవైపే భారత్ నిలుస్తుందని, అదే మా ధృఢసంకల్పం అన్నారు. ఆహారం, ఇంధనం, ఎరువులు వంటి వాటి ధరలు పెరుగుదలపై నియంత్రణ చేయాల్సి ఉంటుందన్నారు. రష్యా, ఉక్రెయిన్ రెండుదేశాలతోను నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉంటామని, పరస్పర సహకారం కొనసాగుతుందని అన్నారు. వివాదాలతోకాకుండా సామరస్య వాతావరణంలో కొనసాగుతామన్నారు. జపాన్, భారత్ దేశాలు ప్రజాస్వామ్య విలువలతో కొనసాగిన దేశాలన్నారు. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, చట్టాల అమలు విధానాలే రెండుదేశాలమధ్య మరింత సాన్నిహిత్యాన్ని పెంచిందన్నారు.


శుక్రవారం న్యూఢిల్లీలో భూవిజ్ఞాన శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న కిరణ్ రిజుజు

## వారం - వర్జ్యం

20-5-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి కృత్తిక
పాడ్యమి రా.08-27; కృత్తిక ఉ.07-29
వర్జ్యం రా.12-03 ల 01-42
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కళాకారులకు సన్మాన యోగం. ఆలయాలు సందర్శిస్తారు.

**వృషభం:** ఉద్యోగులకు సంతృప్తికరం. వ్యాపారులకు రుణాలు మంజూరు.

**మిథునం:** వృత్తి రంగాల్లోని వారికి ఖర్చులధికం. సమస్యలు పరిష్కారం.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలు తీరుతాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**సింహం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**తుల:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. ప్రతికూలతలున్నా పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** ఆందోళన చెందుతారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** భాగస్వామ్య వ్యవహారాలు సానుకూలం. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభం.

**మీనం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:19/05/23

DAY - SINGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 635979
2nd Prize Rs.7000/- 87567
3rd Prize Rs.3500/-
46296 58174 59020 61192 64701
66143 66240 66279 67961 88677
4th Prize Rs.200/-
1144 1221 1366 1709 1956 2197 3315
4085 4720 7661
5th Prize Rs.100/-
2318 2482 3122 4623 5930 6135 6734
6999 8254 8928
6th Prize Rs.50/-
0133 1302 2591 4133 5833 7080 9402
0138 1304 2711 4217 5908 7081 9452
0215 1308 2763 4324 5997 7109 9527
0257 1388 2840 4398 6137 7199 9700
0345 1410 2920 4612 6163 7460 9789
0415 1471 3142 4862 6247 7599 9803
0439 1525 3381 4883 6290 7743 9816
0515 1671 3416 5003 6299 7744 9894
0573 1701 3439 5012 6339 7756 9912
0575 1727 3483 5048 6446 7791 9941
0659 1904 3672 5080 6551 7851
0789 2029 3866 5119 6907 8277
0806 2070 3949 5481 6959 8297
0946 2443 4034 5593 7000 8301
1083 2532 4128 5664 7060 9118

DAY - KUIL SERIES Dr No:187
1st Prize Rs.100000/- 826367
2nd Prize Rs.7000/- 04292
3rd Prize Rs.3500/-
01827 12223 21425 33364 50930
53031 69070 69512 74870 90060
4th Prize Rs.200/-
0244 1493 2144 2801 3946 4110 5792
8039 9250 9687
5th Prize Rs.100/-
1136 1652 1743 3123 6087 6462 6796
7422 8796 9259
6th Prize Rs.50/-
0062 1261 2140 3163 5743 7394 9019
0158 1309 2198 3208 5830 7433 9083
0235 1367 2229 3324 5836 7461 9235
0303 1414 2255 3849 5837 7533 9452
0336 1431 2312 4179 5884 7595 9467
0493 1551 2323 4207 6210 7601 9594
0549 1761 2336 4314 6416 7842 9634
0558 1804 2359 4387 6640 8104 9797
0640 1821 2419 4390 6651 8311 9906
0680 1841 2452 4510 6837 8536 9951
0762 1877 2459 4717 6937 8696
0785 1889 2777 4823 6967 8701
0786 1992 2946 5596 7022 8714
1088 2079 2952 5658 7046 8921
1208 2131 3083 5663 7162 8985

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:19/05/23

DAY - ROSA SERIES Dr No:187
1st Prize Rs.100000/- 992183
2nd Prize Rs.7000/- 56530
3rd Prize Rs.3500/-
01090 05172 06270 12552 30490
37953 50202 74921 82794 86401
4th Prize Rs.200/-
0133 0524 0873 3559 5501 5807 6210
6480 7484 9322
5th Prize Rs.100/-
0149 1656 2569 2772 3390 5137 5330
8525 9530 9627
6th Prize Rs.50/-
0084 1637 2955 3925 5524 7513 9145
0094 1687 2966 3942 5694 7581 9158
0297 1727 2970 4031 5723 8001 9164
0419 1802 2973 4064 5789 8076 9170
0446 1850 3025 4101 5830 8181 9347
0476 2075 3108 4269 5969 8240 9512
0531 2133 3150 4272 6229 8325 9647
0572 2196 3255 4304 6653 8432 9680
0593 2400 3273 4395 6686 8444 9734
0645 2403 3527 4483 6774 8447 9744
0671 2607 3534 4534 6952 8558
0849 2619 3628 4548 7121 8649
1273 2712 3709 4603 7196 8788
1439 2785 3802 4786 7267 8821
1578 2921 3822 5056 7507 9032

DAY - DEAR SERIES Dr No:187
1st Prize Rs.100000/- 582457
2nd Prize Rs.7000/- 41211
3rd Prize Rs.3500/-
03440 07410 31952 39186 47062
57990 66622 69865 81808 91580
4th Prize Rs.200/-
0810 0973 1591 2483 3228 4054 4707
5102 7338 8549
5th Prize Rs.100/-
1077 1537 2247 4808 5313 5588 8721
8954 9369 9833
6th Prize Rs.50/-
0026 2206 4006 4934 6942 8107 9201
0072 2425 4070 5371 7070 8338 9213
0153 2581 4071 5394 7078 8466 9214
0226 2619 4082 5439 7135 8495 9308
0306 2760 4173 5664 7157 8529 9484
0337 2933 4295 5679 7487 8537 9570
0351 3086 4314 5883 7500 8653 9583
0598 3387 4400 5964 7515 8662 9628
0690 3463 4421 6255 7543 8849 9690
1005 3497 4519 6343 7599 8900 9705
1124 3527 4581 6366 7606 8912
1136 3529 4598 6399 7641 8985
1574 3676 4686 6408 7706 9076
1761 3708 4769 6473 7737 9087
2042 3996 4864 6618 8005 9092

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:19/05/23

DAY - THANGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 174712
2nd Prize Rs.7000/- 48978
3rd Prize Rs.3500/-
15322 27030 37833 40904 43226
70837 72021 92706 93726 99137
4th Prize Rs.200/-
0467 1048 4086 4404 5773 6669 6840
7260 7263 8759
5th Prize Rs.100/-
1145 1659 1944 2247 2724 3565 5789
5953 9101 9895
6th Prize Rs.50/-
0174 2761 4009 4762 5900 7088 9110
0197 2774 4016 4866 5967 7114 9457
0200 2931 4034 4899 6012 7370 9600
0379 3053 4045 4901 6031 7384 9612
0539 3135 4121 5045 6121 7395 9656
0787 3208 4206 5049 6349 7612 9715
0889 3270 4217 5152 6371 7839 9742
0966 3459 4248 5205 6489 7880 9763
1022 3474 4255 5414 6541 8066 9970
1155 3638 4300 5417 6720 8169 9988
1188 3717 4333 5447 6726 8389
1239 3777 4490 5452 6729 8646
1491 3880 4513 5536 6736 8746
2200 3913 4632 5539 6884 8812
2306 3918 4759 5731 7008 8869

DAY - VAIRAM SERIES Dr No:46
1st Prize Rs.50000/- 422246
2nd Prize Rs.7000/- 33145
3rd Prize Rs.3500/-
05224 08859 41295 42051 42790
45353 52108 71881 80537 96093
4th Prize Rs.200/-
0064 0708 0918 2281 2472 3224 4519
5401 6190 8946
5th Prize Rs.100/-
4548 4618 4862 5385 5612 6184 6534
6945 7131 8629
6th Prize Rs.50/-
0083 1318 2825 4124 6014 7398 9506
0184 1658 3052 4144 6176 7811 9615
0324 1762 3132 4321 6420 7895 9620
0330 1858 3138 4576 6456 8016 9646
0477 1936 3208 4668 6708 8046 9673
0641 2048 3510 4848 6709 8230 9747
0834 2190 3606 5007 6730 8324 9812
0890 2386 3645 5171 6750 8675 9877
0907 2578 3654 5192 6761 8821 9892
0976 2582 3674 5223 6792 8970 9941
0985 2621 3735 5335 6964 9062
1145 2630 3774 5416 7258 9142
1163 2739 3947 5527 7262 9285
1222 2787 4027 5859 7286 9344
1287 2797 4036 6010 7372 9371

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:19/05/23

DAY - NALLANERAM SERIES Dr No:187
1st Prize Rs.50000/- 162947
2nd Prize Rs.7000/- 98896
3rd Prize Rs.3500/-
23581 31265 38769 52764 53949
56495 74948 96010 96746 99588
4th Prize Rs.200/-
1244 2736 3223 5908 6201 6308 6648
9059 9425 9737
5th Prize Rs.100/-
0147 0526 3308 3566 4409 5433 6328
7260 8518 9612
6th Prize Rs.50/-
0021 1788 2771 4420 6008 8068 9286
0055 1903 2796 4438 6057 8208 9549
0354 1956 2918 4447 6112 8241 9594
0533 2018 2954 4506 6174 8286 9621
0695 2176 3087 4573 6222 8315 9660
0733 2268 3106 4630 6253 8338 9688
0743 2290 3172 4738 6444 8430 9822
0765 2451 3180 4861 6640 8458 9838
0972 2502 3262 5175 6660 8526 9858
0990 2583 3349 5179 6842 8548 9901
1042 2642 3524 5214 6933 8706
1115 2651 3945 5233 7421 8709
1198 2711 4249 5429 7439 8757
1310 2724 4259 5801 7561 8893
1573 2758 4398 5815 7760 9269

DAY - MANI SERIES Dr No:46
1st Prize Rs.50000/- 652832
2nd Prize Rs.7000/- 36697
3rd Prize Rs.3500/-
10783 15141 24088 31705 66735
74206 78612 84157 86052 93563
4th Prize Rs.200/-
3703 4347 5054 5410 5817 6454 6678
6720 7996 9237
5th Prize Rs.100/-
0705 1285 3318 3935 4327 7603 7615
8012 9118 9620
6th Prize Rs.50/-
0041 1565 3778 5044 5843 7256 8909
0099 1621 3982 5065 5871 7283 8986
0106 1623 4057 5172 5873 7433 9080
0320 1706 4220 5272 5915 7452 9088
0372 2012 4262 5301 6054 7743 9303
0380 2018 4316 5313 6276 7820 9530
0790 2561 4339 5371 6623 7882 9598
0838 2564 4450 5464 6672 8110 9654
0843 2574 4485 5499 6677 8216 9732
1055 2771 4651 5552 6748 8245 9740
1130 2818 4687 5570 7041 8313
1177 2970 4771 5637 7042 8567
1260 3023 4841 5661 7148 8682
1455 3106 5018 5711 7149 8695
1467 3755 5023 5803 7233 8816

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:19/05/23

DAY - KUMARAN SERIES Dr No:187
1st Prize Rs.50000/- 172547
2nd Prize Rs.7000/- 28114
3rd Prize Rs.3500/-
16957 19093 23659 23668 44701
44962 46935 88026 88335 92942
4th Prize Rs.200/-
0597 1282 2551 3252 3339 5161 6709
7824 8187 8487
5th Prize Rs.100/-
0573 1096 1605 2073 2415 3606 6662
6749 7055 9871
6th Prize Rs.50/-
0086 2029 3820 5681 6941 7784 9205
0359 2174 3834 5718 6944 7891 9298
0899 2197 3944 5734 7017 7960 9416
0950 2498 4100 5761 7027 8302 9445
1069 2538 4291 5836 7145 8554 9469
1129 2636 4578 5865 7211 8560 9557
1212 2740 4651 5971 7244 8602 9619
1396 2795 4743 6308 7248 8674 9757
1555 2878 4798 6334 7313 8679 9918
1648 2947 4852 6667 7440 8720 9962
1685 2977 4858 6678 7444 8771
1755 3334 5219 6740 7486 8813
1858 3601 5227 6793 7697 8926
1973 3743 5297 6797 7707 9100
1999 3787 5568 6927 7721 9164

DAY - VISHNU SERIES Dr No:187
1st Prize Rs.50000/- 536741
2nd Prize Rs.7000/- 52471
3rd Prize Rs.3500/-
30053 39965 46028 49216 59338
65536 70056 82865 83949 99758
4th Prize Rs.200/-
0814 0990 1679 1897 5115 7249 7395
7789 8991 9750
5th Prize Rs.100/-
0142 0776 3169 7208 7818 8384 8692
8908 9646 9980
6th Prize Rs.50/-
0005 1231 3162 4885 6177 7598 8995
0127 1316 3310 4914 6233 7688 9045
0181 1407 3442 4987 6487 7743 9202
0427 1479 3672 5065 6592 7797 9219
0443 1539 3745 5099 6889 8083 9280
0482 1754 3767 5136 6901 8091 9502
0538 2051 3783 5149 7013 8387 9503
0548 2153 4186 5287 7059 8587 9608
0756 2237 4227 5352 7109 8625 9885
0853 2261 4287 5520 7156 8661 9896
0938 2375 4388 5533 7176 8737
0974 2685 4423 5654 7337 8905
0976 2938 4451 5838 7424 8928
1073 3002 4465 6076 7442 8980
1121 3055 4565 6093 7523 8989

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:19/05/23

SWARNALAXMI SERIES Dr No:187
1st Prize Rs.50000/- 564719
2nd Prize Rs.7000/- 75706
3rd Prize Rs.3500/-
18510 29122 31829 42731 53339
64541 75423 86568 97141 97313
4th Prize Rs.200/-
1963 4134 4333 4631 6081 6390 6619
6673 7985 9539
5th Prize Rs.100/-
1346 1366 2606 2890 5547 6282 6417
9009 9238 9302
6th Prize Rs.50/-
0100 1695 2852 4471 5587 7554 9126
0116 1891 3090 4574 6158 7620 9245
0241 1953 3242 4651 6271 7833 9419
0456 1955 3472 4757 6339 7980 9424
0457 2095 3568 4795 6389 7996 9430
0579 2258 3617 4804 6446 8201 9509
0683 2331 3639 5080 6549 8217 9696
0735 2505 3709 5126 6614 8243 9701
0875 2525 3898 5137 7027 8408 9772
0888 2559 4037 5139 7042 8529 9946
0993 2596 4098 5246 7052 8535
1216 2645 4191 5392 7122 8562
1290 2647 4213 5411 7236 8758
1502 2769 4322 5490 7329 8971
1626 2845 4443 5571 7506 9003

DAY - LION SERIES Dr No:46
1st Prize Rs.50000/- 952447
2nd Prize Rs.7000/- 63215
3rd Prize Rs.3500/-
17803 28300 39512 41795 52795
63603 74187 74962 85659 96116
4th Prize Rs.200/-
0588 2648 3777 3912 4396 4622 4675
5100 6089 9349
5th Prize Rs.100/-
3755 5755 6603 7232 7923 8422 8657
9251 9521 9608
6th Prize Rs.50/-
0281 2240 3308 5236 6660 7368 8799
0290 2284 3319 5392 6678 7403 8844
0393 2286 3439 5432 6787 7421 8933
0616 2395 3460 5615 6800 7432 8970
1183 2443 3463 5724 6857 7624 8992
1203 2758 3855 5936 6949 7652 9084
1294 2783 4150 5946 7001 7784 9538
1402 2788 4204 5999 7008 7944 9783
1507 2794 4211 6114 7019 7997 9852
1564 2799 4609 6158 7050 8227 9993
1865 2801 4674 6169 7061 8295
2044 2803 4941 6183 7173 8315
2147 3055 5019 6256 7204 8348
2151 3126 5047 6351 7248 8397
2187 3209 5125 6579 7316 8438

# నేటి నుంచి విశాఖ-కాచిగూడ ఎక్స్‌ప్రెస్ పాలమూరు వరకు

**గుంతకల్లు రైల్వే, మే 19 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నం-కాచిగూడ-విశాఖపట్నంల మధ్య తిరుగుతున్న నెంబర్ 12861/62 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 20శనివారం నుంచి పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లా కేంద్రం వరకు పొడిగించినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి.

**విశాఖపట్నం-మహబూబ్‌నగర్ సూపర్ ఫాస్ట్ రైలు వేళలు**

విశాఖపట్నం నుంచి మహబూబ్‌నగర్ వెళ్లే నెంబర్12861 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజు సాయంత్రం 6:40 గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి కాచిగూడకు మరుసటిరోజుఉదయం6:45/55,ఉందానగర్ 07:19/20,షాద్‌నగర్ 07:44/45, జడ్చర్ల 08:15/16, మహబూబ్‌నగర్‌కు 9:20గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయా ణంలో మహబూబ్‌నగర్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 12962 సూపర్ ఫాస్ట్‌ఎక్స్‌ప్రెస్ రైలు మహబూబ్‌నగర్ నుంచి ప్రతిరోజు సాయంత్రం 4:10 గంటలకు బయల్దేరి, జడ్చర్ల 4:26/27, షాద్‌నగర్ 4:57/58, ఉందానగర్ 5:23/24, కాచిగూడకు 6:10/20 నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 6:50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు సర్వీసులకు విశాఖ-మల్కాజిగిరి-విశాఖల మధ్య రాకపోకలకు సంబంధించిన వేళల్లో ఎలాంటి మార్పులు లేవని ప్రస్తుతం ఉన్న వేళల్లోనే ఈ రైళ్లు యధావిధిగా తిరుగుతాయని రైల్వే వర్గాలు తెలిపాయి.

# జగన్ కార్ల్‌మార్క్స్‌లా వర్గపోరుపై మాట్లాడడమా?
## జనసేన అధినేత పవన్



**విజయవాడ,మే19,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ కార్ల్ మార్క్స్ మాదిరిగా వర్గయుద్ధం గురించి మాట్లాడుతున్నారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.ట్విటరు వేదికగా ఆయన సీఎం జగన్‌పై పలు విమర్శలు చేస్తున్నారు.సీఎం జగన్ తన ప్రసంగాల్లో తరచుగా అణచివేత వర్గాలు గురించి,పేదల గురించి మాట్లాడుతున్నారన్నారు.ఆయన ఇలా కార్ల్‌మార్క్స్ తరహాలో మాట్లాడటం హస్యాస్పదంగా ఉందన్నారు.అణిచివేసేవర్గానికి చెందిన సీఎం జగన్ అణచివేతకు గురవుతున్న వర్గాల గురించి ఎందుకు మాట్లాడుతున్నారని పవన్ ప్రశ్నించారు.ఆయన క్లాస్‌వార్ అనడమేమిటని పవన్ అన్నారు. తన కామెంట్లుపై సందేహాలు ఉంటే, ఏపీ మానవ హక్కుల సంఘాలను సంప్రదించాలన్నారు.2021 నవంబరు 11 న కురిసిన భారీ వర్షాలకు అన్నమయ్య డ్యాం తెగిపోయిందన్నారు.ఈ వరద వల్ల 332 మంది ప్రజలు జలసమాధి అయ్యారని తన ట్వీట్ ద్వారా గుర్తు చేసారు.అంతర్జాతీయంగా ఈ ఘటన జరిగిన వెంటనే ఏపీ సీఎం జగన్ అసెంబ్లీలో చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన ఒక హైలెవల్ కమిటీ వేస్తున్నామన్నారు.ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ప్రకటించారన్నారు. ఆ కమిటీ నివేదిక ఎమైందో సీఎం జగన్,డ్యాం విషయంలో సీఎం ఏమీ చర్యలు తీసుకున్నారో దేవుడికి ఎరుక అన్నారు.ఇతర ప్రాజెక్టులకు సంబంధించి సీఎం జగన్ వేసిన కమిటి ఏమి నివేదిక ఇచ్చిందో కుడా తెలియదన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు విషయంలో సీఎం జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో వ్యవహరించిందన్నారు. ఏడాది లోపు డ్యాం నిర్మిస్తామన్నారన్నారు. ఏడాది దాటినప్పటికి జరిగిందేమి లేదన్నారు. ఈ 18 నెలల్లో సాధించిదేమిటంటే, అస్మదీయుడు పొంగులేటికి 3.94 శాతం అదనపు ప్రయోజనంతో రివర్స్‌టెండరింగ్ డ్రామా నడిపి పనిని రూ.660కోట్లుకు అప్ప చెప్పారంటూ పవన్ కల్యాణ్ ఆరోపించారు.ఈ డ్యామ్ దగ్గర గుప్పెడు మట్టి వేసిన దాఖలాలు లేవన్నారు. ఇటీవల ట్విటరు వేదికగా పవన్ కల్యాణ్‌పై విమర్శలు గుప్పిస్తున్నారన్నారు.

# కబ్జాదారుల నుంచి రూ.200కోట్ల స్థలాన్ని కాపాడండి
## సిఎం జగన్ లేఖ రాసిన రామకృష్ణ



**విజయవాడ,మే19,ప్రభాతవార్తప్రతినిధి:** అనంతపురం నడిబొడ్డున ఉన్న సుమారు రూ.200 కోట్లు విలువైన మిస్సమ్మ కాంపౌండ్(సీఎస్ఐ) స్థలాన్ని కబ్జాదారుల భారీనుంచి కాపాడాలని సీపీఐ రాష్ట్రసమితి కార్యదర్శి, ఎంఎల్‌ఏ కె. రామకృష్ణ సీఎం జగన్‌కు రాసిన లేఖలో కోరారు. సీపీఐ రాష్ట్రసమితి ఆ లేఖను ఇక్కడ మీడియాకు విడుదల చేసింది.7.67ఎకరాల సీఎస్ఐ చర్చి స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసేందుకు 2007నుంచి బిఎస్ఆర్ బ్రదర్స్ విశ్వప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆయా భూముల్లో నివాసముంటున్న పేదలు, విద్యా సంస్థలను ఖాళీ చేయించేందుకు పలుమార్లు దౌర్జన్యాలు, దాడులకు పాల్పడుతున్నారన్నారు.దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డితో పాటు కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రబాబు సీఎంగా ఉన్న కాలంలో బీఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ ఆగడాలకు అడ్డుకట్ట వేసారన్నారు. బిఎస్ఆర్ సోదరులు సృష్టించిన దొంగపత్రాలను రద్దు చేయాలని 'చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియాయా' వారు కోర్టులో కేసు వేసారన్నారు. కోర్టు నుంచి తుది తీర్పు వెలువడే వరకు ఆయా భూముల్లో ఎలాంటి చట్ట విరుద్ధమైన అక్రమ కట్టడాలు జరగకుండా సంబంధిత రెవెన్యూ అధికారులు ఆదేశాలు ఇవ్వాలన్నారు.ఈ విషయంలో స్థానిక ప్రజలు, విద్యాసంస్థలకు రక్షణ కల్పించేలా పోలీసు అధికారులను ఆదేశించాలని రామకృష్ణ సీఎం జగన్‌కు రాసిన లేఖలో కోరారు.

## మద్యం స్థావరాలపై పోలీసుల మెరుపుదాడి
# 400 మద్యం సీసాలు స్వాధీనం



స్వాధీనం చేసుకొన్న మద్యం సీసాలు

**గణపవరం, మే 19 ప్రభాతవార్త:** గణపవరం మండలం పిప్పర గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం స్థావరంపై శుక్రవారం ఉదయం పోతాసులు దాడిచేసి ఇతర రాష్ట్రలనుండి తెచ్చి నిల్వఉంచిన 400 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొన్నారు.వారు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా ఎస్పి యు.రవిప్రకాష్ ఆదేశాలతో తాడేపల్లిగూడెం ఇంచార్జి డిఎస్పి,భీమవరం డిఎస్పి శ్రీనాథ్ పర్యవేక్షణలో తాడేపల్లిగూడెం సిఐఎస్ వివిఎస్ మూర్తి ఆధ్వర్యంలో గణపవరం ఎస్ఐ వేముల వెంకటేశ్వరరావు తన సిబ్బందితో రెండు చోట్ల దాడిచేసి అరుణచల్‌ప్రదేశ్, కర్ణాటక, పాండిచ్చేరి రాష్ట్రల నుండి అక్రమంగా తెచ్చి మద్యం (మద్యం విలువ రూ.2,38,960లు)స్వాధీనం చేసు కొన్నారు.జిల్లా ఎస్పి రవిప్రకాష్ మాట్లడుతూ గణపవరం మండలం పిప్పర గ్రామనికి చెందిన రావిపాటి శ్రీనివాసరావు అక్రమంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో ఉండ్రాజవరం వడ్లూరు గ్రామనికి చెందిన ఐ.పాపినాయుడు లారీడ్రైవరంగా పని చేస్తున్నాడు అతని ద్వారా ఇతర రాష్ట్రలనుండి మద్యం సీసాలు తీసుకువచ్చి ఇక్కడ అధిక రెట్లకు మద్యం అమ్ముతున్నాడు.రావిపాటి శ్రీనివాసరావు పాపినాయుడు వద్ద నుండి కోని జుత్తిగా నాగేశ్వరరావు, గాదిరాజు రాంబాబు వారికి డబ్బు ఆశ చూపి వారికి తెలిసిన వారికి ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతున్నారు. మరియు కోలనవాడ సురేష్‌రాజు కుడా పాపినాయుడు వద్ద నుండి ఇతర రాష్ట్రల నుండి అక్రమ మద్యం తెచ్చుకోని తోటకూర శివరామరాజు దగ్గర ఉంచి సురేష్‌రాజు తెలిసి వారికి ఎక్కువ రేటుకు మద్యం అమ్ముతున్నాడు. రాబడిన సమాచారం ప్రకారం పిప్పర గ్రామంలో వారి స్థావరంపై మెరుపుదాడి చేసి అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం స్వాధీనం చేసుకోన్నామని అన్నారు. గణపవరం ఎస్ఐ వేముల వెంకటేశ్వరావు,పెంటపాడు ఎస్ఐ సత్యనారాయణ. తాడేపల్లిగూడెం రూరల్ ఎస్ భద్రడి రత్నప్రసాదు, కాంతయ్య,కె భీమరాజు, పిట్టా జగపతి వారిని జిల్లా ఎస్పి రవిప్రకాష్ అభినందించారు.

# 37 మంది అడిషనల్ ఎస్పీలు బదలీ

**విజయవాడ,మే19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలువురు అడిషనల్ ఎస్పీలను బదలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. 37 మంది అడిషనల్ ఏస్పీలను డీజీపీ బదలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. వీరిలో 18 మందికి డిఎస్పీ స్థాయి నుంచి పదోన్నతి లభించింది.సివిల్ డీఎస్పీలు వైబిటీఎ ప్రసాద్, ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు, ఆర్,రాఘువేంద్ర,ఎంజెవి భాస్కరరావు, ఆర్.శ్రీహరిబాబు, కె.ఖాదర్‌భాషా, గురుగుబెల్లి ప్రేమ్‌కాజల్, షేక్ మసూమ్ భాషా, జె.తిప్పేస్వామి,గుంటుపల్లి శ్రీనివాసరావు,ఎన్,విష్ణు,జీవీ రమణమూర్తి,బి.ఉమామహేశ్వరరావు,ఎల్.సుధాకర్, కె.ప్రవీణ్‌కువార్,సీహెచ్,సురేష్, ఎస్‌కె చంద్రశేఖర్, వై.విజయభాస్కర్‌రెడ్డిలకు అడిషినల్ ఎస్పీలుగా పదోన్నతి లభించింది. పదోన్నతి లభించిన వారిలో తిప్పేస్వామికి శ్రీకాకుళం,ఎన్ విష్ణులకు సత్యసాయి జిల్లాల్లో పోస్టింగ్ లభించింది. ప్రేమ్‌కాజల్‌కు కాకినాడ,ఎస్,ఖాదర్‌భాషాకు అంబేద్కర్ కోనసీమ జిల్లా,మహేంద్రమాతేకు ఏసీబీ హెడ్ ఆఫీస్‌లో,ఎంజెవి భాస్కరరావుకు ఏలూరు అడిషినల్ ఎస్పీలుగా పోస్టింగ్ లభించింది.జివి రమణమూర్తికి విజయవాడ టాస్క్‌ఫోర్సు అడిషినల్ డీసీపీగా పోస్టింగ్ ఇచ్చారు.ఎస్‌కె మసూమ్ భాషాకు కడప,ఆర్.శ్రీహరిబాబుకు కృష్ణాజిల్లా,ఆర్,రాఘువేంద్రకు పల్నాడు,జి.వెంకట్రాముడుకు అనంతపురం,వైబిపిటిఎ ప్రసాద్‌కు చిత్తూరుకు.సిహెచ్ సురేష్‌కు సిఐడిలో, ప్రవీణ్‌కుమార్ కడప ఎస్ఈబికి ఎస్‌కె చంద్రశేఖర్‌కు పల్నాడు,ఎస్ఆర్ రాజశేఖరరాజుకు తూర్పుగోదావరి,ఆర్,విజయభాస్కర్‌రెడ్డికి అనంతరపురం, ఎల్.సుధాకర్‌కు చిత్తూరు జిల్లాకు అడిషనల్ ఏస్పీలుగా పదోన్నతిపై పోస్టింగ్‌లు ఇచ్చారు.

## శృంగవరపు కోట నుంచి అనకాపల్లి మార్గమధ్యంలో..
## టీదుకాణ యజమానురాలు కలికి శివమ్మతో చంద్రబాబు సంభాషణ
## టిడిపి అధికారంలోకి వచ్చాక ఇళ్లు కట్టిస్తామని హామీ



**విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త:** శృంగవరపు కోట నుంచి అనకాపల్లి వెళ్తూ మార్గమధ్యలో సరిపల్లి వద్ద ఆగి టీ దుకాణం వద్ద టీ తాగిన మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఉదయం ఆగి టీ దుకాణం యజమానురాలు కలికి శివమ్మతో సంభాషించారు. కష్టసుఖాలను ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కష్ట సుఖాలను చంద్రబాబుతో మాట్లాడుతూ టీ దుకాణంతో పూట గడవడం కష్టంగా మారిందని ఆమె తెలిపారు. తమకు ఇళ్ళు లేదు అని పిల్లల్ని చదివించే ఆర్థిక స్తోమత లేదంటూ చంద్రబాబుకు తమ బాధలు చెప్పుకున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి టీడీపీ అధికారంలోకి వచ్చాక ఇళ్లు కట్టిస్తామన్నారు. పిల్లల్ని చదివించేందుకు ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య,కృత్తిక పర్వదినాన భక్త జనం
## వాయులింగేశ్వరుని దర్శనం కోసం జనం జాతర
### ఇఓ స్వీయ పరిశీలనలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సందడి

**శ్రీకాళహస్తి,మే 19 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కడలి తరంగాల్లా కదలి వస్తున్నారు. శుక్రవారం,అమావాస్య,కృత్తిక ఘడియలు రావటంతో పాటు రెండేళ్ల తరువాత వేసవి కాలంలో ఆలయానికి భక్తులు తండోపతతండాలుగా వస్తున్నారు.ఈ నేపథ్యంలో శనివారం ఆలయంభక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిటలాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగలగొడుతున్నా లెక్కచేయక భక్తులు కదలి వచ్చారు.దాంతో వాయులింగేశ్వరుని దర్శనంకోసం భక్తజనులు సతమతమయ్యారు.

**బస సదుపాయం ఓ సమస్య:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఓ వికెసాగర్‌బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే అమావాస్య సందర్భంగా గురువారంరాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది.తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీ పెరిగింది. ఓ వైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**పార్కింగ్ కోసం తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కలిగించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం. శనివారం ఉదయం నుంచి ఆలయానికి వచ్చిన ఇతర రాష్ట్రాల భక్తులు పడ్డ తిప్పలు వర్ణనాతీతం.ఒక దశలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించుటకు స్వర్ణముఖి నదిలోకి కొన్ని వాహనాలను పంపారు. ఆలయం నుంచిసుమారురెండు కిలో మీటర్ల దూరంలోని శుకబ్రహ్మాశ్రమం వరకు కార్లు బారులు తీరాయి.

# ముఖ్యమంత్రి ఆదేశించినా కదలని మాస్టర్ ప్లాన్
## దేవాదాయశాఖకు ఫైలు పోతే అయోమయం, కమిషనర్‌కు ఛైర్మెన్ ఫిర్యాదు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరస్వామిని దర్శించుకుంటున్న దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ

**శ్రీకాళహస్తి,మే 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం చేపట్టిన మాస్టర్ ప్లాన్ పథకం అమలుకు సంబంధించి సాక్షాత్తు ముఖ్యమంత్రి ఆదేశించినా ఫైళ్లు కదలలేదని, భక్తులు సమర్పించిన రూ.వంద కోట్లు భూసేకరణపై వెచ్చించి ఐదేళ్ళు గడుస్తున్నా ఒకే ఒక ఇంటి వివాదంను దేవాదాయశాఖ పరిష్కరించక పథకం అమలు జరగలేదని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణకు ఫిర్యాదు చేసారు. కమిషనర్ సత్యనారాయణ శుక్రవారం ఆకస్మికంగా ఆలయాన్ని తనిఖీలు జరిపారు. ఇక్కడ అమలు జరుగుతున్న పథకాలు, ఇక్కడకు వస్తున్న భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ వ్యక్తిగతంగా పరిశీలించారు. ఇక్కడ పని చేస్తున్న సిబ్బంది పని తీరు, జవాబుదారి తనాన్ని ఆయన పరిశీలించారు.ఓ సాదాసీదా భక్తుడుగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆయనకు ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. తరువాత ఆలయ ఇఓ కెవి సాగర్‌బాబు కలసి పరిపాలనకు సంబంధించి వివరించారు.

**మాస్టర్‌ప్లాన్ అతీగతి లేదు:ఫైలు వస్తే సమాధానమే లేదు:** ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిపాలనకు సంబంధించి వివరిస్తూ రెగ్యూలర్ సిబ్బంది కొరత శాపంగా మారిందన్నారు. ఉన్న సిబ్బందితో పనులు చేయించలేక అవుట్ సోర్సింగ్ ఇతరశాఖల్లో పని చేస్తున్న సిబ్బందిపై ఆధారపడాల్సి వస్తుందని కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఇక్కడ కేడర్ స్ట్రెంగ్త్ లేదన్నారు. ఇక మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డియే భరోసా ఇచ్చారు. కానీ ఎందుకో దేవాదాయశాఖ భక్తులు అభివృద్ధికి సంబంధించి సమర్పించిన రూ.వందకోట్లు భూసేకరణకు చెల్లించి ఒకే ఒక భవనం వివాదాన్ని ఇటు రెవెన్యూ, అటు దేవాదాయశాఖ పట్టించుకోకుండా అమలు చేయలేక పోతున్నారని కమిషనర్ సత్యనారాయణకు ఫిర్యాదు చేసారు. ప్రజల విమర్శలకు ఏం సమాధానం చెప్పాలంటూ కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఇక కుమారస్వామి తిప్ప వద్ద ఓ మండపాన్ని నిర్మించుటకు అక్కడ నాలుగు ఇళ్లు, ఆలయానికి అనుబంధంగా ఉన్న ఏడుగంగమ్మలు నిల్చు స్థలంలో ఒక ఇల్లు సేకరించాల్సి ఉందని కమిషనర్ దృష్టికి తెచ్చారు.ఈ ఫైళ్లు దేవాదాయశాఖ వద్ద ఉన్నాయని కానీ వాటికి నష్టపరిహారం చెల్లిస్తే పనులు ప్రారంభించుకోవచ్చునని కానీ ఎందుకో ఆ ఫైళ్ళు కమిషనర్ కార్యాలయం అనుమతి పొందలేదని కమిషనర్ దృష్టికి తెచ్చారు.

ఇక మరో అనుబంధ ఆలయం ప్రసన్న వరదరాజస్వామి ఆలయం. రూ.6కోట్లతో పనులకు శ్రీకారం చుట్టామని ఈ ఆలయ అభివృద్ధికి సంబంధించిన పనులు వెంటనే పూర్తి చేసేలా సహకారం అందించాలని కోరారు. అయితే ఇక్కడ సమస్యలను తన దృష్టికి తెచ్చిన ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులును అభినందిస్తూ ఆలయ ఇంజనీర్లతో చర్చించారు. ఆలయ పరిధిలో అభి .వృద్ధి పనులు శరవేగంగా జరిగేలా ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

కమిషనర్ కార్యాలయంలో ఏఏ పనులకు సంబంధించిన ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయో వివరాలు పంపాలని ఆదేశించారు.ఈ పరిశీలనలు చర్చల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ సాగర్‌బాబు ఎఇఓలు సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి,ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం,ప్రాధానార్చకులు కరుణాకర్‌గురుకుల్, వేద పండితులు అర్ధగిరి, సంగమేశ్వర శాస్త్రి,రాజేష్ శర్మ తది తరులు పాల్గొన్నారు.

## కాచిగూడ-నాగర్ కోయిల్‌మధ్య వేసవి ప్రత్యేక రైళ్లు..

**గుంతకల్లు రైల్వే, మే 19 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణమధ్య రైల్వే కాచిగూడ-నాగరకోయిల్-కాచిగూడల మధ్య వేసవి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లురైల్వేవర్గాలు తెలిపాయి. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 26, జూన్ 02, 09, 16, 23, 30 తేదీల్లో ప్రతి శుక్రవారాల్లో కాచిగూడనుంచి నాగర్ కోయిల్‌కు బయల్దేరే నెంబర్ 07435 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు రాత్రి 7:45గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి, శనివారం రాత్రి 10:30గంటలకు నాగర్‌కోయిల్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నాగర్‌కోయిల్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07436 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 28,జూన్ 04, 11, 18, 25 తేదీల్లో శనివారం అర్ధరాత్రి (తెల్లవారితే ఆదివారం) 12:30 గంటలకు నాగర్‌కోయిల్ నుంచి బయల్దేరి, సోమవారం ఉదయం 6:30గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో.. మల్కాజిగిరి, నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, వెల్లూరు, కంటోన్మెంట్,తిరువణ్ణామలై, వృద్ధాచలం, శ్రీరంగం, తిరుచిరాపల్లి, దిండిగల్, మధురై, వృద్ధానగర్, సాతూరు, కోవిల్పట్టి, తిరుణవేలీ, రైల్వేస్టేషన్లలో నిలుస్తాయి.

# రాధది ముమ్మాటికీ హత్యే..!
## తీసుకున్న అప్పు తీరుస్తాం రమ్మని అఘాయిత్యానికి పాల్పడ్డారు
## దోషులను కఠినంగా శిక్షించాలని రాధ తల్లిదండ్రులు ఫిర్యాదు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం జిల్లెలపాడులో బుధవారం జరిగిన ఘటనలో చనిపోయిన రాధది ముమ్మాటికి హత్యేనని.. దోషలను కఠినంగా శిక్షించాలని రాధ తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన మండలంలోని జిల్లెలపాడు గ్రామానికి వెళ్లే దారిలో బుధవారం చోటు చేసుకుంది.వివరాల ప్రకారం మండలంలోని జిల్లెలపాడు గ్రామానికి చెందిన మేడం సుధాకర్ కుమార్తె కోట రాధకు 2013లో తెలంగాణలోని కోదాడకు చెందిన మోహన్‌రెడ్డితో వివాహం జరిగింది. రాధ పెళ్లైనప్పుడు నుంచి భర్తతో కలిసి హైదరాబాద్‌లో నివాసంఉంటున్నారు. ఈనెల 11న హైదరబాద్ నుంచి చౌడేశ్వరి కొలుపుల ఉత్సవాలకు తన పుట్టింటికి జిల్లెలపాడు వచ్చింది. బుధవారం కనిగిరిలో పనిఉంది వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి తన చిన్నకుమారుడుతో కనిగిరి వెళ్లిన రాధకుమారుని తన బాబాయి ఇంట్లో ఉంచి షాపింగ్‌కు వెళ్లొస్తానని చెప్పి ఇంట్లో నుంచివెళ్లింది. రాత్రి11గంటల వరకు ఎదురు చూసి అనంతరం కుటుంబ సభ్యులు వెలిగండ్ల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మహిళ ఫోన్ సిగ్నల్ ఆధారంగా ట్రేస్ చేయగా జల్లెలపాడు రోడ్డువద్ద చూపించడంతో పోలీసులు వెళ్లి పరిశీలించగా మహిళ మృతిచెందిఉంది. అడిషనల్ ఎస్పీ శ్రీధర్, కనిగిరి డీఎస్పీ రామరాజు, పామూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై మహేష్, గురువారం మృతదేహాన్ని పరిశీలించారు.

**తీసుకున్న అప్పు తీరుస్తాం రమ్మని..** తీసుకున్న అప్పు తిరిగి ఇస్తాం రమ్మని చెప్పి పిలిపించి ఆ అఘాయిత్యానికి పాల్పడ్డారని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపించి ఫిర్యాదుచేశారు. వెలిగండ్ల మండలం జిల్లెళ్ళపాడుకు చెందిన మేడం సుధాకర్‌రెడ్డి, సుబ్బలక్ష్మమ్మ కుమార్తె అయిన రాధ ఈనెల 11న పుట్టింటికి వచ్చింది. ఇంతలో బెంగుళూరు నుంచి ఓ వ్యక్తి ఆమెకు ఫోన్‌చేసి కనిగిరి రండి మీదగ్గర తీసుకున్న అప్పు తిరిగిఇస్తామని చెప్పడంతో రాధ నమ్మింది. చిన్న కుమారుడిని తీసుకుని సాయంత్రం 5గంటల సమయంలో కనిగిరి వెళ్ళి తన బాబాయి ఇంటిలో కుమారుడిని ఉంచి, అజ్ఞాత వ్యక్తి ఫోన్‌లో చెప్పిన విధంగా బయటకు వెళ్ళిన రాధను రోడ్డుపై ఈడ్చుకెళ్ళి..కాళ్ళపై, ఛాతీపైకి కారు చక్రాలతో తొక్కించి అత్యంత కిరాతకంగా హతమార్చారని రాధ తల్లిదండ్రులు ఫిర్యాదుచేశారు. వెలిగండ్ల మండలం గుండ్లోపల్లి గ్రామానికి చెందిన కేతిరెడ్డి కాశిరెడ్డికి తన కుమార్తె, అల్లుడు రూ.50లక్షలు అప్పు ఇచ్చారని, అతనే తన అనుచరులతో ఈ ఘాతకానికి ఒడికట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి భర్త ఇద్దరు కుమారులు ఉన్నారు.

# రాజమహేంద్రవరంలో టిడిపి మహానాడుకు భారీ ఏర్పాట్లు
## 27, 28 తేదీల్లో కార్యక్రమాలకు శ్రీకారం
## ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, గన్ని కృష్ణలు



**రాజమహేంద్రవరం బ్యూరో, మే 19, ప్రభాతవార్త:** రాజమహేంద్రవరంలో టిడిపి మహానాడుకు గానూ భారీ ఎత్తున ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈనెల 27, 28 తేదీల్లో జరిగే కార్యక్రమాలకు టిడిపి శ్రేణులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. కడియం మండలం వేమగిరిలోని విశాలమైన స్థలంలో ఈ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈనెల 27వ తేదీన ప్రతినిధులు సభకు వచ్చే ముఖ్య నాయకులకు, ప్రతినిధులకు, 28న మహానాడుకు వచ్చే ప్రజలకు భోజన ఏర్పాట్లు చేసే స్థలాలను ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పరిశీలించారు. ప్రతినిధుల సభకు జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. మహానాడు సభకు ఎలాంటి అంతరాయం లేకుండా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా భోజన ఏర్పాట్లు ఉండాలని ఫుడ్ కమిటీలోని కడియం ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్‌కు సూచించారు. మహానాడు సభ ఒక వైపు, ముందు రోజు ప్రతినిధుల సభ మరో వైపు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రెండు వేదికలకు మధ్యలో మూడువిశాలమైన స్థలాల్లో భోజన ఏర్పాట్లకు నిర్ణయించారు. అలాగే రాజానగరం హైవేలో ఒక చోట, గామన్ బ్రిడ్జి ప్రాంతాలలో రెండు చోట్ల, కడియపులంక వైపు ఒక చోట భోజన ఏర్పాట్లు చేసే అంశాన్ని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, గన్ని కృష్ణలు చర్చించారు. అలాగే ఎండలు మండిపోతున్న తరుణంలో తరలివచ్చే లక్షలాది మందికి మంచినీరు అందుబాటులో ఉంచేలా చూడాల్సిన భాధ్యత కూడా ఉందని నెహ్రూఅన్నారు. మోరం పూడి జంక్షన్ నుంచి వేమగిరి, కడియపులంక వరకూ ప్రత్యేకంగా మంచినీరు అందించే కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉందని, ఇందుకు ఆయా ప్రాంతాల్లో నాయకులు శ్రద్ధ తీసుకుని మంచినీరు చలివేంద్రాలు ఏర్పాటు పెద్ద సంఖ్యలో చేయాలని చిన రాజప్ప, జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. మహానాడుకు తరలివచ్చే వారందరికీ పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు భోజన వసతి కల్పిస్తామని వారు చెప్పారు. వారు వెంట టిడిపి నాయకుడు నక్క రాజబాబు ఉన్నారు.

# 31న కరీంనగర్‌లో వేంకటేశ్వర ఆలయానికి భూమిపూజ ఖరారు
## టిటిడి ఇఓను కలసిన తెలంగాణ ప్రతినిధులు

**తిరుమల,మే 19ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి తొలిఘట్టంగా భూమిపూజ నిర్వహించేందుకు శుభముహూర్తం ఖరారుచేసింది. ఈనెల 31వతేదీ బుధవారం ఉదయం భూమిపూజ జరగనుంది. శుక్రవారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, జెఇఓ సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావుతో తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్రప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, హైదరాబాద్ టిటిడి స్థానిక సలహామండలి అధ్యక్షుడు భాస్కర్‌రావు కలిశారు. కరీంనగర్‌లో వెంకన్న ఆలయ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే టిటిడికి 10ఎకరాల స్థలాన్ని కేటాయించారు. కరీంనగర్‌ప్రజలకు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించేందుకు స్వామివారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ,టిటిడి చక్కగా ఆలయాన్ని నిర్మించాలని కోరారు. భూమిపూజకుముందుగా ఈనెల 22న టిటిడి అర్చకులు భూకర్షణం కార్యక్రమం నిర్వహిస్తారు. అక్కడ నవధాన్యాలు చల్లుతారు. ధాన్యాలు మొలకెత్తిన తరువాత గోవులకు ఆహారంగా వినియోగిస్తారు. ఆ తరువాత చదునుచేసి ఆలయనిర్మాణ పనులు ప్రారంభిస్తారు. 31వతేదీ భూమిపూజ ముగిశాక అదేప్రాంగణంలో సాయంత్రం స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లన్నీ చేస్తామని మంత్రి తెలిపారు. టిటిడి అర్చకులు, సిబ్బందికి అవసరమైన వసతి సమూకూరుస్తామన్నారు. ఈ సమా వేశంలో టిటిడి ఇఇ నరసింహమూర్తి, ఆగమసలహాదారుడు మోహనరంగా చార్యులు, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు పాల్గొన్నారు.



వార్త


రాజకీయవేత్త ఎప్పుడూ ప్రజల ముందు, పాత్రికేయుల ముందు సహనం కోల్పోకూడదు.

-క్రిస్టబెల్ సాంక్రుస్ట్

# కాలుష్య కాసారంలో నగరాలు!


'బ్రతికి బట్టకట్టి వారుపోతారు వండకతిని మనం పోదాం' అన్నట్లుగా ఉంది కాలుష్యం విషయంలో పాలకులు,కొందరు పారిశ్రామిక వేత్తలు వ్యవహరిస్తున్న తీరు.కాలకూటవిషంగా మారుతున్న కాలుష్య విషవాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాల మీద చట్టాలు చేస్తున్నా ఎందరిపైనో చర్యలు తీసుకుంటున్నా కాలుష్యం కాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వాలు ఇంకా జాప్యం చేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాదిమంది బలికాకతప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఏమిచ్చినా ఇవ్వకపోయినా కనీసం జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతున్న ఎందరో ఈ కాలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల ఆవేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణకు మండలిని ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు.అవేమీ ఈ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ముఖ్యంగా నగరాల్లో కాలుష్యం అంతకంతకు పెరిగిపోయి ఇప్పుడు నగరాల పరిసరప్రాంతాలకు కూడా విస్తరిస్తున్నది. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగం నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల నాటికి జనాభా అదనంగా 300 కోట్లకుపైగా పెరుగుతుందని అధికారుల అంచనా.భూభాగంపై నగరాల వైశాల్యం రెండు శాతానికి మించకపోయినా కాలుష్యం మాత్రం ప్రపంచజనాభా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపేస్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవై శాతం కేవలం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉందంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో వేరే చెప్పనవసరం లేదు. భారతదేశానికి సంబంధించి వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం పల్లె సీమలను అతలాకుతలం చేయడంతో వలసలు పెరిగిపోతున్నాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా పట్టణాలు, నగరాల్లో జనాభా అందుకోలేనంతగా పెరిగిపోతున్నది. 2001లో పట్టణ ప్రాంతంలో జనాభా ఇరవైఎనిమిదన్నర కోట్లు ఉంటే ఇప్పుడు దాదాపు యాభైకోట్లకు చేరుకునే దశలో ఉంది. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ పథకం (జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎమ్) కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న అవసరాలను అవి అందుకోలేకపోతున్నాయి. భారత్‌లో హైదరాబాద్, ఢిల్లీ, చెన్నై, కోల్‌కతా,ముంబాయి, బెంగళూరు తదితర నగరాల్లో జరిపిన సర్వేల్లో కాలుష్య తీవ్రత ఆందోళనకరంగా ఉన్నట్లు వెల్లడయింది. కోల్‌కతా, ముంబాయిల్లో వాహన కాలుష్యం తీవ్రంగా ఉంది. తర్వాత స్థానం పారిశ్రామిక కాలుష్యం. బెంగళూరులో పరిస్థితి మరోరకంగా ఉంది. పరిశ్రమల కారణంగా అక్కడ వాయుకాలుష్యం తీవ్ర స్థాయిలో విస్తరిస్తున్నది. ఇక వాహనాలు, నీటికాలుష్యంలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉంది. నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో అధికశాతం దుమ్ముధూళి చేరుతుండడంతో ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఈ మహానగరంలో వాయుకాలుష్యానికి నీటి కాలుష్యం కూడా తోడుకావడంతో పరిస్థితి ఆందోళనకరంగాఉంది. నగర శివారుల్లోని పరిశ్రమల నుండి గాలిలో వదులుతున్న కాలుష్యానికి అడ్డూఅదుపు లేకుండాపోవడం దురదృష్టకరం. ఇక విషపూరితమైన వ్యర్థ రసాయనిక కలుషిత జలాలను శుద్ధిచేయకుండా మూసీలోకలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగానే ఉండడంతో మూసీ పరివాహక ప్రాంతం అంతా కాలుష్యకాసారంలో కొట్టుమిట్టాడుతున్నది. వాస్తవానికి ఈ సమస్య ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చిందికాదు. ప్రభుత్వ విధానాలు, కొందరి అధికారుల అవినీతి, అసమర్థత, అంతులేని నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్యరోజురోజుకూ మరింతగా పెరిగిపోతున్నది. ఐదారు దశాబ్దాల క్రితం ఉన్న మూసీ పరిస్థితి ఇలా లేదు. ఈ పరివాహక ప్రాంతాల్లో ఉన్న గ్రామీణులు చెరువుల్లోని మంచినీరు తాగేవారు. అధికారుల నిర్వాకం ఫలితంగా మూసీతోపాటు ఎన్నోచెరువులు, కుంటలు కాలుష్యకాసారాలుగా మారిపోయాయి. ఇంకా మారుతూనే ఉన్నాయి.ఆచెరువుల్లో ప్రస్తుతంచేపలు కూడా జీవించలేని పరిస్థితి ఏర్పడింది. మూసీ కాలుష్యం విస్తరించే కొద్దీ ముందు జలచరాలు, ఆ తర్వాత పశుపక్ష్యాదులతోపాటు మానవ జీవనం కూడా ప్రశ్నార్థకంగా మారుతుంది. ముఖ్యంగా ఆ నీరు ప్రవహిస్తున్న పలు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. వర్షాకాలంలో కిలోమీటర్ల పరిధిలో దుర్గంధపూరితమైన వాసన వెదజల్లుతూ నీరు ప్రవహిస్తున్నా పట్టించుకునేవారు లేకుండాపోయారు. ఒక్క హైదరాబాద్‌లోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, విజయవాడలాంటి పట్టణాల్లో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు.వాయుకాలుష్యం మనిషికే కాదు దేశ సుసంపన్నమైన వారసత్వకట్టడాలకు కూడా ముంపు ముంచుకొస్తున్నదని పర్యావరణశాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించినసర్వేలోనే ముప్పైతొమ్మిది నగరాల్లో 138వారసత్వ కట్టడాల పరిస్థితి వాయు కాలుష్యంవల్ల ఆందోళనకరంగా ఉన్నట్లు వెల్లడైంది. 'ప్రజలు తమ జీవితాలను తీర్చిదిద్దే పరిణామాలు, ప్రక్రియల్లో అర్థవంతంగా పాలుపంచుకోకపోతే జాతీయ మానవాభివృద్ధిపథంలో ఆశించినమేరకు సుస్థిరంగా సాగదని ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి కార్యక్రమం తాజా నివేదిక వెల్లడించిన అభిప్రాయాన్ని పాలకులు ఇప్పటికైనా అర్థం చేసుకొని అందుకు అనుగుణంగా అడుగులు వేయాలి.

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడటం కంటే మౌనం పాటించడం ఉత్తమం.



రమణమహర్షి

ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.



అరిస్టాటిల్

# మద్యాన్ని మట్టుపెట్టే మనసేది?

మహాత్ముడు జాతికి అందించిన అమృతసందేశం ఈ మహమ్మారిని కూకటివేళ్లతో పీకివేయాలనేదే. కానీ ప్రతియేడాది క్రమంతప్పకుండా మహాత్ముని వర్ధంతులు, జయంతులు అట్టహాసంగా చేసుకునే నాయకులు మద్యాన్ని ప్రోత్సహిస్తూ, పెంచిపోషిస్తుంటే ఏమనుకోవాలి? మద్యాన్ని తాగండి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచండి అంటూ ప్రభుత్వమే తాగిస్తున్నదంటే పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఆదాయం కోసమే ఇదంతా చేస్తున్నామని చెప్పొచ్చు. సంపాదనకు ఎన్నో మార్గాలున్నాయి. వ్యక్తులు కానీ, సంస్థలు కానీ అందులో ప్రజలచేత ఎన్నికైన ప్రజాప్రభుత్వాలపై ఎంతో బాధ్యతుంటుంది. ఒకపక్క ప్రజాసంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని ఖర్చుపెడుతూ, మరొకపక్క మద్యం సేవించి ఆరోగ్యాన్ని పాడుచేసుకునే విధంగా ప్రభుత్వాలే వ్యవహరిస్తే ఎవరిని నిందించాలి?ఎవరికి చెప్పుకోవాలి?

**దామెర్ల సాయిబాబ**

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి వంటబట్టడం లేదు. మరొకటి వదిలిపెట్టడం లేదు అన్నట్లుగా ఉంది మద్యం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో, ఎన్నిలక్షల కుటుంబాలు ఈ మద్యం రక్కసి కోరల్లో చిక్కి చితికిపోతున్నాయో పాలకులకు తెలియంది కాదు. కోట్లాది మంది ప్రజల ఆరోగ్యంపై మద్యం పంజా విసురుతుందనే విషయం తెలియనివారు లేరు. అయినా పాలకులు ఈ వ్యాపారాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. మద్యాదాయమే మహాప్రసాదంగా భావించే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. దేశంలో పెరుగుతున్న నేరాలు, ఘోరాలకు మద్యం కారణాల్లో ఒకటనేది కాదనలేని వాస్తవం. మానవజాతిని పట్టిపీడిస్తున్న ఈ రక్కసిని పారద్రోలేందుకు గతంలో ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. మహాత్ముడు జాతికి అందించిన అమృతసందేశం ఈ మహమ్మారిని కూకటివేళ్లతో పీకివేయాలనేదే. కానీ ప్రతియేడాది క్రమంతప్పకుండా మహాత్ముని వర్ధంతులు, జయంతులు అట్టహాసంగా చేసుకునే నాయకులు మద్యాన్ని ప్రోత్సహిస్తూ, పెంచిపోషిస్తుంటే ఏమనుకోవాలి? మద్యాన్ని తాగండి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచండి అంటూ ప్రభుత్వమే తాగిస్తున్నదంటే పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఆదాయం కోసమే ఇదంతా చేస్తున్నామని చెప్పొచ్చు. సంపాదనకు ఎన్నో మార్గాలున్నాయి. వ్యక్తులు కానీ, సంస్థలు కానీ అందులో ప్రజలచేత ఎన్నికైన ప్రజాప్రభుత్వాలపై ఎంతో బాధ్యతుంటుంది. ఒకపక్క ప్రజా సంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని ఖర్చుపెడుతూ, మరొకపక్క మద్యం సేవించి ఆరోగ్యాన్ని పాడుచేసుకునే విధంగా ప్రభుత్వాలే వ్యవహరిస్తే ఎవరిని నిందించాలి?ఎవరికి చెప్పుకోవాలి? ఇదంతా ఒక ఎత్తు అయితే మద్యంమత్తులో జరుగుతున్న నేరాలు, ఘోరాలు అన్నీఇన్నీకావు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, హత్యలు తదితర నేరాల్లో నిందితుల్లో తొంభైశాతంపైగా మద్యం మత్తులో ఉన్నవారే. ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులో కానీ, అంతకుముందు, ఆ తర్వాత ఇటీవల తెలుగురాష్ట్రాల్లో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యల్లో కూడా నిందితులు మద్యం మత్తులో తూగుతున్నవారే. ఈ మద్యంమత్తులో మానవ సంబంధాలు, నైతిక విలువలకు తిలోదకాలిచ్చి భార్యలను, తల్లులను, పిల్లలను, మట్టుపెడుతున్న తాగుబోతులు ఎందరో ఉన్నారు. ఇక ప్రమాదాల విషయం చెప్పక్కర్లేదు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యంమత్తుకు సంబంధించినవే. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ అన్నెంపున్నెం ఎరుగని అమాయకులను బలి తీసుకుంటున్నారు. లక్షలాది కుటుంబాల్లో చిచ్చుపెడుతున్నారు. హైదరాబాద్ నగరంలో చూసినా యువత మద్యంమత్తులో తూగుతూ మితిమీరిన వేగంతో ఎంతమందిని పొట్టనపెట్టుకున్నారో,ఎన్ని కుటుంబాల్లో చిచ్చుపెట్టారో లెక్కేలేదు. ఆ కుటుంబాలు దుఃఖసాగరం నుండి ఏళ్లతరబడి కోలుకోలేకపోతున్నాయి. ఎవరు ఎన్ని సంతాపాలు చెప్పినా, ఓదార్పుమాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగిరావు. వారి గర్భశోకాన్ని తీర్చలేవు. ఆమధ్య సికింద్రాబాద్‌లో ఉదయమంతా పనితో అలిసిపోయి రోడ్డుపక్కనే చిన్నగుడిసెలో నిద్రిస్తున్న యువకుడిని తాగిన మత్తులో కారునడిపి పొట్టన పెట్టుకున్నాడొక వాహనదారుడు. భర్తను కోల్పోయిన ఆ ఇల్లాలు దుఃఖం మాటల్లో తీర్చగలమా? ఇలా ఎందరో భిక్షగత్తెలుగా మారిపోయారు. గతంలో రాజధాని నడిబొడ్డులో పట్టపగలు అందరు చూస్తుండగా మద్యం మత్తులో జరిగిన ప్రమాదంలో చిన్నారితోసహా ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంతో అందరి హృదయాలను కలిచివేసింది. పెద్దఎత్తున చర్చ జరిగింది. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు పెద్దపెద్ద ప్రకటనలు కూడా చేశారు. ఆ తర్వాత కూడా యధావిధిగానే జరుగుతున్నాయి. ఔటర్‌రింగ్ రోడ్డుపై కొందరు మద్యంమత్తులో మోటార్ సైకిల్, కార్లతో చేస్తున్న విన్యాసాలు ఎందరిని బలితీసుకుంటున్నాయో ఒక్కసారి మనస్సుపెట్టి ఆలోచించాలి. ప్రమాదాల్లో శాశ్వత అంగవికలురై, కుటుంబ సభ్యులకు భారమై దుర్భరంగా జీవితం సాగిస్తున్న అభాగ్యులెందరో ఉన్నారు. మద్యం వినియోగం పెరిగే కొద్దీ ప్రమాదాల సంఖ్యకూడా పెరిగిపోతున్నది. వాస్తవంగా చూస్తే


**ఒక్క మాట**

రోడ్లు అభివృద్ధికి సోపానాలు అంటారు. అలాంటి సోపానాలు, మరొకపక్క అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారవుతున్న వాహనాలే కేవలం మద్యంతాగి నడపడంవల్ల నిత్యం మృత్యు కూపాలుగా మారుతున్నాయి. మొన్న హైదరాబాద్ శివారులో వివాహానంతరం వరుడు ఇంటికి వెళ్తున్న డిసిఎం వ్యాన్ కేవలం మద్యం మత్తులో ఉన్నడ్రైవర్ నడపడంతో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొంది. పెళ్లిబృందంలోని ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మరణించగా మరోపది మంది వరకు గాయపడ్డారు. కేబిన్‌లో కూర్చొని ఉన్న పెళ్లికూతురుకి రెండుకాళ్లు విరిగిపోగా వరుడికి తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పెండ్లికుమార్తె గురువారం మరణించింది.తాము చేయని తప్పుకు అల్లారు ముద్దుగా పెంచుకొన్న తమ బిడ్డకు వివాహం చేసి పెండ్లి కూతురుగా అత్తవారింటికి పంపిన కొన్ని గంటల్లోనే కాళ్ల పారాణి ఆరకముందే తీవ్రగాయాలపాలై ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి ప్రాణాలు వదిలితే,పెండ్లి పందిరిలో శవాన్ని పెట్టి అంత్యక్రియలు నిర్వహించిన ఆ తల్లితండ్రుల గర్భశోకం ఏమిచ్చి తీర్చగలం? ఏ ఓదార్పు మాటలు వారికి ఊరట కలిగిస్తాయి? ఆ వాహనం నడి పిన డ్రైవర్ మద్యం మత్తే ఈ దారుణానికి కారణం. పోనీ కనీసం భవిష్యత్‌లోనైనా ఆ డ్రైవర్ మద్యం తాగి వాహనాలు నడపకుండా చేయగల్గుతారా? అంటే అదీలేదు. ప్రమాదాల్లో వేలాది మంది మృతి చెందుతున్నారు. ఎందరో క్షతగాత్రులవుతున్నారు. వీటిలో అధికశాతం మద్యంమత్తులో వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నాయి. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పారద్రోలేందుకు పాలకులకు మనస్సు ఒప్పుకోకపోవడం దురదృష్టకరం. మద్యపాన నిషేధం అమలు, ఆచరణలో ఎన్నో కష్టనష్టాలున్నాయని, ప్రధానంగా పొరుగు రాష్ట్రాల్లో నిషేధించకుండా తెలుగు రాష్ట్రాల్లో నిలిపివేస్తే ఆశించిన ప్రయోజనాలు చేకూరవనేది ఒక వాదన.అక్కడి నుంచి మద్యం వ్యాపారులు నిషేధించిన రాష్ట్రాలకు తరలిస్తారనేది వాస్తవమే కావొచ్చు. కానీ మద్యనిషేధం మన తెలుగురాష్ట్రాలనుంచే ఎందుకు ఆరంభం కాకూడదో ఆలోచించాలి. మద్యనిషేధం మొట్టమొదటి సారిగా అమలులోకి వచ్చినప్పుడు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 16 ఆంధ్ర జిల్లాల్లో విజయవంతంగా నిషేధాన్ని అమలు చేశారు. మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించే ప్రయత్నం పెద్దఎత్తున చేశారు. ఫలితంగా ఆనాడు తాగుబోతులకు సమాజంలో ఏమాత్రం విలువ ఉండేదికాదు. ఒకరకంగా సామాజిక బహిష్కరణకు గురైనట్లు భావించేవారు. అందుకే ఎక్కడో రహస్యంగా మద్యం సేవించినా పదిమందిలోకి రావడానికి భయపడేవారు. ప్రభుత్వం చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తూనే మద్యం సేవించిన వారిని బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారంటే ఆనాటి పాలకులు ఎంత త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేశారో అర్థం చేసుకోవచ్చు. ఒక దశలో రాష్ట్ర రాజకీయాలు కూడా సారారాజుల ముందు దాసోహం అనే పరిస్థితి ఏర్పడింది. ఆ తరుణంలో నెల్లూరు జిల్లాలో ఉద్యమం ఉవ్వెత్తున లేచి రాష్ట్రమంతా విస్తరించింది. కొందరు స్వాతంత్ర్య సమర యోధులు, మరికొందరు అధికారులు పరోక్షంగానో, ప్రత్యక్షంగానో తమవంతు సాకారం అందించడంతో 1994 ఏప్రిల్‌లో సారాను నిషేధిస్తూ పాక్షిక మద్యనిషేధాన్ని ప్రకటించారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉంటూ అధికారపీఠాన్ని అధిష్టించేందుకు ఆరాటపడుతున్న తెలుగుదేశం అధినేత ఎన్టీరామారావు పాక్షిక నిషేధంతో ఆశించిన ఫలితాలు రావని, సంపూర్ణ మద్య నిషేధమే సరైన మార్గమని పిలుపునిచ్చారు. ఆ ఎన్నికల్లో ఆ నినాదం తెలుగుదేశం పార్టీకి ఎంతగానో ఉపయోగపడింది. తెలుగుదేశం పార్టీ గద్దెనెక్కింది. వేలాదిమంది ప్రజలు, పార్టీ కార్యకర్తలు సమక్షంలో హైదరాబాద్‌లోని లాల్‌బహుదూర్ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ఎన్టీరామారావు ప్రమాణస్వీకారం చేసిన వెంటనే సంపూర్ణ మద్యనిషేధాన్ని ప్రకటిస్తూ మొదటి ఫైల్‌పై సంతకం చేశారు. ఆ తర్వాత వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం మద్యం అమ్మకానికి తెరలేపింది. మళ్లీ మద్యపాన నిషేధాన్ని కాంగ్రెస్ నేతలు వాడుకున్నారు. దశలవారీగా తగ్గిస్తామని ఉపన్యాసాలే కాదు మేనిఫెస్టోలో కూడా చేర్చారు. ఆనాటి నుంచి మద్యం వ్యాపారం అంతకంతకు పెరుగుతూ వస్తున్నది. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. మద్యాదాయమే ప్రభుత్వాలకు ప్రధాన ఆదాయంగా మారిపోయింది. మొత్తం మీద మద్యంరక్కసి అదుపుతప్పిపోతున్నది. మద్యంతో చితికిపోతున్న కుటుంబాల ఆవేదన పాలకులకు అర్థంకావడం లేదు. రోగమొక్కటైతే మందు ఒకటి ఇస్తున్నట్లుగా ఉంది. ●

# ఎన్నికల్లో ప్రజావసరాలే ప్రధాన అజెండా కావాలి!

**ఐ.ప్రసాదరావు**

రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో (లోక్‌సభ ఎన్నికలు) ప్రధాన రాజకీయ పార్టీలు, ప్రజల జీవితాలను మెరుగుపరిచే అంశాలను పరిగణనలోకి తీసుకొని, వారి వారి అజెండాలను రూపుదిద్దుకుని, ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగాలి. ప్రజలు తమ కాళ్లపై తాము స్వతంత్రంగా బతికే పరిస్థితి నెలకొనే విధంగా రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోను సిద్ధం చేసుకోవాలి. ముఖ్యంగా భవిష్యత్ ఎన్నికల్లో యువఓటర్లే కీలకం. రాజకీయ పార్టీల భవితవ్యం నిర్ణయిస్తారు అని గ్రహించాలి. ముఖ్యంగా నిరుద్యోగం రూపుమాపుతాం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం అనే భావన యువతలో కలిగించాలి. అలాగే 2004 సెప్టెంబర్ నుంచి దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో అమలు చేస్తున్న నూతన పెన్షన్ విధానం రద్దు చేసి,పాత పెన్షన్ విధానం పునఃప్రారంభం చేయుట ద్వారానే ఉద్యోగులు ఆయా పార్టీలకు మద్దతు ఇచ్చే పరిస్థితి కనపడుతోంది. తాజాగా హిమాచల్‌ప్రదేశ్,కర్ణాటక ఎన్నికలు ఈ విషయాన్ని రుజువు చేశారు. ఇక సామాన్య ప్రజలకు ఉచితాలు, సంక్షేమ పథకాలు ఇబ్బడిముబ్బడిగా వడ్డించే కంటే నిత్యావసర వస్తువుల ధరలు నిర్ణయం చేసే భరోసా కల్పించాలి. ముఖ్యంగా అందరికీ విద్యవైద్యం అందించేందుకు పార్టీలు సమాయత్తం కావాలి. అప్పుడు మాత్రమే ప్రజలు అండగా ఉండే అవకాశం ఉంది. ఈ దశాబ్దకాలంగా పెట్రోల్, డీజిల్ గ్యాస్‌ధరలు భారీగా పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలు జీవితాలు దుర్భరం అవుతున్నాయి. ముఖ్యంగా కొవిడ్ కాలంలో ప్రజలు పడిన యాతన ముఖ్యంగా లాక్‌డౌన్ కాలంలో మొదలైన ఇబ్బందులు నేటికీ వెంటాడుతున్నాయి. ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా ప్రయత్నాలు చేయాలి. ప్రజల మధ్యన కుల,మత, ప్రాంతీయ భాషా చిచ్చులు పెట్టే సంస్కృతికి అన్ని రాజకీయపార్టీలు స్వస్తి పలకాలి. లౌకిక ప్రజాస్వామ్య విలువలకు పెద్దపీట వేయాలి. ముఖ్యంగా మన భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం అనే భావనకు కట్టుబడి ఉంటూనే ఆయా




పార్టీల వైపు ప్రజలు చూస్తారు అనే విషయం మరువరాదు. ఏ రాజకీయ పార్టీకైనా ఆయా ప్రాధాన్యతను బట్టి కొంత సాలిడ్ ఓటు బ్యాంకు ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో వివిధ శాసన సభల ఎన్నికల్లో, లేదా లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన వారిలో ఎక్కువగా స్వల్ప మెజారిటీతో విజయం సాధిస్తున్నారు అనే వాస్తవాన్ని గ్రహించాలి. ఓటర్ల సంఖ్య మాత్రం మైనారిటీ వర్గాల ప్రజలు, మేధావులు, యువత, ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులే అని అన్ని పార్టీల వారు గ్రహించి ముందుకు సాగాలి. అందుచేతనే రాబోయే ఎన్నికల్లో ప్రతీ రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోను అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో తయారు చేసుకోవాలి. కేవలం విద్వేష ప్రసంగాలు, తాత్కాలిక ఉద్రేకాల ద్వారా కుల,మత, ప్రాంతీయ భాష వంటి విషయాల ద్వారా ఓట్లు దండుకుందాం అని అనుకుంటే పప్పులో కాలేసినట్టే.భారతదేశాన్ని భవిష్యత్తులో ఒక అభివృద్ధి చెందిన దేశంగా నిర్మించాలంటే ముఖ్యంగా భారత రాజ్యాంగం ఆశయాలకు అనుగుణంగా పార్టీల పనితీరు, మేనిఫెస్టో ఉండాలి. ప్రభుత్వ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ మానుకోవాలి. కేవలం దేశ సంపద కొంతమంది పెట్టుబడిదారుల చేతిలో పెట్టం మానుకోవాలి. వ్యవసాయ ఉత్పత్తిరంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రజాస్వామ్యవ్యవస్థలో అధికార పక్షం, ప్రతిపక్ష పార్టీలను గౌరవించాలి. వారిచ్చే సూచనలు సలహాలు పాటించాలి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైనవారు అధికారం ఉంది కదా అని నియంతల వలే పాలన చేస్తే భవిష్యత్తు భంగపాటుతప్పదు. ఇది చరిత్ర చెబుతున్న వాస్తవం. ప్రస్తుత కాలంలో మనదేశంలో పాలకులు చరిత్రను తిరగరాసే పనిలోపడ్డారు. ఒంటెద్దుపోకడపోతే, భవిష్యత్తులో వీరి చరిత్ర ప్రశ్నార్థకంగా మారుతోంది. చరిత్ర ద్వారా గత తప్పులు గ్రహించి, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి. ముఖ్యంగా మనదేశంలో ప్రజలు, ఓటర్లు సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకున్న సంఘటనలు గతంలో చాలా ఉన్నాయి. చాలా మంది పాలకులను, పార్టీలను తమ ఓటు ద్వారా భవిష్యత్తు లేకుండా చేసిన విషయం తెలిసిందే. కావున రాబోయే ఎన్నికల్లో ప్రతీ రాజకీయ పార్టీ తమ విజయానికి అనుగుణంగా ప్రజల భవిష్యత్తును మార్చడంలో క్రియాశీలకంగా వ్యవహరించాలి. అందరికి భరోసా కల్పించాలి. అప్పుడు మాత్రమే ఆయా పార్టీలు అధికార పగ్గాలు చేపట్టి మంచి పాలన అందిస్తారు అని అందరూ భావిద్దాం. ●

# వడదెబ్బకు విలవిల్లాడుతున్న జనం

**ఆళవందార్ వేణుమాధవ్**

ఈ సంవత్సరం గతంలో లేనివిధంగా దేశంలో అధిక ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో బయటకు వెళ్తే వడదెబ్బ తగలడం మాత్రం ఖాయం. ఎండలో ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా తిరిగితే శరీరం అదుపు తప్పుతుంది. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే వ్యవస్థ బలహీనపడి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. చల్లని మట్టి కుండలో నీళ్లు తాగుతూ శరీరాన్ని సమతులంగా ఉంచుకోవడం ద్వారా వడదెబ్బ నుంచి బయటపడొచ్చు.చాలా మంది బయట తిరిగితేనే వడదెబ్బ తగులుతుందని భావిస్తారు. అయితే ఇంట్లో కూర్చున్నవారికికూడా వడదెబ్బ తగులుతుంది. ఇంట్లో ఎక్కువ వేడి, ఉక్కపోత ఉన్నప్పుడు శరీరంలో నీటి శాతం తగ్గిపోయి వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంది. మనదేశంలో 90 శాతం భూభాగం వేడి గాలులకు గురయ్యే ప్రమాదం ఉందంటున్నారు. ఆ పరిణామాల ప్రభావం మేరకు ఉదయం నుంచే ఎండ భగభగ మండిపోతుంది. దేశవ్యాప్తంగా ఇవే పరిస్థితులు ఉంటున్నాయి. 2050 నాటికి దేశంలోని 24 నగరాల్లో వేసవి ఉష్ణోగ్రతల సగటు 35 డిగ్రీలకు మించిపోనుందని ఓ అంచనా తెలుపుతుంది. ప్రపంచంలో అధిక వేడి ఉంటున్న దేశాల్లో భారత్ ఒకటి కావడం ప్రమాద సంకేతమని అంటున్నారు. అలాగే ప్రకృతి విపత్తుల పరంగా రాష్ట్రంలో వడగాలులు ఎక్కువగా ప్రాణాలు తీస్తున్నాయి. భానుడి భగభగలతో రాష్ట్రంలో గత మూడు,నాలుగు రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటాయి. ఈ వడ దెబ్బకు ముగ్గురు మరణించారు. ఈసారి వడగాలులు తీవ్రత పెరగనుందని అందుకు తగ్గట్టుగా కేంద్ర,రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు రాబోయే నీటి ఎద్దడిని తట్టుకునేలా వేసవి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాల్సి ఉంది. శరీర సాధారణ ఉష్ణోగ్రత 98.4 డిగ్రీల ఫారెన్ హీట్ ఉంటుంది. అంతకంటే ఎక్కువైతే జ్వరం వస్తుంది. మన శరీర ఉష్ణోగ్రతలు 101 డిగ్రీల ఫారెన్‌హీట్‌కు పెరిగితే వడదెబ్బకు గురైనట్లు గుర్తించాలి. ఎండలో ఎక్కువగా తిరడం వల్ల గుండె లయ తప్పుతుంది. శరీరంలోని శక్తినంతా పీల్చేసిన అనుభవం కలుగుతుంది. మెదడు కూడా సమతుల్యత తప్పుతుంది. ఈ పరిస్థితిని తట్టుకోలేకపోతే మరణాలు సంభవిస్తాయి. వడదెబ్బ



వల్ల శరీరంలోని నీటి శాతం తగ్గి చెమటపట్టడం నిలిచిపోతుంది. నాడివేగం పెరుగుతుంది. శరీరం అదుపు తప్పుతుంది. కళ్లు మసకబారుతాయి. వెంటనే నివారణ చర్యలు చేపట్టకపోతే కోమాలోకి జారుకుంటారు. పొడి చర్మం ఉండేవారు త్వరగా వడదెబ్బకు తగిలే అవకాశం ఎక్కువ. శరీరంలోని రక్తకణాలు కుంచించుకుపోవడం వల్ల కిడ్నీలు, లివర్ దెబ్బతింటాయి. వడదెబ్బ యాక్సిడెంట్ లాంటిది. అనుకోకుండా సంభవిస్తుంది. 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, చిన్నారులు, క్రీడాకారులు, గర్భిణీలు, బాలింతలపై ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలిక వ్యాధులు, స్థూలకాయులు, మద్యం ఎక్కువగా తాగే వాళ్లు, అతిగా ఔషధాలు తీసుకొనేవారు సైతం జాగ్రత్తగా ఉండాలి. వేసవిలో ఎక్కువ సేపు ఎండలో పనిచేసే కూలీలు, కార్మికులు, ఉద్యోగులు చాలా జాగ్రత్తగా ఉండాలి. కొందరికి కళ్లు లాగుతాయి. తలనొప్పి వస్తుంది. వడదెబ్బ ప్రభావం ఎక్కువగా ఉంటే వాంతులు, విరేచనాలు ఏర్పడతాయి. శరీర ఉష్ణోగ్రత బాగా పెరుగుతుంది. జ్వరం వస్తుంది. దాహం ఎక్కువగా ఉంటుంది.తలతిరగడం, మతి కోల్పోవడం వంటి లోపాలు కనిపిస్తాయి. వేసవిలో ఈజాగ్రత్తలు పాటించాలి.వడదెబ్బ తగిలినతర్వాత మళ్లీ ఎండలోకి వెళ్లకూడదు. విశ్రాంతి తీసు కోవాలి. వడదెబ్బ తగిలిన వ్యక్తిని చల్లని ప్రదేశంలోకి తీసు కెళ్లాలి. శరీరాన్ని ఐస్ లేదా నీటితో తుడవాలి. వెంటనే వైద్యుడి వద్దకువెళ్లాలి. వడదెబ్బ తగలకుండా ఉండాలంటే ఎండలో బయటకు వెళ్లేటప్పుడు తలకు క్యాప్‌పెట్టుకోవాలి. గొడుగు తీసుకెళ్లాలి.రోజుకు ఐదారు లీటర్లకు తగ్గకుండా నీరుతాగాలి. సమయానికి తగిన ఆహారం తీసుకోవాలి. ఉప్పు కలిపిన ద్రవాలు తాగాలి. వదులైన కాటన్‌దుస్తులు ధరించాలి. వేసవిలో శీతల పానీయాలు అంత మంచివి కాదు. వాటికి బదులు కొబ్బరి బోండాలు, మజ్జిగ తాగాలి. వడదెబ్బ వల్ల కళ్లు పొడిబారే అవకాశం ఉంది. కాబట్టి బయటకు వెళ్లేటప్పుడు తప్పకుండా సన్‌గ్లాసెస్ పెట్టుకోవాలి. బయటకు వెళ్లేటప్పుడు తప్పకుండా నీళ్ల బాటిల్ లేదా ఓఆర్ఎస్ వెంట తీసుకొని వెళ్లాలి. ఈ చిట్కాలు పాటిస్తే వడదెబ్బ నుంచి సురక్షితం. ఈ వేసవిలో కీరదోస ముక్కల్ని ఎక్కువగా తినాలి. దీనివల్ల శరీరానికి నీటితో పాటు పోషకాలు కూడా అందుతాయి. మలబద్ధక సమస్య కూడా తగ్గుతుంది.శరీరంలో నీటి శాతాన్ని పెంచే పుచ్చకాయ, కొబ్బరి నీళ్లు తాగాలి. ఈకాలంలో సలాడ్స్, కాయగూరలు, ఫ్రూట్ జ్యూస్‌లు తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ●

# ప్రజావాక్కు



## వాస్తవాలే ప్రామాణికం!

గత ఎన్నికల నాటికంటే ఇప్పుడు తమ బలం పెరిగిందని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అంటున్నారు. గత ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిన తెలుగుదేశం పార్టీ 40 శాతం ఓట్లు సాధించగా,జనసేన వామపక్ష కూటమి 8 శాతం ఓట్లు సాధించింది. తాజాగా శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించగా, జనసేన పార్టీ అసలు పోటీ చేయలేదు. పొత్తులో ఉన్న బిజెపిపార్టీ ధరావతులుకోల్పోయింది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి,వ్యతిరేకత ఉందనడంలో భిన్నాభిప్రాయాలు లేవు.కర్ణాటక ఎన్నికలఫలితాలను విశ్లేషిస్తే, ప్రజలు బలమైన ప్రత్యామ్నాయ పార్టీకి పట్టంకట్టిన వైనం ప్రస్ఫుటం. ఎవరికైనా ఇదే హేతుబద్ధ ప్రామాణికం. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్నదే ప్రధానం అయితే పోటీ చేయడానికి ఆశిస్తున్న స్థానాలు త్యాగం చేయక తప్పదు. స్థానాల కంటే ప్రజల ఆకాంక్షల మేరకు కనీస ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక అవశ్యం. నేతలు ఈ దిశగా ఆలోచించి పొత్తులపై సత్వరం నిర్ణయం చేయాలి. చేసిన నిర్ణయాన్ని అమలు చేయాలి

-జి.భారతిదేవి, ఏలూరుజిల్లా

## గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందచేస్తున్న ఆర్ఎంపి, పిఎంపిలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి శిక్షణ తరగతులు నిర్వహించి సర్టిఫికెట్లు అందచేయాలి. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు చేరువగా ఉండి,వైద్యసేవలుఅందించి సుమారు యాభై మంది ఆర్ఎంపి, పిఎంపిలు ప్రాణాలు కోల్పోయారు. 2014లో టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో శిక్షణ తరగతులు నిర్వహించి గుర్తింపు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదు.

-ముడితనపెల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

## అక్రమ కట్టడాలను నిరోధించాలి

తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని పోలీసు స్టేషన్‌లలో ఇంటి స్థలాల పెండింగ్ కేసులలో అక్రమ నిర్మాణాలు ఇంటి స్థలాల కబ్జాలకు సంబంధించిన కేసులు కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉండి దరఖాస్తుదారులు న్యాయం జరగాలని చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి స్థలాల ఆక్రమణ కబ్జాదారులకట్టడాలను నిర్మూలించాలి.మహిళలకు వికలాంగులకు తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ న్యాయం చేయాలి. అక్రమ కట్టడాలను నిరోధించాలి.

-రాపాక రవీందర్, జనగాం

## నిరుద్యోగులు మోసపోవద్దు!

వివిధ ప్రభుత్వశాఖల్లో విద్యాలయాల్లో ఖాళీలు ఉన్నాయని, ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురు అధికార పార్టీ నేతలు, దళారులు నిరుద్యోగుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బు గుంజుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. నిరుద్యోగులు ఇలాంటి వారి ఉచ్చులో పడి డబ్బులు పోగొట్టుకోవద్దు. ఉన్న ఉద్యోగులకే జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. ఇంకా కొత్తగా నియామకాలు ఎండమావే. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న దుర్బుద్ధితో నిరుద్యోగులకు వల వేస్తున్నారు. పోలీసు స్టేషన్ల చుట్టూ తిరిగినా పోయిన డబ్బు తిరిగి రాదు. ఎదురు కేసులు పెట్టే దుస్థితి నెలకొంది. వాస్తవ పరిస్థితి గుర్తెరిగి నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ప్రజాధనం వృధా!

రాష్ట్ర రాజధానిలో ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనం వృధా తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రాజధాని విశాఖ అంటారు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటి ఉపయోగం ఉండదు. నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలనసాగిస్తున్నారు. ప్రజావేదిక కూలగొట్టారు.కనీసం ఆవ్యర్థాలను కూడా తొలగించలేదు. పాలకుల విధ్వంసాన్ని రాష్ట్ర ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## హైకోర్టు జడ్జీల ఖాళీలు భర్తీ చేయాలి

తాజాగా రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదోన్నతిపై సుప్రీంకోర్టుకు బదలీ కావడంతో రాష్ట్ర హైకోర్టులో ఖాళీగా ఉన్న జడ్జీల పోస్టులు ఏడుకు పెరిగాయి. పలు కారణాలతో ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ వివాదాస్పద నిర్ణయాలతో ప్రతి చిన్న విషయానికి సామాన్యులు సైతం కోర్టు గుమ్మం ఎక్కవలసి వస్తున్నది. దీంతో కేసుల సంఖ్య రోజురోజుకీ అనూహ్యంగా పెరిగిపోతున్నాయి.ప్రజలకుసత్వర న్యాయం చేకూరాలంటే ఖాళీగా ఉన్న జడ్జీల పోస్టులు సత్వరం భర్తీ చేయాలి.అలాగే జిల్లా సబార్డినేట్‌కోర్టుల, వివిధ ట్రిబ్యునల్ లోకాయుక్త కార్యాలయాల్లో ఖాళీలను యుద్ధ ప్రాతిపదికపై భర్తీ చేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విజయవాడ వార్త

## నేడు మంత్రి రజని'చే డయాలసిస్ సెంటర్ ప్రారంభం..

### ఎంపిడివో పివిఎస్ నాగేశ్వరరావు వెల్లడి

**ఎ కొండూరు, మే 19, ప్రభాత'వార్త' :**ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం ఎ కొండూ ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఆయుష్ భవనంలో రూ.40లక్షల వ్యయంతో నూతనంగా నెలకొల్పిన కిడ్నీ డయాలసిస్ సెంటర్‌ను శనివారం మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని ప్రారంభిస్తారు. ముందుగా ఈ డయాలసిస్ సెంటర్‌ను



ఎంపిడివో పివి ఎస్. నాగేశ్వరరావు, అధికారులతో ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ ఆయుష్ భవనాన్ని రూ.10లక్షల వ్యవయంతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కొరకు తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధి ప్రత్యేక చొరవతో పంచాయతీరాజ్ శాఖ ఎఇ సాంబశివరావు శరవేగంగా రెండు నెలలలోపు మరమత్తులు పూర్తి చేసి రూ.40లక్షల వ్యయంతో ఈ డయాలసిస్ సెంటర్‌లో 4బెడ్స్, ఆర్వో ప్లాంట్ ఇంకా కిడ్నీ రోగులకు ఇంకా ఇతర పరికరాలను నెలకొల్పి రోగులకు అందుబాటులోకి తీసుకొనిరావడం వెనుక ఎమ్మెల్యే ప్రత్యేక కృషిని మండల ప్రాంత ప్రజలు అభినందించారు. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఈ కిడ్నీ డయాలసిస్ సెంటర్ రాష్ట్రమంత్రి రజని చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు, కమీషనర్ జె.నివాస్ ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు, జెసి తిరువూరు ఆర్డీవో వైవి ప్రసన్న లక్ష్మి ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు, వైస్ ఎంపిపి'లు గుంటక శివారెడ్డి, సిద్దం పద్మ, జడ్పీపిటిసి మెంబర్ బి.గనియా ఎంపిటిసి మెంబరు ్లు, సర్పంచ్‌లు, పిఎసిఎస్ చైర్‌పర్సన్‌లు, వివిద శాఖల అధికారులు, అనధికారులు పాల్గొంటారని ఎంపిడివో నాగేశ్వరావు (తిరువూరు) తెలిపారు.

## మానవత్వాన్ని మేల్కొలిపిన ఎంపిపి దంపతులు

ఎ కొండూరు, మే 19, ప్రభాత'వార్త' :ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) దంపతులు ఒక గిరిజన లంబాడా బాధితుడి పట్ల ఉదార స్వాభావాని ్న చాటుతూ మానవతను చాటారు. రేపూడి తండాకు చెందిన బాణావతు రాజా అనే గిరిజనుడు చెట్టుపై నుండి జారిపడి వెన్నుపూస దెబ్బతినడం వల్ల నడవలేక పోతున్నాడు. మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఆసుపత్రిలో జాయిన్



అవడం కోసం డబ్బులు సరిపడక ఆర్థికంగా ఇబ్బంది పడుతుండగా విషయం తెలుసుకున్న ఎంపిపి దంపతులు నాగలక్ష్మి, చెన్నారావు (రేజా) వెంటనే స్పందించి అతని వద్దకు వెళ్లి రూ.10వేలు ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని మహోన్నత వ్యక్తిత్వాన్ని చాటుకోవడం పట్ల మండల ప్రాంత ప్రజలు ఎంపిపి దంపతుల ఉదార స్వభావాన్ని ప్రశంసించారు.

## ప్రభుత్వం ఇప్పటికే పేదలకు 31లక్షల ఇళ్ళ స్థలాలు పంపిణీ

### -రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

**మంగళగిరి, మే 19, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు సుమారు 30లక్షల ఇళ్ళ స్థలాలు పేదలకు పంపిణీచేయడం జరిగిందని రాష్ట్రప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.సీఆర్డీఏ పరిధిలోని నవులూరు,కృష్ణాయపాలెంలో జగనన్న కాలనీల్లో ఏర్పాటు చేస్తున్న లేఔట్లను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి రాజ్యసభ సభ్యులు ఆళ ్ల ఆయోధ్యరామిరెడ్డి,జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి శుక్రవారం పరిశీలిం చారు.అనంతరం కృష్ణాయ పాలెంలో ఏర్పాటవుతున్న లేఔట్ వద్ద ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ సీఆర్డీఏ పరిధిలోని నవులూరు,కృష్ణాయపాలంలో అధ్బుతంగా తయారు అవుతున్న లేఔట్లను పరిశీలించడం జరిగిందన్నారు.మొదటి దశలో 15లక్షల ఇళ్ళ నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్ మాట్లాడుతూ పేదవారు సీఆర్డీఏ పరిధిలో నివాసం ఉండేందుకు మంచి రహదారులు,అంతర్గత రోడ్లు,మౌలిక సదుపాయాలతో అందంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.జిల్లా్ల పరిషత్ చైర్‌పర ్సన్ కత్తెర హెనీ క్రిస్టినా మాట్లాడుతూ ప్రతి పేదవాడు మంచి నివాసము,ఉన్నతంగా బ్రతకాలనే ఆశయంతో సీఎం ఇక్కడ ఇళ్ళ స్థలాలు ఇస్తున్నారన్నారు.

## ఐసిఐసిఐ నూతన డెట్‌ఫండ్ జీవిత భీమా

విజయవాడ, ఏప్రియల్ 18, ప్రభాత'వార్త' :

ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ డెట్ ఫండ్‌ను విడుదల చేసింది. వినియోగదారులు ప్రస్తుత అధిక వడ్డీ రేట్లలో తమ పెట్టుబడులను లాక్‌ఇన్ చేయడానికి దీర్ఘకాలిక సంపదను నిర్మించడానికి, ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి వీలు కల్పిస్తుంది. ప్రస్తుత వడ్డీ రేటు విధానం వినియోగదారులను డెట్ పండ్‌లో పెట్టుబడి పెట్టడానికి అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది. సంస్థ ఇన్‌కమ్ హెడ్ అరుణ్ శ్రీనివాసన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ యులిప్ స్పేస్‌లో ఇటువంటి ఫండ్‌ను అందించిన దేశంలోనే మొట్టమొదటి ఇన్సూరెన్స్ సంస్థగా తాము ప్రత్యేకమైన డెట్‌ఫండ్‌ను ప్రారంభించడం సంతోషంగా వున్నామన్నారు.

## చంద్రబాబునాయుడు తక్షణమే రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి

### : మంత్రి విడదల రజని డిమాండ్

**చిలకలూరిపేట,మే19,ప్రభాతవార్త:** జగనన్న ప్రభుత్వం పంపిణీ మనసుతో ఈ రాష్ట్రంలోని పేదలందరికి ఉచితంగా ఇళ్లస్థలాలను సమాధులతో పోల్చిన చంద్రబాబు నాయుడు తక్షణమే రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని డిమాండ్‌చేశారు. చంద్రబాబునాయుడు అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ శుక్రవారం వైసిపి ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. వైసిపి కార్యాలయం నుంచి నిరసన ప్రదర్శన చేపట్టారు. నరసరావుపేట సెంటర్‌వద్దనున్న అంబేద ్కర్ విగ్రహానికి మంత్రి విడదల రజిని, పార్టీ నాయకులు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ రహదారిపై మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు, టిడిపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో అగ్రభాగాన మంత్రి విడదల రజిని ఉండి ముందుకు నడపించారు. ఈ సందర్భంగామంత్రి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం పెద్ద లక్షలమందికి పైగా మహిళలకు ఈ స్థలాలను అందచేస్తూ ప్రభుత్వం ఒక చరిత్రను సృష్టించిందని మంత్రి తెలిపారు. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న అక్కసుతో చంద్రబాబు ఆ వ్యాఖ ్యలు చేశారన్నారు. గతంలో కూడా చంద్రబాబు ఎస్‌సిలను, బిసిలను దూషించన ఇళ్లస్థలాలు పంపిణీ చేస్తున్నదని తెలిపారు. దాదాపు 31 సంఘటనలు ఉన్నాయని ఈ సందర్భంగా వివరించారు. తమ ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాల తో పేదల బ్రతుకులలో గణనీయమైన మార్పులు వస్తున్నాయిన ఈ సందర్భంగా వివరించారు. పేదల ఆత్మవిశ్వాసాన్ని పెంచేలాగ జగనన్న కార్యక్రమాలు చేస్తున్నారని మంత్రి తెలిపారు. చంద్రబాబు పేదలకు ఒక సెంటు భూమికూడా ఇవ్వలేదని, ఇప్పుడు తాము ఇస్తుంటే అనుచిత వ్యాఖ ్యలు చేస్తున్నారని విమర్శిం చారు. అమరావతిలో 50వేలమందికి పైగా నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఇస్తూ జగనన్న చరిత్ర సృష్టిసు ్తన్నారని తెలిపారు. ఇది చూసి ఓరు ్చకోలేని బాబు హేళన చేస్తున్నారని ఈ సందర్భంగా వివరించారు. రానున్న ఎన్నికలలో కూడా టిడిపికి ప్రజలు తగిన విధంగా గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పట్టణంలో నిరసన ప్రదర్శనలో పాల్గొన్న మంత్రి విడదల రజిని, వైసిపి నాయకులు, కార్యకర్తలు

## రోడ్ల విస్తరణ పనులు మరింత వేగవంతం కావాలి

**గుంటూరు నగరపాలక సంస్థ, మే 19, ప్రభాతవార్త :** నగరంలో ప్రజలకు ఇబ ్బందులు లేకుండా రోడ్ల విస్తరణ పనులు వేగంగా చేపట్టాలని పట్టణ ప్రణాళిక,ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనులు చేపట్టాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు.శుక్రవారం కమీషనర్ క్యాంప్ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక,ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలోరోడ్ల విస్తరణ పనులు ఎక్కువకాలం సాగితే ప్రజలు ఇబ్బం దులకు గురిఅవుతారని, ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేయాలన్నారు.టిడిఆర్ బాండ్లు కొన్ని ప్రాంతాల్లో ఇవ్వలేదని,వాటిని వెంటనే ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.బకాయిలు చెల్లించకుండా మీడియా సంస్థలు బోర్డుల మీద యాడ్స్ పబ్లిష్ చేసుకుంటున్నారని,వారం రోజుల్లో డిస్ప్లే ఫీజరలు రూ.1కోటి వసూళు ్ళ లక్ష్యంగా యాక్షన్ ప్లాన్ చేపట్టాలని బకాయిలు చెల్లించని బోర్డులను వెంటనే తొలగించాలని సిటి ప్లానర్‌కు స్పష్టంచేశారు.రీసర్వే వేగవంతం చేయాలని కోరు ్ట కేసుల్లో కౌంటర్లు,అఫిడవిట్లు పక్కాగా నమోదు చేయాలని,కంటెమ్ట్ ఆప్ కోర్టు కాకుండా ప్రత్యేకశ్రద్ద తీసుకోవాలని,కోర్టు కేసుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు కఠిన చర్యలు తప్పవని స్పష్ ్టంచేశారు.కేసులవారీగా ప్రతివారం సిటీ ప్లానర్ సమీక్షి చేయాలని ఆదేశించారు.సమావేశంలో సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్,డిప్యూటీ సిటి ప్లానర్ మూర్తి,కోటయ్య,ఏసిపిలు బాబురావు,అజయ్‌కుమార్, అశోక్‌కుమార్,డిఈఈ రమేష్‌బాబు,టిపిఎస్‌లు,ఏఈలు పాల్గొన్నారు.



రోడ్ల విస్తరణ పనులపై అధికారులతో సమీక్షిస్తున్న కమీషనర్ కీర్తి చేకూరి

## రేపు గుంటూరులో భారాస ఏపి రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవం

**గుంటూరు కలెక్టరేట్, మే 19, ప్రభాతవార్త :** భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగ కార్యాలయం గుంటూరు నగరంలో ఆదివారం ప్రారంభించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ తెలిపారు.ఆదివారం ఉదయం 11గంటలకు స్థానిక మంగళగిరి రోడ్డులోని ఏఎస్ కన్వెన్షన్ సెంటర్ వద్ద భారాస రాష్ట్ర నూతన కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు.ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషించేలా పార్టీ శ్రేణుల్ని సమాయత్తం చేయనున్నారు.టిడిపి,వైసీపీ,బిజేపి పార్టీలతో విసిగి వేసారిపోయిన ప్రజానీకానికి బిఆర్ఎస్ ఆశాదీపంలా మారిందన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికై బిఆర్ఎస్ అలుపెరగని పోరాటం చేస్తుందని డాక్టర్ తోట స్పష్టంచేశారు.బిఆర్ఎస్ బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు.పార్టీ 5అంతస్తుల భవనంలో తొలిరెండు అంతస్తులు కార్యకర్తల సమావేశ మందిరాలు,మూడు,నాలుగు అంతసు ్తల్లో పార్టీ నేతల క్యాబిన్లు,ఐదవ అంతస్తులో రాష్ట్ర అధ ్యక్షుని కార్యాలయం ఏర్పాటుచేశారు.రానున్న కాలంలో బిఆర్ఎస్ ప్రత్యామ్నయ రాజకీయంగా ఎదగనుందని ధీమా వ్యక్తంచేశారు.పార్టీ రాష్ట్ర కార్యాలయ ప్రారంభోత్సవానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ శ్రేణులు,ప్రజానీకం పెద్దఎత్తున హాజరవ్వాలని పిలుపునిచ్చారు.



## పేద ప్రజలకు రాజధానిలో స్థానమివ్వరా ?

### - ఎవరు అడ్డం వచ్చినా పేదలకు పట్టాలిస్తాం - మాట ఇచ్చి మోసం చేసిన దళితుల ద్రోహి చంద్రబాబు

సత్తెనపల్లి, మే 19 ప్రభాతవార్త : వంద మంది చంద్రబాబులు, వెయ్యి మంది పవన్‌కళ్యాణ్‌లు అడ్డుపడినా రాజధానిలో పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇచ్చి తీరుతామని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని ఓ ప్రైవేట్ రెసిడెన్సీలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైకోర్టు, సుప్రీం కోర్టులు పేద ప్రజలకు అనుకూలంగా తీర్పు ఇవ్వటంతో చంద్రబాబునాయుడుకి కడుపు మండుతోందన్నారు. ఆ కడుపు మంటతోనే సెంటు స్థలం శవాన్ని పూడ్చేందుకు సరిపోతుందని వ్యాఖ్యలు చేసారని విమర్శించారు. పేద ప్రజలకు రాజధానిలో స్థానం ఇవ్వరా ? 33 వేల ఎకరాలు ఇచ్చిన రైతుల్లో 10 మంది చేత కోర్టులో కేసులు వేయించింది చంద్రబాబూ నువ్వు కాదా ? అని నిప్పులు చెరిగారు. పేదల హృదయాలలో వైకాపా పార్టీ గూడు కట్టుకొనేందుకు నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉంటుందన్నారు. మూడు రాజధానుల సిద్ధాంతానికి కట్టుబడే ఉన్నామని, మూడు ప్రాంతాల అభివృద్ధే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పవన్‌కళ్యాణ్ కూలి నెంబర్ వన్ అని, చంద్రబాబునాయుడు సిగ్నల్ ఇస్తేనే వారాహి బయటకు వస్తుందా అని ప్రశ్నించారు. చంద్రబాబు దళితుల ద్రోహి అని, సత్తెనపల్లి నియోజకవర్గంలోని కంటెపూడి గ్రామంలో గత నెలలో ఆయన పర్యటనలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాగలక్ష్మి కి రూ. లక్ష నగదు, ట్రై సైకిల్ ఇస్తానని, పేద విద్యార్థిని లావణ్యను పూర్తిస్థాయిలో చదివిస్తానని మాట ఇచ్చి, విస్మరించి మోసం చేశాడని దుయ్యబట్టారు. సాయం చేయడానికి మంగళగిరిలో మీ పార్టీ కార్యాలయానికి రావాలని, కందువా ్ ్ ్ ్ ్ ్ ్ ్ ్ ని ఎందుకు పట్టు పట్టారని విమర్శించారు. సాయంలో రాజకీయమెందుకని, చంద్రబాబు దళితుల ద్రోహి అని నిప్పులు చెరిగారు. నన్ను తిట్టిన వారికే సత్తెనపల్లిలో డబ్బులు ఇస్తున్నారని చురకలంటించారు. నారా లోకేష్‌ను ఓడించేందుకే పట్టాలివ్వడం లేదని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమమని పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. రాబోయే ఎన్నికలు పేదలకు పెత్తందారులకు మధ్య జరిగే సంగ్రామమన్నారు. సమావేశంలో పట్టణ, రూరల్ మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

## అభివృద్ధి పధంలో అంబేడ్కర్ చైర్

### -ఈజిప్ట్ యూనివర్సిటీ,అంతర్జాతయ మానవహక్కుల సంస్థలతో రెండు అవగాహన ఒప్పందాలు -పరస్పర బోధన,పరిశోధనా రంగాల్లో సహకారం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే 19, ప్రభాతవార్త : యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేడ్కర్ చైర్ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది.దీనికి ప్రధాన కారణం వివిధ అంతర్జాతయ సంస్థలు,యూనివర్సిటీలతో కలసి పనిచేయాలనే అవగాహనకు రావడమే.అందులో భాగంగా రెండు ప్రధాన ఎంఒయు లపై నిర్ణయం తీసుకొని కార్యరూపం దాల్చారు.అందులో ఒకటి ఈజిప్టు దేశంలోని కైరోలో ఉన్న హెల్వాక్ యూనివర్సిటీతో చేసుకున ్న ఎంఒయులో భాగంగా రెండు యూనివరి ్సటీల మధ్య బోధన,పరిశోధన విద్యా విషయక అంశాలు,సాంస ్కృతిక వృద్ధి, పరిశోధన ప్రాజెక్టులు పరస్పర అవగాహనతో చేయడం ప్రధాన లక్ష్యం,దీంతో యూనివర్సిటీల మధ్య రీసెర్చ్ అభివృద్ధి చెంది రెండు యూనివర్సిటీలు ప్రగతిపథంలో ముందుకు వెళ్తాయి.రెండు వర్సిటీలు పరస్పరం సదస్సులు,కాన్ఫరెన్స్‌లు,ఎగ్జిబిషన్లు వర్ ్క్‌షాపులు,సింపోజియంలు, తక్కువ నిడివి గల కోర్సులు నిర్వహించడం జరుగుతుంది.పిజీ,పిహెచ్‌డి స్థాయి వారికి సంయుక్తంగా పరిశోధన పర్యవేక్షణ చేసుకునే అవకాశం వస్తుంది.ఈ మేరకు హెల్వాన్ యూనివరి ్సటీ ప్రొఫెసర్ ఇమాన్ గాబర్ మొహమ్మద్ నుంచి వచ్చిన ఎంఒయు పత్రంపై వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర అంగీకారం తెలిపారు.రెండోది న్యూఢిల్లీలోని ఇంటర్నేషనల్ హ్యూమ్ రైట అబ్జర్వేటరీ,ఈ సంస్థకూడా అంబేడ్కర్ చైర్‌తో ఎంఒయు చేసుకొంది.సంస్థ చైర్‌పర్సన్,ఫౌండర్ ట్రస్టీగా ఉన్న డాక్టర్ జుపాక మాధవి ఆసక్తిని కనబరుస్తూ వర్సిటీకి ప్రతిపాదనలు పంపింది.వరి ్సటీతో చేసుకున్న ఎంఒయు లో భాగంగా రెండు విభాగాలు సంయుక్తంగా సామాజిక ఆర్థిక సంక్షేమం, ఆరోగ్యం, పరిశుభ్రత,కమ్యూనిటి డెవలప్‌మెంట్, సమ్మిళిత అభివృద్ధి మార్గాలు,పేదరిక నిర్మూలన, పర్యావరణం,మహిళా సాధికారిత, మహిళలపై హింసాత్మక ఘట్టాలు,నైపుణ్యాల వృద్ధి వంటి అంశాలపై కలసి పనిచేయను న్నాయి.ఐహెచ్ఆర్ఓ సంస్థ అంతర్జాతీయ పేరొందిన యూనివరి ్సటీలతో ఎంఒయు చేసుకొని కలసి పనిచేసు ్తంటుంది.ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అంబేడ్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్ ను,అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.అబ్రహాం లింకన్‌లను అభినందించారు.విభాగం అభివృద్ధిలో ఎంఒయుల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు.విశ్వవిద్యాలయానికి త్వరలో రానున్న నాక్ బృంద పరిశీలన సమయంలో ఇలాంటి ఎంఒయులు బలోపేతాన్ని ఇస్తాయని అన్నారు.విభాగం అభివృద్ధికి నిరంతరం కృషిచేసి వర్సిటీ అభ్యున్నతిలో భాగస్వాములుగా నిలవాలని సూచించారు.



ఎంఒయు పత్రాలతో విసి ప్రొఫెసర్ రాజశేఖర్,ప్రొఫెసర్ అశోక్‌కుమార్,డాక్టర్ అబ్రహాం లింకన్

## సమాజక్షేమంకోసం జర్నలిస్టుల కృషిచేయాలి

### - ఐపిఆర్ కమీషనర్ విజయకుమార్ రెడ్డి
### - ఏఎన్‌యు జర్నలిజం పూర్వ విద్యార్థుల సమావేశం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే19, ప్రభాతవార్త:** విలువలతో కూడిన జర్నలిజం కోసం నేటితరం జర్నలిస్టులు కృషిచేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ (ఐ అండ్ పి.ఆర్) కమీషనర్ విజయ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో 2003 నుంచి 2023 వరకు జర్నలిజం కోర్సు పూర్తిచేసిన (పూర్వ విద్యార్థుల) విద్యార్థులతో ప్రత్యేక సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన విజయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిజంలో ప్రవేశించిన తరువాత ఇక వెనక్కి వెళ్ళలేరని అన్నారు. ఇందులో కష్టం ఉన్నా, నష్టం ఉన్నా వృత్తిని వదిలివెళ్ళేందుకు ఇష్టపడరని పేర్కొన్నారు. లాభాపేక్ష లేకుండా సమాజానికి మేలు చేయాలనే తపనతో జర్నలిస్టులు ఉంటారని పేర్కొన్నారు. అయితే విలువలతో సంబందంలేకుండా కొంతమంది సమాజాన్ని తప్పుదోవ పట్టించేలా కొన్ని ప్రచురణలు చేస్తుంటారని ఉదాహరణలతో వివరించారు. 20ఏళ్ళ క్రితం నుంచి ఇప్పటి వరకు జర్నలిజం చదివిన విద్యార్థులు ఒకేచోట సమావేశమవడం అభినందనీయం అన్నారు. వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ నాగార్జున యూనివర్సిటీలో ఏ కార్యక్రమం నిర్వహించిన జర్నలిజం విభాగం విద్యార్థుల భాగస్వామ్యం ఉంటుందన్నారు. జర్నలిజం వృత్తి ఒక సవాలుతో కూడుకున్నదని, అందులో విలువలు పాటిస్తే మెరుగైన సమాజం ఆవిష్కృతమౌతుందని సూచించారు. రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణిలు మాట్లాడుతూ జర్నలిజం వృత్తిని చాలామంది పవిత్రంగా భావిస్తారన్నారు. జర్నలిజంలో నైపుణ్యాలు, ఆలోచనాధోరణి, విలువలు ముఖ్యమని పేర్కొన్నారు. ఈసమావేశానికి విభాగాధిపతి డా॥జి.అనిత అధ్యక్షత వహించారు. అధ్యాపకులు డా॥ జ్యోతిర్మయి, డా॥మధుబాబు, డా॥మాణిక్యరావు, పరిశోధకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమావేశంలో పాల్గొన్న ఐపిఆర్ కమీషనర్ విజయ్‌కుమార్ రెడ్డి, ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ తదితరులు

## రుగ్మతల అదుపుకు చిరుధాన్యాల దోహదం

### -వీసి రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే19, ప్రభాతవార్త:** ప్రతీ ఒక్కరు విధిగా చిరుధాన్యాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక రుగ్మతలు అదుపులో ఉంటాయని వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని ఫుడ్ సైన్స్ న్యూటీషన్ - డైటెటిక్స్ విభాగం ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. పోషణ మరియు జీవన విధానాలను పెంపొందించుటకు ప్రేరేపించు చర్య అనే అంశంపై ఈ ప్రదర్శన నిర్వహించారు. వికాస్ భవన్‌లో ఏర్పాటుచేసిన ఈ ప్రదర్శనను వీసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలపై మక్కువ కలిగేలా ఇటువంటి ప్రదర్శనలు నిర్వహించడం అభినందనీయం అని విభాగాధిపతి డా॥కె.వి.శాంతిశ్రీని, విభాగం అధ్యాపకులను అభినందించారు. రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి మాట్లాడుతూ చిరుధాన్యల్లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ ఆరోగ్యకర ప్రయోజనాలు చిరుధాన్యాలత కలుగుతాయన్నారు. విభాగాధిపతి శాంతిశ్రీ మాట్లాడుతూ చిరుధాన్యాలలో ప్రొటీన్, ఫైబర్, ఖనిజలవణాలు అధికంగా ఉంటాయన్నారు. వీటిని తీసుకోవడం వల్ల స్థూలకాయం రాదని అన్నారు. షుగర్ వ్యాధిగ్రస్తులకు, హృద్రోగులకు ఇది మంది ఆహారమని అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డా॥మంజుల, డా॥జలజకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో చిరుధాన్యాల ప్రయోజనాలను తెలుపుతూ విద్యార్థులు ఏర్పాటుచేసిన పోస్టర్‌లు, చార్ట్‌లు ఆహుతులను ఆకట్టుకున్నారు.

# వేసవి చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ



**తెనాలి, మే 19, ప్రభాత వార్త :** శివలింగేశ్వరస్వామి భక్త బృంద సేవా సమితి నిర్వహణలో వేసవి చలివేంద్రం ఏర్పాటు చేసి దాతల సహకారంతో మజ్జిగ పంపిణీను చేయడం పట్ల పలువురు ఆందనం వ్యక్తం చేశారు. స్థానిక వైష్ణవి జూనియర్ కళాశాల అధినేత పాటిబండ్ల శ్రీనివాసరావు సహకారంతో శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవా సమితి తెనాలి అధ్యక్షులు కుర్రా శ్రీను పర్యవేక్షణలో శుక్రవారం పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్, మునిపల్లె వంశీ తదితరులు మజ్జిగ పంపిణీ సేవలను ప్రశంశించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కుర్రా శ్రీను పర్యవేక్షణలో సామాజిక సేవా కార్యక్రమాలకు ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించి తమ వంతుగా సహకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మీరావలి, ఎన్.ఆర్.కె.శర్మ, బంగారు పోతురాజు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పౌరాణిక కళాకారుడు పులివర్తి శ్రీనివాసరావుకు ఎన్టీఆర్ పురస్కారం



**తెనాలి, మే 19, ప్రభాత వార్త :** శక పురుషుడు శత జయంతి మహోత్సవాల్లో భాగంగా సంవత్సర కాలం పాటు స్థానిక పెమ్మసాని థియేటర్‌లో ప్రతి రోజు ఒక ఎన్టీఆర్ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించడమే కాక స్థానిక కళాకారులను గుర్తించి వారి కళాసేవకు ఎన్టీఆర్ పురస్కారాన్ని అందించే సంస్కృతికి తెరతీసిన నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టీఆర్ నటించిన విశ్వరూపం చిత్రాన్ని ప్రదర్శించారు. అనంతరం శతజయంతి సత్కారాల పండుగలో భాగంగా ప్రముఖ పౌరాణిక, నాటక కళాకారుడు పులివర్తి శ్రీనివాసరావును ఎన్టీఆర్ పురస్కారంతో సత్కరించారు. సత్కార కార్యక్రమాన్ని తెలుగుదేశం నాయకులు, మాజీ కౌన్సిలర్ గుమ్మడి రమేష్, కొచ్చెర్ల వెంకట్రావు, మునిపల్లె దుర్గాప్రసాద్, కొడాలి సుబ్రమణ్యం, పందిటి ప్రసాద్, ఉప్పాల శ్రీనివాసరావులు సత్కార కార్యక్రమం నిర్వహించగా పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఈదర శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జగన్, ఎం.రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, గుమ్మడి ప్రసాద్, ముళ్ళపూడి వెంకట్, నల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడి సమస్య తెలిసిన సేవాభిలాషి వీరవల్లి ఆదినారాయణ

## మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి



**తెనాలి,మే 19, ప్రభాత వార్త :** సామాన్యుడిగా జీవితాన్ని ప్రారంభించి అంచలంచలుగా ఎదుగుతూ సామాన్యుల సమస్యల పట్ల అవగాహనతో సేవా కార్యక్రమాల పట్ల మొగ్గుచూపిన సేవాభిలాషి వీరవల్లి ఆదినారాయణ తెలుగుదేశం పార్టీ క్రియాశీలక విధానాల పట్ల ఆసక్తిని పెంచుకుని ఎన్టీఆర్‌కు వీరాభిమానిగా తమ జీవిత కాలం పార్టీకి పునరంకితమై పని చేశారని మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి నివాళి అర్పించారు. మండలంలోని అంగలకుదురు గ్రామంలో శుక్రవారం జరిగిన వీరవల్లి ఆదినారాయణ సంస్మరణ కార్యక్రమంలో రాజకుమారి పాల్గొని ఆదినారాయణ సేవాతత్పరతను కొనియాడుతూ నివాళి అర్పించారు. ఆదినారాయణ కుమారులు తెలుగుదేశం పార్టీ నాయకులు వీరవల్లి మురళి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నన్నపనేని కుటుంబరావు, శాఖమూరి నారాయణ ప్రసాద్, తెలుగు యువత నాయకులు రావిసూర్యకిరణ్‌తేజ, పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, అంగలకుదురు పంచాయితీ సర్పంచ్ ఊసరపు రాజ్యలక్ష్మీ, ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, బొద్దులూరి వేణు, ఈదర శ్రీనివాసరావు, ఈదర వెంకట పూర్ణచంద్, మాజీ ఎంపిపి కేసన కోటేశ్వరరావు, రాష్ట్ర బిసి సంఘ నాయకులు కేసన శంకరరావు, గుమ్మడి రమేష్, కొల్లూరు శ్రీధర్, గొల్లపూడి సాయిగిరి, షేక్ సలామ్, ముప్పవరపు సాంబశివరావు, కనగాల పిచ్చియ్య, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నాయకుల ఆధ్వర్యంలో చంద్రబాబు దిష్టిబొమ్మ దగ్ధం




**తెనాలి,మే 19, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో ఉన్న అనేక మంది పేదలకు ఇళ్ళ స్థలాలు పంపిణీ చేసే విషయంలో అనేక వివాదాల నడుమ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు 50వేల మందికి రాజధాని ప్రాంతంలో ఇళ్ళ పట్టాలు ఇవ్వడానికి నిర్ణయం పట్ల మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సెంటూ భూమిని శవాన్ని పూడ్చడానికి కూడా చాలదని ఎద్దేవ చేయడాన్ని నిరశిస్తూ శుక్రవారం గాంధీచౌక్‌లో వైసిపి నాయకులు చంద్రబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. చంద్రబాబు అప్రజాస్వామికంగా, అహంకార పూరితంగా, బడుగు, బలహీన, గిరిజన , దళిత మైనార్టీ వర్గాల పట్ల వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ దళిత ద్రోహి చంద్రబాబు అంటూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షులు దేసు శ్రీనివాసరావు, కఠారి హరీష్, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# సిఎం చిత్రపటాలను తగలపెట్టిన టిడిపి శ్రేణులు



**తెనాలి,మే 19, ప్రభాత వార్త :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడాన్ని ఎక్కడా వ్యతిరేకించలేదని రాజధాని ప్రాంతంలో రైతులు రాజధాని అభివృద్ధికి భూములిచ్చారని, అధికారంలో ఉన్న ప్రభుత్వం రాజధాని నిర్మాణాన్ని తాత్సారం చేస్తూ ఉద్దేశ్యపూర్వకంగానే రాజధానిని మరో వైపుకు మళ్ళించే ప్రయత్నంలో భాగంగానే పేదలకు ఇళ్ళ స్థలాలు అంటూ రాజధాని భూములను కేటాయించడం పట్ల రైతుల పక్షాన మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి, తమ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు దిష్టిబొమ్మ దగ్ధాన్ని నిరశిస్తూ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు శివాజీచౌక్‌లో, బోసురోడ్డులోని ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్‌లో ముఖ్యమంత్రి చిత్రపటాలను దగ్ధదం చేశారు. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని నిలుపుదల చేసే ప్రయత్నం చేయగా టిడిపి శ్రేణులు ఒక్కింత ఆగ్రహిస్తూ వాస్తవ పరిస్థితులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఖుద్దూస్, జెట్టి రేణుక, రావిసూర్యకిరణ్‌తేజ, తాడిబోయిన హరిప్రసాద్, శాఖమూరి చిన్నా, మల్లవరపు విజయ్, కొల్లూరు, గుమ్మడి ప్రసాద్, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మానవహారంగా ఏర్పడి ముఖ్యమంత్రి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ఆస్ట్రేలియా సంచికలో హకీంజాని వ్యాసాలు



**తెనాలి,మే 19, ప్రభాత వార్త :** శకపురుషుడు ఎన్టీఆర్ శత జయంతిని పుస్కరించుకుని కాండ్రు శ్రీనివాసరావు సంపాద కత్వంలో ఆస్ట్రేలియా ప్రధాన నగరం సిడ్నీ నుండి వెలువడుతున్న అంతర్జాతీయ తెలుగు సాంస్కృతిక మాస పత్రిక వీధి అరువు మే నెల సంచికను ఎన్టీఆర్ ప్రత్యేక సంచికగా వెలువరించారు. ఇందులో పట్టణానికి చెందిన ప్రముఖ బాలసాహితీ వేత్త ఫ్రీలాన్స్ జర్నలిస్టు షేక్ అబ్దుల్ హకీంజాని ఎన్టీఆర్ జీవిత విశేషాలను తెలియజేస్తూ వ్రాసిన దైవం మానుషరూపేణ, ఎన్టీఆర్ సతీమణి బసవతారకం జీవిత విశేషాల వ్యాసం నీతోడు నీనై ఎన్టీఆర్ సోదరుడు త్రివిక్రమరావు జీవిత విశేషాలను తెలియజేస్తూ వ్రాసిన అనుజుడైన లక్ష్మణుడు, రఘురాముని వెంట ఇత్యాది మూడు వ్యాసాలను ఆస్ట్రేలియా సంచికలో ప్రచురించడం పట్ల పలువురు సాహితీ అభిమానులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ హకీంజానికి అభినందనలు తెలిపారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# మురుగునీటి కాలువల అభివృద్ధి పనులుత్వరితగతిన పూర్తి చేయాలి



**బాపట్ల.మే19,ప్రభాతవార్త :** జిల్లాలో సాగునీటి,మురుగునీటి కాలువల అభివృద్ధి పనులు జూన్ 10లోగా పూర్తి చేయడానికి అధికారులు ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు.స్థానిక కలెక్టర్ కార్యలయంలోని స్పందన సమావేశపు మందిరంలో శుక్రవారం జిల్లాస్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సాగుకు నీరు విడుదల చేసే సమయంలో కాలువల పనులు పూర్తి చేయడానికి పక్కా ప్రణాళికలతో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.జిల్లాలో అకాల వర్షాల వలన దెబ్బతిన్న పంటల నమోదు పూర్తి చేసి ప్రభుత్వానికి నివేధికను పంపాలన్నారు. జిల్లాలో ఈకేవైసి 16శాతం పెడ్డింగ్ ఉందని వెంటనే నూరుశాతం పూర్తి చేయాని అదేశించారు. జిల్లాలో నాబార్డు బ్యాంకు ద్వారా అందించే వ్యవసాయ రుణాలనువినియోగించుకోవాలన్నారు.అనంతరం రైతులకుభూసారానికి ఉపయోగించే నవధాన్యాలను ఆయన పంపిణి చేశారు.మత్యశాఖకు సంబందించిన మోబైల్ అక్వా ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ దశరథ మహారాజు,జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్,వ్యవసాయశాఖ జెడి అబ్దుల్ సత్తార్,పశుసంవర్ధకశాఖ జెడి హనుమంతరావు,మత్స్య శాఖ జెడి సురేష్,ఉద్యానవనశాఖ ఎడి జనమ్మ,రైతులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ.పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలి




**బాపట్లరూరల్,మే19,ప్రభాతవార్త :** గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని సిపిఎం కార్యదర్శి మేకల ప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం ఎఐకెఎంఎస్ ,పివోడబ్ల్యూ అధ్వర్యంలో సమావేశాన్నినిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ని గ్రామీణ ప్రాంతాల్లో 20వేల కుటుంబాలకు తాగునీరు అందటంలేదన్నారు. అధికారులు తక్షణమే శు భ్రమైన తాగునీటిని ప్రజలకు అందించాలన్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా బాపట్ల నియోజకవర్గానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు,రాష్ట్ర ప్రభుత్వ నిధులు తాగునీటి పరిష్కారానికి వినియోగించాలన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి కేటాయించాల్సిన నిధులను ఇతర రంగాలకు తరలిస్తున్నారన్నారు. ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించపో తే శాసన సభ్యులు ఇంటిని చుట్టుముడతామన్నారు. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాది,బిసి నాయకులు బాస్కర్‌గౌడ్,బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు,ఎఐకెఎంఎస్ కార్యవర్గ సభ్యులు ఎంపి రంజాన్,కార్యదర్శి రావులమ్మ,డివిజన్ అధ్యక్షులు లాజర్,జనసేన నాయకులు గొగిన ఆధిశేషు,పివోడబూ ్య ఎన్ లక్షి ్మ,బడుగు ,బలహీన వర్గాల జాతీయఅ ధ్యక్షులు ఉప్పాల మురళీ,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ ఉద్యోగుల మిస్సింగ్ క్రెడిట్స్ వారి ఖాతాల్లోకి జమచేయాలి



**బాపట్లరూరల్,మే19,ప్రభాతవార్త :** సిపిఎస్ ఉద్యోగుల మిస్సింగ్ క్రెడిట్స్ వారి ఖాతాల్లోకి జమచేయాలని సిపిఎస్ ఉద్యోగుల సంఘం రా ష్ట్ర కోశాధికారి గుర్రం మురళీమోహన్ అన్నారు. స్థానిక జిల్లా ఖజానా లెక్కల కార్యాలయంలో జిల్లా అధికారి కామేశ్వరికి శుక్రవారం వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ,వార్డు సిపిఎయస్ ఉద్యోగుల మిస్సింగ్ క్రెడిట్స్ వారి ఖాతాల్లోకి జమకాలేదన్నారు. ఈ విషయం స్ప ందించిన జిల్లా అధికారి కామేశ్వరి మాట్లాడుతూ త్వరలో వారి వారి ఖాతాల్లోకి మిస్సింగ్ క్రెడిట్స్ జమచేయడం జరుగుతుందన్నారు. జిల్లా పరిదిలో ఉన్న సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు,గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులు వారి వ్యక్తిగత సిపిఎస్ ప్రాన్ ఖాతాకు సెల్ నెంబర్,మెయిల్ అడ్రస్,నామినీలు జతకాబడిన వారు ఎస్-2 ఫార్మ్ ద్వారా డిడిఓ సంతక ం చేయించి సంబందిత ట్రెజరీలో నమోదు చేయించుకోవాలని తెలిపారు.

# పొన్నూరు బ్లడ్ వేల్ఫేర్ అసోసియేషన్ అవార్డు



**పొన్నూరు,మే 19,ప్రభాతవార్త:** వివిధ రకాల సేవా కార్యక్రమాలతో ముందుకు దూసుకెళ్తున్న మన పొన్నూరు బ్లడ్ వేల్ఫేర్ అసోసియేషన్ సంస్థకు ఉత్తమ సేవా రత్న అవార్డు దక్కింది. ఆపద్భాంధవ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం కావలి పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్, గుడివాడ పవన్‌లకు ఉత్తమ సేవా రత్న అవార్డును అందజేశారు. ఆపద్భాంధవ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు ఎం.మదు సూధనరావు మాట్లాడుతూ పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎంతో మంది రక్తదాన్ని చేసి మంచి సేవా సంస్థగా నిలిచిందన్నారు. పొన్నూరు బ్లడ్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ అసోసియేషన్ నడుస్తుందంటే ఎంతో మంది యువకులు మందుకు వచ్చి రక్తదానం చేయడం వల్లేనన్నారు. అసోసియేషన్‌లో ఉన్న సభ్యులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉన్నారని, అందుకే ఎవరికి ఎక్కడ బ్లెడ్ అవసరమైనా ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ఈ రోజు ఈ అవార్డు వచ్చిందంటే తన గొప్పతనమేమి కాదని, సంస్థకు సహకరిస్తున్న యువకులు, దాతల గొప్పతనమేనన్నారు. ఈ అవార్డు వారికే అంకితమన్నారు.

# వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం



**పొన్నూరు,మే 19,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నూతనంగా తెచ్చిన వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని మండల పరిషత్ అధ్యక్షురాలు భవనం పద్మలీల అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి, మునిపల్లె, వెల్లలూరు, బ్రాహ్మణకోడూరు గ్రామాల్లో జరిగిన వాలంటీర్లకు అభినందన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అదజేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలన్ని నేరుగా అర్హులకు అందుతున్నాయన్నారు.మరీ ముఖ్యంగా కోవిడ్-19 నేపథ్యంలో వాలంటీర్ల సేవలు ప్రశంసనీయ మన్నారు. మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన వాలంటీర్ వ్యవస్థను దేశంలో పలు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొన్నాయన్నారు. అక్కడ కూడా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారంటే ఈ వ్యవస్థ సేవలు ఎలాంటివో అర్థమవుతుందన్నారు. వాలంటీర్లు కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి మంచి సేవలు అందించి మీరు మంచి పేరు పొందడంతోపాటు ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేవిధంగా చూడాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనపరచిన వాలంటీర్లను శాలువా, మెమొంటో, ప్రశంసాపత్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, ఈఓపిఆర్డీ పూషడపు శివ సుబ్రహ్మణ్యం, వ్యవసాయ సలహా మండలి మండలాధ్యక్షుడు లంకపోతు పిచ్చిరెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించండి

## - ఇంటింటికి కార్యక్రమంలో ఉపాధ్యాయులు



**పొన్నూరు,మే 19,ప్రభాతవార్త:** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్ ్పించి నాణ్యమైన విద్యను పొందాలని ప్రధానోపాధ్యాయుడు కె.లాజర్‌బాబు కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కూడా ప్రతి ఇంటికి తిరుగుతూ మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాఠశాలల రూపురేఖలు మార్చి, అందులో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నారని, ఈ నేపథ్యంలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం తదితర అవకాశాలు ఉన్నాయన్నారు. పదోతరగతిలో మంచి మార్కులు తెచ్చుకొంటే ప్రభుత్వ ట్రిపుల్ ఐటీ కళాశాలల్లో ప్రవేశానికి అవకాశం ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మన్నవ వెంకట గౌతమ్, వెలగపూడి మురళి, సిహెచ్ నాగశ్రీను, జి.రాజేష్‌బాబు, షేక్ మౌలాలి తదితరులున్నారు.

# సెంటు స్థలంతో పేదలను ముంచుతున్న సిఎం

## - టిడిపి మండలపార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు



**పొన్నూరు,మే 19,ప్రభాతవార్త:** పేదలకు సెంటు స్థలం అని చెప్తూ లక్షలాది మంది పేదలను నట్టేట ముంచుతూ సీఎం జగన్మోహనరెడ్డి మోసం చేస్తున్నారని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు అన్నారు. పేదలకు కనీసం మూడు సెంట్లు స్థలం ఇవ్వాలన్న టిడిపి విధానమన్నారు. సీఎం జగన్‌కు మాత్రం వందలాది ఎకరాల్లో ప్యాలెస్‌లు కావాలి కానీ పేదలకు మాత్రం మూడు సెంట్లు స్థలం కూడా ఇవ్వలేరా? అని ప్రశ్నించారు. సెంటు స్థలంలో ఇల్లు ఎలా నిర్మించుకొంటారన్నారు.అంతేకాకుండా హక్కులు లేని సెంటు స్థలాలను ఇచ్చి పేదలను నిట్ట నిలువునా మోసం చేస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మూడు సెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేయడం, ప్రశ్నించడం వంటివి చేస్తుంటే వైకాపా శ్రేణులు చంద్రబాబునాయుడి దిష్టిబొమ్మలు తగులపెట్టడం వంటి కార్యక్రమాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పఠాన్ అహ్మద్‌ఖాన్, బొర్రు రామారావు, బండారు వంశీ, మొవ్వా వెంకటకృష్ణ, ఆరె వరప్రసాద్, మాజీ ఎంపిటిసి వేణు తదితరులున్నారు.

# బాధితులకు వైకాపా అండ

## - వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు



**పొన్నూరు,మే 19,ప్రభాతవార్త:** బాధితులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని జడవల్లి గ్రామానికి చెందిన గూడూరి సురేష్‌బాబు పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా అగ్నికి ఆహుతైంది. విషయం తెలుసుకొన్న వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్, మరికొంత మంది వైకాపా నాయకులు సంఘటనా స్థలానికి వెళ్ళి ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలుసుకొన్నారు. బాధితుడికి అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు. ప్రమాద బాధితుడికి రూ.15వేలు ఆర్థిక సహాయం చేశారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దండమూడి సర ్పంచి భవనం వంశీరెడ్డి, రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహ్మద్(మాము)జడవల్లి గ్రామ నాయకుడు పిల్లి మాణిక్యరావు పాల్గొన్నారు.

# పంటలకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత జగన్‌దే

## - సొసైటీ ఛైర్మన్ కోటా శ్రీనివాసరావు



**పొన్నూరు,మే 19,ప్రభాతవార్త:** అన్ని వ్యవసాయ పంటలకు ముందుగానే గిట్టుబాటు ధరలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందని మునిసిపల్ వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్ కోట శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని మునిపల్లె సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కోట శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి రైతును లక్షాధికారిని చేయడమే ధ్యేయంగా సీఎం జగన్ పనిచేస్తున్నారన్నారు. రైతుల ప్రయోజనార్థం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి ఎరువులు, విత్తనాలు, వ్యవసాయాంత్రీకరణ పనిముట్లను నాణ్యతతోపాటు రాయితీతో అందిస్తున్న ఘనత జగన్‌దేనన్నారు. గత ప్రభుత్వాలు వ్యవసాయం దండగ అంటే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యవసాయం పండుగ అని నిరూపించే విధంగా పాలన చేస్తున్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా పంట నమోదు చేయించుకొన్న ప్రతి రైతు ఉత్పత్తులను విక్రయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కూచిపూడి స్వరూపరాణి, ఎంపిటిసి వేల్పూరి వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ధనికుల పక్షపాతి చంద్రబాబు

## - వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల

**పొన్నూరు,మే 19,ప్రభాతవార్త:** పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అయితే, ధనికుల పక్షపాతి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్ర పేద ప్రజల పట్ల చంద్రబాబునాయుడు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఐలాండ్ సెంటర్‌లో చంద్రబాబునాయుడు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆకుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజధాని అమరావతిలో పేదలకు సీఎం జగన్ ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తుంటే ఓర్చుకోలేని చంద్రబాబునాయుడు అడ్డుకునేందుకు వివిధ రకాలుగా ప్రయత్నం చేస్తున్నారన్నారు. అమరావతి ప్రాంతంలో పేదలు నివసించడానికి అర్హత లేదంటారా? అని ప్రనశ్నించారు. పేదలకు ఇంటి నివేశన స్థలం సీఎం జగన్ ఇచ్చేందుకు నిర్ణయం తీసుకొంటే చంద్రబాబునాయుడుకు కుళ్ళుపుట్టి పేదలకు పంపిణీ చేస్తున్న ఇళ్ళ స్థలాలపై సెంటు భూమి శవాన్ని పూడ్చి పెట్టడానికి కూడా సరిపోదని చంద్రబాబునాయుడు హేళనగా మాట్లాడడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఏనాడైనా టిడిపి హయాంలో సెంటు భూమి అన్నా ఇచ్చారా? అని ప్రశ్నించారు. పేదలకు ఇళ్ళ స్థలం ఇవ్వాలన్న ఆలోచన టిడిపి చేయకపోవడం హేయమైన చర్య అన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు చంద్రబాబునాయుడు డౌన్ డౌన్...ధనికుల పార్టీ టిడిపి డౌన్ డౌన్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం చంద్రబాబునాయుడు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి నారాయణరావు, వట్టిప్రోలు రంగారావు, గూడవల్లి గంగాధరరావు, మండ్రు అనిత, యందేటి వెంకటస్బుయ్య, మూకిరి అనీలకుమారి, షేక్ మహ్మద్(మాము), ఇక్కుర్తి మల్లికార్జునరావు, కాలింత రమేష్, దేవరకొండ గోపి, తదితరులు పాల్గొన్నారు.



## వాలంటీర్లకు సేవా పురస్కార ప్రధానం



**పెదకూరపాడు, మే 19 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్ల సేవలను గుర్తించి సేవా రత్న, సేవా వజ్రా బహుమతులను అందించనుంది. ఏడాదికి ఒకసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. వాలంటీర్లకు సేవా రత్న, సేవా వజ్రా పురస్కారాలను అందజేయనున్నారు. ఎంపికైన ప్రతి వాలంటీర్‌కు సేవా రత్నాకి రూ.20 వేలు, సేవా వజ్రాకి రూ.30 వేలు అందించనున్నట్లు ఎంపిడిఓ నరసింహారావు తెలియజేశారు.

## ఉపాధి కూలీలకు సూచనలు

**పెదకూరపాడు, మే 19 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని లగడపాడు గ్రామంలో ఉపాధి కూలీలకు ఫీల్డ్ అసిస్టెంట్ రామస్వామి పలు సూచనలు చేశారు. శుక్రవారం ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఉపాధి కూలీలకు తెలియజేశారు. కుటుంబంలో డబల్ ఎంట్రీ జాబ్‌కార్డులు ఉంటే వెంటనే ఏపివోను కలవాలన్నారు. బ్యాంక్ ఎకౌంట్‌కు ఆధార్ లింక్ చేయించుకోవాలన్నారు. ఉదయం 6 గంటలకే ఉపాధి పనులకు హాజరు కావాలని కోరారు. కొలతల ప్రకారం పనులు చేస్తే వేతనాలు ఖచ్చితంగా అందుతాయని రామస్వామి తెలియజేశారు.

## రైతు భరోసా కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**మాచర్ల, మే 19 ప్రభాతవార్త:** రైతు భరోసా కేంద్రం సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి అన్నారు. వెల్దుర్తి మండలం పట్లవీడులోని రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. రానున్న ఖరీఫ్ దృష్ట్యా రైతులకు ఎరువులు, విత్తనాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు తగిన విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు వ్యవసాయంలో రైతులకు సూచనలు చేస్తూ పంటల్లో అధిక దిగుబడి సాధించేలా చూడాలన్నారు. ఈకేవైసీతోపాటు మట్టినమూనాలను సేకరించాలన్నారు. అనంతరం ఉత్తమ వార్డు వాలంటీర్లను సన్మానించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ జగదీశ్వరరెడ్డి, ఎంపీడీవో ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు మృతి

**మాచర్ల క్రైం, మే 19 ప్రభాతవార్త:** ఇరు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో వృద్ధురాలు మృతిచెందిన సంఘటన వెల్దుర్తి మండలం గొట్టిపాళ్లలో గురువారం రాత్రి జరిగింది. గొట్టిపాళ్లకు చెందిన బొజ్జా వెంకటమ్మ (65) కుమారుడు శ్రీనుకు వెల్దుర్తికి చెందిన అంజమ్మకు పదిహేనేళ్ల క్రితం వివాహమైంది. ఈ దంపతుల మధ్య మనస్పర్థలు రావడంతో అంజమ్మ తన పుట్టింటికి వచ్చింది. ఈ క్రమంలో గురువారం రాత్రి అంజమ్మ కుటుంబసభ్యులు గొట్టిపాళ్లకు చేరుకున్నారు. ఈ క్రమంలో ఇరుకుటుంబాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో వెంకటమ్మ స్పృహ కోల్పోయి కిందపడిపోయింది. చికిత్స నిమిత్తం ఆమెను మాచర్లకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందింది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేశారు.

## మాలమహానాడు నేత ఏడుకొండలు మృతి



**మాచర్ల, మే 19 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని 25వ వార్డుకు చెందిన మాలమహానాడు నేత ఏడుకొండలు అనారోగ్య కారణాలతో శుక్రవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి ఏడుకొండలు గృహానికి చేరుకొని భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు.

## ముగిసిన కబడ్డీ పోటీలు



**గురజాల, మే 19 ప్రభాతవార్త:** ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా గురజాల పట్టణంలోని వీఎంఏఎస్ క్లబ్ మైదానంలో చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలు గురువారం రాత్రిలో ముగిశాయి. పిడుగురాళ్లకు చెందిన గాయత్రి టీం ప్రథమ బహుమతి సాధించింది. జానపాడు టీం రెండో బహుమతి, గురజాల శ్రీముక్కంటేశ్వర టీం మూడో బహుమతి, ఆరేపల్లి ముప్పాళ్ల టీం నాలుగో బహుమతి సాధించాయి. విజేత టీంలకు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ బహుమతులు అందించారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ పలగాని చంద్రశేఖరరెడ్డి, చిట్టిమాల ప్రసాద్, తోట వెంకటరావు, అరుణ్‌కుమార్, జంపని అమరలింగారావు, బండారు చిరంజీవి, జైనాన్, శ్రీరాంసాంబ, కత్తి రవి, ఫణి తేజ, కోటి తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకానికి నూరు శాతం రాయితి



**గురజాల, మే 19 ప్రభాతవార్త:** ఉపాధిహామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకానికి నూరు శాతం రాయితీ అందిస్తున్నట్లు ఎంపీడీవో ఫణికుమార్ తెలిపారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన ఉద్యాన, వ్యవసాయ, ఉపాధిహామీ సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. మామిడి, జామ, సపోట, సీతాఫలం, నేరుడు, బత్తాయి, చింత తదితర తోటలను ఎంపిక చేసుకోవాలన్నారు. ఐదెకరాల పొలంతోపాటు జాబ్‌కార్డు కలిగిన వారు ఇందుకు అర్హులన్నారు. గ్రామస్థాయిలో లబ్ధిదారుల ఎంపిక జరగాలన్నారు. ఈ సమావేశంలో ఉద్యాన శాఖాధికారి మోహన్, ఏవో సంధ్యారాణి, ఏపీవో రోజ్‌మేరి, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి డాక్టర్ శ్రీనివాస్ ఆర్థికసాయం



గురజాల, మే 19 ప్రభాతవార్త: గురజాల పట్టణంలోని అక్షర స్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి అజయ్‌కు చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన టీడీపీ నియోజకవర్గ సీనియర్ నేత డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ రూ. 10 వేల ఆర్థికసాయం అందించారు.

## పేదలకు పులిహోర, మజ్జిగ పంపిణీ

**కారంపూడి, మే 19 ప్రభాతవార్త:** పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్ వద్ద వాసవీ సేవాదళ్ ఆధ్వర్యాన సూరె రామాంజినేయులు జ్ఞాపకార్థం వారి కుమారులు సూరె జ్యోతి, ఈశ్వర్‌కుమార్‌లు శుక్రవారం 400 మందికి పులిహోర, 150 లీటర్ల మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ సేవాదళ్ అధ్యక్షుడు బవిరిశెట్టి రామారావు, ఉప సర్పంచ్ సూరె అంకారావు, హనుమంతురావు, నాగబాబు, వెంకటేశ్వర్లు, ఎస్‌పీఆర్ కృష్ణ, వెచ్చా రాము, సందోలు భాస్కర్, సాయి, వెంకటనాగ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కారంపూడి, మే 19 ప్రభాతవార్త:** విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో పనులు నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ కోటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. కారంపూడి సబ్‌స్టేషన్ పరిధిలో 11కేవీ మేళవాగు, 11కేవీ ఒప్పిచర్ల వ్యవసాయ ఫీడర్లు పనులు చేసేందుకు ఉదయం 7 నుంచి 11 గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## పట్టణంలో నగరోదయం



**రొంపిచర్ల, మే 19 ప్రభాతవార్త :** నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలో శుక్రవారం నగరోదయం కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జి కమిషనర్ ఒలేటి శ్రీనివాసరావు నిర్వహించారు. ప్రకాష్‌నగర్ ప్రాంతంలోని 11వ వార్డులో ఈ కార్యక్రమం జరిగింది. వార్డులో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా తదితర అంశాలను పరిశీలించారు. శానిటేషన్, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో మాట్లాడారు. అదే విధంగా స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీకి సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి కమిషనర్ శ్రీనివాసరావుతో పాటు పురపాలక సంఘ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల చోరీ కేసులో నిందితుని అరెస్ట్



**నరసరావుపేట, మే 19 ప్రభాతవార్త :** నరసరావుపేట ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ నెల 6వతేదీన రామిరెడ్డిపేటలోని ఓ ఫంక్షన్ వద్ద నాలుగు ద్విచక్ర వాహనాలు, 7వతేదీన సన్నిధి ఫంక్షన్ వద్ద నాలుగు ద్విచక్ర వాహనాలను చోరీ చేశారు. ఈ కేసులో చిలకలూరిపేటకు చెందిన 19 సంవత్సరాల షేక్.కాలేషా నిందితునిగా గుర్తించారు. ఇంటర్ వరకు చదివి కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. రెండు నెలల క్రితం శావల్యాపురం తిరునాళ్లకు వెళ్లేందుకు అమానుల్లా వద్ద కారు తీసుకొని మరో స్నేహితుడు శశితో కలిసి వెళ్ళి తిరిగి వస్తుండగా యాక్సిడెంట్ జరిగింది. దానిని బాగు చేయించేందుకు రూ.50 వేలు అవుతుండగా ఆ డబ్బుల కొరకు బైక్‌ల చోరీకి పాల్పడినట్లు ఎస్.ఐ. నిమ్మకూరి వెంకటేశ్వరరావు తెలిపారు. ఆర్‌యుబి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కాలేషా మోటార్ సైకిల్‌పై పారిపోయేందుకు ప్రయత్నించాడు. పట్టుకొని విచారించగా చోరీ కేసులు బయట పడినట్లు ఎస్.ఐ. వెంకటేశ్వరరావు తెలియజేశారు. ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, సి.ఐ. అశోక్‌కుమార్‌లు ఎస్.ఐ. వెంకటేశ్వరరరావును, సిబ్బందిని అభినందించారు.

## వ్యాపారులకు న్యూ మోడల్స్‌పై ఎగ్జిబిషన్



**నరసరావుపేట, మే 19 ప్రభాతవార్త :** బంగారు వ్యాపారులకు సంబంధించి న్యూ మోడల్స్ పై బిజినెస్ టూ బిజినెస్ ఎగ్జిబిషన్‌ను మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ తెలిపారు. ఎగ్జిబిషన్ వివరాలను ఆయన శుక్రవారం తెలియజేశారు. ఈ నెల 19,20,21 తేదీలలో మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో ఎగ్జిబిషన్ జరుగుతుందన్నారు. కేరళ, ఏపి, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల నుండి వ్యాపారులు, బంగారు నగల మోడల్స్‌ను ప్రదర్శన, అమ్మకాలలో ఉంచడం జరిగిందన్నారు. ముఖ్యంగా చెన్నై, బాంబే, కోల్‌కత్తా, కేరళ, అహ్మదాబాద్, సూరత్, అమృత్‌సర్, బెంగుళూరు వంటి పట్టణాల నుండి ప్రత్యేక మోడల్స్ ఎగ్జిబిషన్‌లో ఉంచారని తెలిపారు. మూడు వేల మంది వ్యాపారులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని, ఈ ఎగ్జిబిషన్ అతి సాధారణ వర్తకులతో పాటు కార్పోరేట్ స్థాయి వ్యాపారులకు ఉపయోగపడుతుందని కపలవాయి విజయ్‌కుమార్ తెలియజేశారు.

## మిత్రునికి ఆర్థిక సహాయం



**నరసరావుపేట టౌన్, మే 19 ప్రభాతవార్త :** నవభారత దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఎస్ఎస్ఎన్ కళాశాల పూర్వ విద్యార్థి శ్రీనివాసరాజుకు పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. బిఏ పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా పి.శ్రీనివాసరాజు తనకు తలలో నరాలు దెబ్బతిని పెరాలసిస్ లక్షణాలతో ఆరోగ్యం దెబ్బతిందని తెలిపారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని తెలిపారు. దీనిపై స్పందించిన కళాశాల బిఏ పూర్వ విద్యార్థులు (1989-1992) స్పందించి వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు రూ.33 వేలు పి.శ్రీనివాసరావు సతీమణి రోజాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్నాటి కృష్ణమూర్తి, నరమాల ఏడుకొండలు, తొగటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కాసు బ్రహ్మారెడ్డి సేవలు ఎనలేనివి



**నరసరావుపేట, మే 19 ప్రభాతవార్త :** కాసు బ్రహ్మారెడ్డి సేవలు ఎనలేనివని మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాసు మాట్లాడుతూ ప్రధానమంత్రి పదవి మినహాయించి రాజకీయాలలో ఉన్నటువంటి అన్ని అత్యున్నత పదవులను ఆయన చేపట్టారని తెలిపారు. 1955లో ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన తూబాడు గ్రామంలో జన్మించారని తెలిపారు. 1952 నుండి 1956 వరకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో, దామోదరం సంజీవయ్య మంత్రివర్గంలో మంత్రిగా సేవలందించారని తెలిపారు. 1964లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలందించారని , కేంద్ర మంత్రివర్గంలో అనేక శాఖలను నిర్వహించారని తెలిపారు. ఇందిరాగాంధీని ప్రధానమంత్రిగా ప్రతిపాదించారన్నారు. నాగార్జునసాగర్, తుంగభద్ర ప్రాజెక్ట్, పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్ట్‌ల నిర్మాణంలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు ఆయన సేవలు ఎన్నో చేశారని గుర్తు చేశారు. శనివారం ఉదయం ఆయన వర్ధంతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## శ్రీదత్త హాస్పటల్‌లో అరుదైన కిడ్నీ స్టోన్ ఆపరేషన్



**నరసరావుపేట, మే 19 ప్రభాతవార్త :** శ్రీదత్త హాస్పటల్‌లో అత్యంత అరుదైన కిడ్నీ స్టోన్ ఆపరేషన్ నిర్వహించారు. వివరాలను హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ శుక్రవారం విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. కిడ్నీ రాళ్ళ సమస్యతో కొంతకాలంగా బాధ పడుతున్న మాచర్ల ప్రాంతానికి చెందిన షేక్.ఖాశింబి నడుము నొప్పితో హాస్పటల్‌కు వచ్చారు. వైద్య పరీక్షల అనంతరం కిడ్నీలో 2.5 సెంటి మీటర్ల రాయి ఉన్నట్లు గుర్తించారు. రక్తంలో 80 శాతం ఆక్సిజన్ లెవల్స్, ఊపిరితిత్తుల జబ్బు, నీలివర్ణ ం చెందుట తదితర సమస్యలను ఖాశింబి ఎదుర్కొంటున్నారు. ఇటువంటి రోగులకు సహజంగా బోర్లా పడుకోబెట్టి ఆపరేషన్ నిర్వహిస్తారన్నారు. అయితే ఈ విధానంలో బిపి పడిపోయే అవకాశం ఉండటంతో ప్రస్తుత పెద్ద నగరాలకు మాత్రమే అందుబాటులో ఉన్న మినీ పిసిఎన్ఎల్ పద్ధతి ద్వారా సాధారణ స్థితిలోనే పేషెంట్‌ను ఉంచి ఎండోస్కోపి పద్ధతిలో కిడ్నీ రాయిని తొలగించడం జరిగిందన్నారు. శస్త్ర చికిత్సలో పాల్గొన్న డాక్టర్ సురేష్, డాక్టర్ ఎస్.వేణుగోపాలరావు, డాక్టర్ పి.మహేశ్వరరావు, డాక్టర్ సుబ్బారావు, సిబ్బందికి ఛైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు అందించడంలో వాలంటీర్ల వ్యవస్థ కీలకం

**: మంత్రి అంబటి రాంబాబు**

**సత్తెనపల్లి, మే 19 ప్రభాతవార్త :** ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో వాలంటీర్ల వ్యవస్థ కీలకపాత్ర వహిస్తుందని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. వాలంటీర్లకు





వందనం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని శరభయ్య హైస్కూల్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మంత్రి రాంబాబు మాట్లాడారు. ప్రభుత్వ పథకాలకు బ్రాండ్ అంబాసిడర్లు వాలంటీర్లేనని, ఈ వ్యవస్థ నిరంతరం కొనసాగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ మాట్లాడుతూ వాలంటీర్లు సామాజిక సేవా భావంతో పని చేయడం ద్వారా ప్రతి పేదవానికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తున్న వాలంటీర్లను కలెక్టర్ శివశంకర్ కొనియాడారు. ఉన్నత సేవలు అందించిన వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్రా పథకాలతో పాటు నగదు బహుమతులను అందిస్తున్నామన్నారు. జిల్లాలో 8695 మంది వాలంటీర్లను ఈ సత్కారాలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం పది రోజుల పాటు జరుగుతుందని సంబంధిత అధికారులు నియోజకవర్గ శాసనసభ్యుల సహకారంతో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఆర్డీవో రాజకుమారి, మున్సిపల్ కమిషనర్ షమ్మీ, జిల్లా అభివృద్ధి అధికారి మహాలక్ష్మి, వివిధ ప్రభుత్వశాఖల జిల్లా, మండలశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## దివ్యాంగురాలికి ట్రై సైకిల్ అందజేత



**సత్తెనపల్లి, మే 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కంటెపూడి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు నాగలక్ష్మి కి రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు ట్రై సైకిల్ అందించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి ఇంటి వద్దనే వాహనం అందించి మంత్రి అంబటి మాట్లాడుతూ గత నెల 27వ తేదీన మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సత్తెనపల్లి నుండి మేడికొండూరు మండలం కార్యక్రమానికి వెళుతూ మార్గమధ్యలో రోడ్డు పక్కన నిలిచిన ఈ గ్రామ ఎస్సీ కాలనీవాసులను గమనించి వాహనం దిగి వారిని పలకరించారు. ఈ సంఘటనలో నాగలక్ష్మితో బాబు మాట్లాడారన్నారు. మా కుటుంబాలలో నాకు, నా తల్లికి పింఛన్ వస్తుందని నాగలక్ష్మి బాబుకు వివరించినా నీకు రూ. లక్ష నగదు, ట్రై సైకిల్ పంపిణీ చేస్తానని బాబు హామీ ఇచ్చి వెళ్లడం జరిగిందని మంత్రి అంబటి గుర్తు చేశారు. బాబు హామీ ఇచ్చి 24 రోజులు గడిచినా రంగురాలికి సాయం చేయకపోవడం, పైగా తెదేపా కార్యాలయానికి వస్తేనే సైకిల్ పంపిణీ చేస్తామని దివ్యాంగురాలిని ఒత్తిడి చేయడం బాధాకరమన్నారు. అందుకే స్పందించి ట్రై సైకిల్ పంపిణీ చేస్తున్నామన్నారు. నాగలక్ష్మి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. నాగలక్ష్మి కుటుంబసభ్యులతో మాట్లాడారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. పింఛను వస్తుందా అని అడగ్గా ఇరువురికి పింఛన్ వస్తుందని నాగలక్ష్మి తల్లి వివరించింది. ఇంటి స్థలం ఇప్పించాలని కోరగా ఈ కాలనీలో అర్హులందరికీ ఇళ్ళ స్థలాలు ఇప్పించామని, మీకు అర్హత ఉంటే తప్పకుండా వస్తుందని, అవకాశాన్ని పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, పట్టణ రూరల్ మండల ముఖ్య నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## తెదేపా ప్రజలే బుద్ధి చెబుతారు



**అమరావతి, మే 19 ప్రభాతవార్త :** నువ్వు తిట్టే పేదలే నీకు బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మాజీ సిఎం చంద్రబాబుపై మండిపడ్డారు. చంద్రబాబు సెంటు భూమి వ్యాఖ్యలకు నిరసనగా అమరావతిలో ర్యాలీ, దిష్టిబొమ్మ దహనం చేపట్టారు. పేదలంటే చిన్నచూపు చూస్తున్న చంద్రబాబుకు ఆ పేద ప్రజలే వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతారని శంకరరావు అన్నారు. సెంటు భూమి శవాలు పూడ్చడానికే చాలదు అంటూ పేదల ఇళ్ళపై చంద్రబాబు వ్యాఖ్యలను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఖండించారు.

## దళిత ద్రోహులు జగన్, అంబటి

**: టిడిపి నాయకులు**



**సత్తెనపల్లి, మే 19 ప్రభాతవార్త :** రాష్ట్రంలో దళిత వర్గాలకు ద్రోహం చేస్తున్నది ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి అంబటి రాంబాబులేనని టిడిపి నాయకులు ఆరోపించారు. స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు దళితులకు ద్రోహం చేశారంటూ అంబటి రాంబాబు చంద్రబాబు నాయుడు దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో తురకా అంజమ్మకు ప్రభుత్వం అందజేసిన రూ.5 లక్షలను ఇవ్వకుండా అడ్డుకుంది మంత్రి రాంబాబేనని, అదే విధంగా ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా కంటెపూడి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు నాగలక్ష్మికి ట్రై సైకిల్, రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని చంద్రబాబు అందజేస్తుంటే వారిని భయపెట్టి ఆ సహాయాన్ని అందుకోకుండా చేసింది కూడా రాంబాబేనని విమర్శించారు. వీటన్నింటిని పక్కన పెట్టి చంద్రబాబును దళిత ద్రోహి అంటూ ఇష్టమొచ్చినట్లుగా వైకాపా నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, పట్టణ నియోజకవర్గ పరిశీలకులు తాత జయప్రకాష్ నారాయణ, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద్ద కరిముల్లా, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, సత్తెనపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు పాల్గొన్నారు.

## పేదలకు ఇచ్చే స్థలాలను కించపరిచిన చంద్రబాబును ప్రజలు క్షమించరు



**పెదకూరపాడు, మే 19 ప్రభాతవార్త :** రాజధాని ప్రాంతంలో సుమారు 50 వేల మందికి సెంటు భూమి చొప్పున ఇళ్ళ స్థలాలు అందించేందుకు సిద్ధమైన వైకాపా ప్రభుత్వంపై ప్రతిపక్ష నేత చంద్రబాబు అవమానకర వ్యాఖ్యలు చేయడంపై మండల వైకాపా నాయకులు బస్టాండ్ సెంటర్ నుంచి ఆనందపేట వైఎస్సార్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మార్కెట్ యార్డు ఛైర్మన్ ఈదా సాంబిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సెంటు భూమి బొందలో పెట్టుకుంటారా అని వ్యంగంగా మాట్లాడటంపై మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలైన పేదలకు రాజధానిలో గజం రూ.15 వేలు ఉన్న ప్రదేశంలో సెంటు భూమి అందించి నిర్మాణ సదుపాయాలు కల్పిస్తుంటే ప్రతిపక్ష నేత సమాధులకు సైతం సరిపోదు అంటూ ఎద్దేవ చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి భాష, జెడ్పీటీసీ కంకణాల స్వర్ణకుమారి శివాజీ, చిన్న మక్కెన సర్పంచ్ బాజీ, మండల సచివాలయాల కన్వీనర్ మాగులూరి అనీల్‌కుమార్, బచ్చు హనుమంతరావు, నల్లపాటి యోహాన్, బత్తుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామోదయంలో పాల్గొన్న ప్రత్యేక అధికారి ధనలక్ష్మి



**పెదకూరపాడు, మే 19 ప్రభాతవార్త :**

గ్రామోదయం కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ధనలక్ష్మి శుక్రవారం పాల్గొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిధిలోని పొడపాడు గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక అధికారిగా ఉన్న లేబర్ కమిషనర్ ధనలక్ష్మి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహారావు, ఐసిడిఎస్ అధికారులు, మెడికల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# లైకా ప్రొడక్షన్స్ 'లాల్ సలాం'

ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'లాల్ సలాం'. విష్ణు విశాల్, విక్రాంత్ హీరోలుగా నటిస్తోన్న ఈ చిత్రాన్ని ఐశ్వర్య రజనీకాంత్ డైరెక్ట్ చేస్తున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ ఇందులో కీలక పాత్రలో నటిస్తుండడం మెయిన్ హైలైట్. రీసెంట్‌గా ముంబై డాన్ మొయిద్దీన్ భాయ్‌గా నటిస్తోన్న తలైవర్ లుక్‌ను చిత్ర యూనిట్ రివీల్ చేయగా ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను తన ట్వీట్‌తో నెక్స్ట్ రేంజ్‌కు తీసుకెళ్లిపోయారు రజనీకాంత్. తాజాగా ఆయన తన ట్విట్టర్‌లో లెజెండ్రీ క్రికెటర్, 1983లో తొలిసారి ఇండియాకు క్రికెట్ వరల్డ్ కప్‌ను సాధించి పెట్టి నాటి కెప్టెన్ కపిల్ దేవ్‌తో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేశారాయన. లెజెండ్రీ పర్సన్, మనం అందరం ఎంతో గౌరవించాల్సిన గొప్ప మనిషి కపిల్ దేవ్‌జీతో కలిసి పనిచేయడాన్ని గౌరవంగా భావిస్తున్నాను. క్రికెట్ వరల్డ్‌కప్‌ను సాధించి మన భారతదేశం గర్వపడేలా చేశారాయన అంటూ కపిల్ దేవ్‌తో వర్కింగ్ ఎక్స్‌పీరియెన్స్‌ను షేర్ చేసుకున్నారు రజనీకాంత్. నటనలో లెజెండ్రీ పర్సనాలిటీ క్రికెట్ లెజెండ్‌ను ప్రశంసిస్తూ చేసిన సదరు ట్వీట్ హాట్ టాపిక్‌గా మారటమే కాదు, నెట్టింట తెగ వైర్ అవుతోంది.



భారీ బడ్జెట్ విజువల్ వండర్స్ చిత్రాలతో పాటు డిఫరెంట్ కంటెంట్ చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ చిత్ర నిర్మాణ రంగంలో తమకంటూ ఓ ప్రత్యేకస్థానాన్ని సంపాదించుకున్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్స్. రీసెంట్‌గా విడుదలైన పాన్ ఇండియా మూవీ పొన్నియిన్ సెల్వన్ 2తో సూపర్ సక్సెస్‌ను సాధించిన విషయం విదితమే. ఈ నిర్మాణ సంస్థ నుంచి రానున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ 'లాల్ సలాం'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. మరోవైపు కమల్ హాసన్, స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న 'ఇండియన్2, అరుణ్ విజయ్, ఎమీ జాక్సన్ హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న మిషన్ చాప్టర్ 1, కోలీవుట్ అగ్ర కథానాయకుడు అజిత్‌తో చేస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'విడా ముయర్చి' వంటి క్రేజీ ప్రాజెక్ట్స్‌ని కూడా లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది.

లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న 'లాల్ సలాం' చిత్రంలో సూపర్ స్టార్ రజనీకాంత్, విష్ణు విశాల్, విక్రాంత్ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి సమర్పణ: సుభాస్కరన్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: ఐశ్వర్య రజనీకాంత్, సంగీతం: ఎఆర్ రెహమాన్, సినిమాటోగ్రఫీ, విష్ణు రంగస్వామి, ఎడిటింగ్: బి.ప్రవీణ్ భాస్కర్ ఆర్ట్: రాము తంగరాజ్, స్టైలిష్ట్: లసతన్య ఎన్.జె.పబ్లిసిటీ డిజైనర్: శివ మ్ సి.కబిలన్, పిఆర్ఒ: నాయుడు సురేంద్ర కుమార్-ఫణి కందుకూరి

## 'శ్రీరంగనీతులు' టైటిల్ పోస్టర్ విడుదల



సుహాస్, కార్తిక్ రత్నం, రుహాని శర్మ ప్రధాన పాత్రలలో నటిస్తోన్న చిత్రం 'శ్రీరంగనీతులు'. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నం.1గా వెంకటేశ్వరరావు బల్మూరి నిర్మిస్తున్నారు. న్యూ ఏజ్ కామెడీ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ చిత్రం ద్వారా ప్రవీణ్ కుమార్ విఎస్ఎస్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ పూర్తిచేసుకుని శరవేగంగా నిర్మాణాంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా టైటిల్ పోస్టర్ విడుదల చేసింది చిత్ర యూనిట్. అర్జున్ రెడ్డి ఫేమ్ హర్ష వర్ధన్ రామేశ్వర్, సేవ్ ది టైగర్స్ ఫేమ్ అజయ్ అర్సాడ సంగీత దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి టిజో టామి సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. విరాజ్ అశ్విన్, తనికెల్ల భరణి, గీతా భాస్కర్, శ్రీనివాస్ అవసరాల కీలక పాత్రలలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో సుహాస్, కార్తిక్ రత్నం, రుహాని శర్మ, విరాజ్ అశ్విన్, తనికెళ్ల భరణి, గీత భాస్కర్ శ్రీనివాస్ అవసరాల, దేవీ ప్రసాద్, జీవన్ రెడ్డి, సంజయ్ స్వరూప్, సివిఎల్ నరసింహారావు తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: ప్రవీణ్ కుమార్ విఎస్ఎస్, నిర్మాత: వెంకటేశ్వరరావు బల్మూరి, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, అజయ్ అర్సాడ, సినిమాటోగ్రఫీ: టిజో టామి.

## 'వృషభ' ట్రైలర్ విడుదల



వికే మూవీస్ బ్యానర్‌లో జీవన్, అలేఖ్య నటీనటులుగా, ఉమాశంకర్ రెండి నిర్మాతగా, అశ్విన్ కామరాజు కొప్పల దర్శకుడిగా నిర్మిస్తున్న చిత్రం వృషభ. ఈ చిత్రం ట్రైలర్‌ను ఎమ్మెల్యే వెంకటయ్య గౌడ్ విడుదల చేశారు. ఈ కార్యక్రమం పలమనేరులో ఘనంగా నిర్వహించారు. మూవీ టైటిల్ పోస్టర్‌ను గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ ఆర్ చెంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పవిత్ర మురళికృష్ణ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ, వృషభ చిత్రం ట్రైలర్ చాలా బాగుంది. కొత్త కథతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారన్న నమ్మకం ఉంది. ఈ చిత్రం బృందానికి అభినందనలు తెలుపుతున్నాను అన్నారు. నిర్మాణ ఉమాశంకర్ రెడ్డి మాట్లాడుతూ మా వృషభ చిత్రం ట్రైలర్ లాంచ్‌చేసిన ఎమ్మెల్యే వెంకటయ్య గౌడ్ గారికి ధన్యవాదాలు అన్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు అశ్విన్ కామరాజు కొప్పల మాట్లాడుతూ, ఎమ్మెల్యే వెంకటయ్య గౌడ్ గారి చేతుల మీదుగా వృషభ ట్రైలర్ విడుదల చేయడం చాలా ఆనందంగా ఉంది. 1960 కాలం నాటి నేపథ్యంలో కథ ఉంటుంది. ఒక డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించాము. మా నిర్మాత ఉమాశంకర్ రెడ్డి ఎక్కడా కూడా ఖర్చుకు వెనకాడకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు అన్నారు. అనిల్, మురళి క్రిష్ణారెడ్డి, లక్ష్మి, ప్రియ, కృష్ణచైతన్య తదితరులు నటిస్తున్న ఈ త్రానికి డిఒపి యుఎస్ విజయ్, ఎడిటర్: మహేంద్రనాథ్, సంగీతం: ఎంఎల్.రాజూ, నిర్మాత: ఉమాశంకర్ రెడ్డి, దర్శకత్వం: అశ్విన్ కామరాజు కొప్పల.




# విడుదలకు సిద్ధమైన 'ట్రక్కర్'



నువ్వొస్తానంటే నేనొద్దంటానా, బొమ్మరిల్లు వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న చార్మింగ్ హీరో సిద్ధార్థ్ త్వరలో 'ట్రక్కర్' సినిమాతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ జి క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తో కలిసి నిర్మిస్తున్నారు. సాధారణంగా సిద్ధార్థ్ సినిమాలలో ప్రేమ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అయితే ఈ సినిమాలో ప్రేమ సన్నివేశాలతో పాటు ఉత్కంఠను రేపేలా అదిరిపోయే యాక్షన్ సన్నివేశాలు కూడా ఉండనున్నాయి. ఇప్పటికే విడుదలైన ట్రక్కర్ ప్రేక్షకులను ఎంతగానే ఆకట్టుకుంది. రొమాన్స్, యాక్షన్ మేళవింపుతో రూపొందిన ఈ టీజర్ సినీ ప్రియుల దృష్టిని ఆకర్షించింది. ఈ రొమాంటిక్ యాక్షన్ రైడ్ ప్రేక్షకులను ఆకట్టుకొని ఘన విజయం సాధించి, సిద్ధార్థ్ కెరీర్‌లో మరో గుర్తుండిపోయే సినిమా అవుతుందని చిత్ర బృందం ఎంతో నమ్మకంగా ఉంది. ఈ సినిమాలో అభిమన్యు సింగ్, యోగి బాబు, మునీష్ కాంత్, ఆర్జే విఘ్నేశ్ కాంత్ తదితరులు ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. నివాస్ కె ప్రసన్న సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా వాంచినాథన్ మురుగేశన్, ఆర్ట్ డైరెక్టర్‌గా ఉదయ కుమార్ కె. ఎడిటర్‌గా జీవి గౌతమ్ వ్యవహరిస్తున్నారు. రచన, దర్శకత్వం: కార్తీక్ జి.క్రిష్

# ఎల్‌వి గంగాధర శాస్త్రికి 'గౌరవ డాక్టరేట్'

ప్రసిద్ధ గాయకులు, గీతాగాన, ప్రవచన ప్రచారకర్త శ్రీ ఎల్‌వి.గంగాధర్ శాస్త్రికి ఉజ్జయిని, మధ్యప్రదేశ్‌లోని 'మహర్షి పాణిని సంస్కృత ఏవం వైదిక విశ్వవిద్యాలయం 'గౌరవ డాక్టరేట్' ప్రకటించింది. భారతీయ సంస్కృతిని పరిరక్షించడంలో భాగంగా భారతీయ ఆధ్యాత్మిక సారమైన భగవద్గీతలోని 700 శ్లోకాలను స్వీయ సంగీతంలో తెలుగు తాత్పర్య సహితంగా గాన చేసి వింటుంటే దర్శిస్తున్న అనుభూతి కలిగించే అత్యున్నత సాంకేతిక విలువలతో రికార్డు చేసి, విడుదల చేసి అంతటితో తన బాధ్యత తీరిపోయిందని భావించకుండా స్వార్థ రహిత ఉత్తమ సమాజ నిర్మాణం కోసం గీతా ప్రచారమే తన జీవితంగా మలుచుకున్నందుకు శ్రీ గంగాధర శాస్త్రికి గౌరవ డాక్టరేట్‌ను ప్రకటిస్తున్నామని పాణిని విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సి.జి విజయ కుమార్ తెలియచేశారు. మే 24, 2023 ఉదయం 11 గంటలకు కాశీ మార్గ్‌లోని విక్రం కీర్తి మందిరం, ఉజ్జయిని మధ్యప్రదేశ్‌లో జరిగే మహర్షి పాణిని సంస్కృత్ ఏవం వైదిక్ విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సంలో ఆయనకు గౌరవ డాక్టరేట్‌తో సన్మానించునట్లు తెలిపారు. ఈ సందర్భంగా గీతాగాన, ప్రవచన, ప్రచారకర్త భగవద్గీతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎల్‌వి గంగాధర శాస్త్రి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, మధ్యప్రదేశ్ గవర్నరు, ఆ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల కులపతి శ్రీ మంగుభాయ్ పటేల్‌కు, మహర్షి పాణిని విశ్వవిద్యాలయం ఉపకులపతి శ్రీ విజయ్ కుమార్ సిజికు, మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్‌కు, ఉన్నత విద్యాశాఖా మంత్రి శ్రీ మోహన్ యాదవ్‌లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు. కాగా భగవద్గీతా ఫౌండేషన్ ద్వారా తాను 17యేళ్లుగా చేస్తున్న కృషిని గుర్తించిన భారతీయ జనతా పార్టీ మధ్యప్రదేశ్ ఇన్‌ఛార్జ్, తెలుగువాడైన శ్రీ పి.మురళీధర రావు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం ద్వారా తనకీ గౌరవం దక్కిందని, అందుకు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నా నని గంగాధర శాస్త్రి అన్నారు.సంస్కృత వ్యాకర్త అయినా 'పాణిని మహర్షి' పేరుతో స్థాపించిన విశ్వవిద్యాలయం నుంచి ఈ గౌరవం పొందడం సముచితంగా, అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తనకు లభించిన ఈ గౌరవం-తనకు జన్మనిచ్చి తల్లిదండ్రులకు, తన 17యేళ్ల భగవద్గీతా ప్రయాణంలో సహకరించిన భార్యాబిడ్డలకు, మార్గనిర్దేశకత్వం చేసిన గురువులకు, ప్రపంచం నలుమూలల నుంచి చేయూతనందించిన భగవద్గీత అభిమానులకే చెందుతుం దని, తాను కేవలం శ్రీకృష్ణుడు ఉపయోగించుకున్న సాధనం మాత్రమేనని గంగాధర శాస్త్రి అన్నారు. స్వార్థ రహిత ఉత్తమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా భగవద్గీత పునాదులపై నిర్మించిన లాభాపేత లేని ఆధ్యాత్మిక, సామాజిక సంస్థ భగవద్గీతా ఫౌండేషన్ ద్వారా గీతా ప్రచారంతో పాటు పేద విద్యార్థులకు, అనాథ బాలలకు వికలాంగులకు, వృద్ధాశ్రమాలకు చేయూత, గోసేవ, యోగ శిక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గంగాధర శాస్త్రి చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆధ్యా త్మిక సామాజిక సేవా క్షేత్రంగా తెలుగునాట 'భగవద్గీతా యూనివర్సిటీ' స్థాపనే పరమ లక్ష్యంగా 'భగవద్గీతా ఫౌండేషన్' కృషి చేస్తుందని చెబుతూ మతాలకు అతీతమైన జ్ఞాన గ్రంథం భగవద్గీతను ప్రతి ఒక్కరూ చదివి ఆచరించాలని, గీతను బాల్య దశ నుంచే పిల్లలకు నేర్పించాలని కోరారు.



## 'సింహాద్రి' రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో విశ్వక్ సేన్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ సింహాద్రి సినిమాను ప్రపంచవ్యాప్తంగా మే 20న రిలీజ్ చేస్తున్న విషయం విదితమే. ఎన్టీఆర్ బర్త్‌డే సందర్భంగా సింహాద్రి వెయ్యి షోలను ప్లాన్ చేశారు. ఇక ఈ సినిమాను రీ రిలీజ్ ఈవెంట్‌ను బుధవారం గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు యంగ్ హీరో విశ్వక్ సేన్, హను రాఘవపూడి, గోపీచంద్ మలినేని, మైత్రి నిర్మాత నవీన్‌లు ముఖ్య అతిథులుగా వచ్చారు. ఈ ఈవెంట్‌లో.. విశ్వక్ సేన్ మాట్లాడుతూ కొన్ని చోట్ల చీఫ్ గస్ట్ అని తప్పుగా వేశారు. కొన్ని చోట్ల డై హార్డ్ ఫ్యాన్స్ అని కరెక్ట్‌గా వేశారు. ఓ హీరో బర్త్ డే సందర్భంగా పాత సినిమాకు వెయ్యి షోలు వేయడం మామూలు విషయం కాదు. ఎన్టీఆర్‌కు అభిమాని అవ్వడం గర్వంగా ఉంది. మూడు రోజుల పెళ్లి ఉంటుంది. ఇప్పుడు మూడు రోజుల బర్త్ డే. అమెరికాలో ఎన్ని ఈవెంట్లు ఉన్నా కూడా నా మూవీ ఈవెంట్ కోసం వచ్చారు. నచ్చిన హీరోతో ఫోటో దిగితే చాలని అనుకుంటాం. అలాంటిది మన హీరో మన కోసం వచ్చి మనల్ని బ్లెస్ చేస్తే ఇంకెలా ఉంటుంది. మనం మన హీరోలను దేవుళ్లుగా భావిస్తుంటాం. థియేటర్లను దేవాలయాలుగా చూసుకుందాం. అభిమానులంతా కూడా జాగ్రత్తగా ఇంటికి వెళ్లండి అని అన్నారు. హను రాఘవపూడి మాట్లాడుతూ, రాజమౌళి గారు ఈ సినిమాను చేస్తున్నప్పుడు నేను చంద్రశేఖర్ యేలేటి వద్ద పని చేస్తున్నాను. నేను ఎన్టీఆర్ గారికి చాలా పెద్ద అభిమానిని. ఈ సినిమాను మా ఊళ్లో ఫ్రెండ్స్ అందరితో కలిసి చూశాను అని అన్నారు. గోపీచంద్ మలినేని మాట్లాడుతూ, సినిమా రీ రిలీజ్‌కు ఇలాంటి పెద్ద ఫంక్షన్ జరగడం ఇది మొదటి సారి. సింహాద్రితో ఫ్యాన్స్ కొత్త ఒరవడిని సృష్టించారు. సింహాద్రి ట్రైలర్‌ను ఇప్పుడు ప్లే చేసినా గూస్ బంప్స్ వస్తున్నాయి. ఈ సినిమాను నేను హైదరాబాద్, ఒంగోలు, విజయవాడలో మూడు సెంటర్లలో చూశాను. ఇంటర్‌వెల్ బ్లాక్ అదిరిపోతుంది. ఈ సినిమాలో నాకు కొన్ని సీన్స్ చాలా ఇష్టం. నాజర్ గారు స్నానం చేసి వచ్చేలోపు అల్లరి రవిని కొట్టి వస్తాడు. ఆ సీన్ మామూలుగా ఉండదు. అలాంటి ఎపిసోడ్స్ చాలా ఉంటాయి. మాస్‌లో డైలాగ్ చెప్పాలన్నా, హీరోయిజాన్ని పీక్స్‌కు తీసుకువెళ్లాలన్న ఎన్టీఆర్ వల్లే సాధ్యమన్నారు.

మైత్రీ నిర్మాత నవీన్ మాట్లాడుతూ, ఇది చాలా కొత్త ఎక్స్‌పీరియెన్స్. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లు చూశాం. కానీ ఇది రీ రిలీజ్ ఈవెంట్. 20యేళ్ల క్రితం వచ్చిన ఈ సినిమా ట్రైలర్‌ను ఇప్పుడు చూశాక మళ్లీ సినిమాను చూడాలనిపిస్తుంది. ఈ సినిమాను నేను అమెరికాలో చూశాను అన్నారు.

## డిఫరెంట్ కాన్సెప్ట్‌తో 'డైరెక్టర్ సాబ్'

హార్తిక్ ప్రొడక్షన్స్ పతాకంపై రమణ భార్గవ, పింగ్ పాంగ్ సూర్య, రిమ్‌జిమ్ శర్మ, జోగి బ్రదర్స్ అశోక్ కుమార్, చిన్నా, చిత్రం శీను నటీనటులుగా హార్తిక్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'డైరెక్టర్ సాబ్'. ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న సందర్భంగా చిత్ర మోషన్ పోస్టర్ అండ్ ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నటుడు అశోక్ కుమార్, తోటపల్లి సాయినాథ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని డైరెక్టర్ సాబ్ మోషన్ పోస్టర్ అండ్ పష్టన లుక్‌ను విడుదల చేయడం జరిగింది.

ప్రముఖ రచయిత తోటపల్లి సాయినాథ్ మాట్లాడుతూ, దర్శకులు రాజమౌళి గారు తెలుగు సినిమాకు ఆస్కార్ తీసుకొచ్చి కొత్త దర్శకులకు ఇన్స్పిరేషన్‌గా నిలిచారు అన్నారు. నటుడు అశోక్ కుమార్ మాట్లాడుతూ సినిమా అంటే ఎంతో ప్యాషన్ ఉన్న దర్శకుడు హార్తిక్, సినిమా ద్వారా ప్రేక్షకులకు కొత్త దనం చూపించాలనే తపన తనలో కనబడింది. ఇప్పుడు విడుదల చేసిన డైరెక్టర్ సాబ్ చిత్ర మోషన్ పోస్టర్ అండ్ ఫస్ట్ లుక్ చాలా డిఫరెంట్‌గా ఉంది. చూడగానే మంచి పాజిటివ్ వైబ్స్ కలిగేలా చాలా బాగుంది అన్నారు.

చిత్ర దర్శక, నిర్మాత హార్తిక్ మాట్లాడుతూ, మా మోషన్ పోస్టర్ అండ్ ఫస్ట్ లుక్ లాంచకు వచ్చిన పెద్దలకు ధన్యవాదములు. తెలుగు ప్రేక్షకులకు ఈ మధ్య కొత్త కథలను ఎంకరేజ్ చేయడమే కాకుండా కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్న సినిమాలకు బ్రహ్మరథం పడుతున్నారు. ఇప్పుడు మేము కూడా డిఫరెంట్ కాన్సెప్ట్‌తో సెలెక్ట్ చేసుకొని తీస్తున్న మా డైరెక్టర్ సాబ్ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది అని ఆయన అన్నారు.

ఈచిత్రంలో రమణ భార్గం, పింగ్ పాంగ్ సూర్య, రిమ్‌జిమ్ శర్మ, జోగి బ్రదర్స్ అశోక్ కుమార్, జెఎల్ శ్రీనివాస్, చిన్నా, చిత్రం శీను, నరసింహ రాజు, జెమినీ సురేష్; వినోద్ బాలా, పి కృష్ణ, సుచరిత, భరత్ రాజ్, కెఆర్ వెంకటేశ్. ఈ చిత్రానికి లిరిక్స్, డైలాగ్స్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, నిర్మాత: హార్తిక్, డిఒపి: గణేష్ అర్లీ, సంగీతం: సారథి ఆర్‌జి, ఎడిటింగ్: శాంసన్.



# కాంగ్రెస్‌లో చేరిన మరుసటి రోజే అంబాసిడర్‌గా తొలగింపు!



**భోపాల్, మే 19:** మధ్యప్రదేశ్ నుంచి ఎవరెస్ట్ పర్వత శిఖరాన్ని అధిరోహించిన తొలి మహిళగా రికార్డు సృష్టించిన మేఘా పార్మర్‌కు రాష్ట్ర ప్రభుత్వం షాకిచ్చింది. బేటీ బచావో బేటీ పఢావో, రాష్ట్ర డెయిరీ బ్రాండ్ సాంచికి ప్రచారకర్తగా ఉన్న ఆమెను ఆ బాధ్యతల నుంచి తొలగించింది. పార్మర్ కాంగ్రెస్‌లో చేరడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. మేఘా పార్మార్ ఇటీవల రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. మే 9న ఛింద్వారాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ సమక్షంలో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ మరుసటి రోజే రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. బేటీ బచావో బేటీ పఢావోకు రాష్ట్ర అంబాసిడర్‌గా ఉన్న ఆమెను బాధ్యతల నుంచి తప్పించింది. ఇది జరిగిన కొద్ది రోజులకే తాజాగా మధ్యప్రదేశ్‌లోని శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర పాల ఉత్పత్తుల బ్రాండ్ సాంచికి ప్రచారకర్తగా ఉన్న మేఘాను ఆ బాధ్యతల నుంచి తొలగించింది. దీంతో ఇది కాస్తా విమర్శలకు దారి తీసింది. మేఘా పార్మార్ కాంగ్రెస్‌లో చేరారన్న కారణంతోనే ఆమెను ప్రచారకర్తగా తొలగించారని బిజెపి సర్కార్‌పై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి మేఘా యావత్ దేశం గర్వపడేలా చేశారు. అలాంటి వ్యక్తిని బ్రాండ్ అంబాసిడర్ నియమించారు. కానీ ఇప్పుడు బిజెపి ప్రభుత్వం తనను ఆ బాధ్యతల నుంచి తొలగించింది. బిజెపి బేటీ బచావో ఇప్పుడు బేటీ హఠావోగా మారింది అని ఆమె మండిపడ్డారు. అయితే మేఘా కాంగ్రెస్ ఆరోపిణలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదు. కాగా 2019 మే 22న మేఘా ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి మధ్యప్రదేశ్ నుంచి ఈ ఘతన సాధించిన తొలి మహిళగా నిలిచారు.



# భారతీయులకు గ్రీన్‌కార్డుల్లో జాప్యం అందుకే!

## దేశాల వారీ కోటా కారణంగానేనంటూ వెల్లడించిన అమెరికా

**వాషింగ్టన్, మే 19:** అమెరికాలో శాశ్వత నివాసం కోసం జారీ చేసే గ్రీన్ కార్డులను పొందడం కోసం భారత్ సహా చైనా, మెక్సికో, ఫిలిప్పీన్స్ దేశస్థులు ఏళ్ల తరబడి నిరీక్షించాల్సి వస్తుంది. అయితే దేశాల వారీ కోటా కారణంగానే ఈ ప్రాంతాల వారికి గ్రీన్ కార్డుల కేటాయింపులు ఆలస్యమవుతున్నాయని అమెరికా అధికారి ఒకరు తెలిపారు. యూఎస్ కాంగ్రెస్ మాత్రమే దీన్ని మార్చగలదన్నారు. ఉపాధి కోసం అగ్రరాజ్యానికి వెళ్లి అక్కడే శాశ్వతంగా స్థిరపడాలనుకునే వలసదారులకు అమెరికా పర్మనెంట్ రెసిడెంట్ కార్డులను ఇస్తుంటుంది. అయితే ఒక్కో దేశానికి నిర్దిష్ట సంఖ్యలో మాత్రమే వీటిని జారీచేస్తుంటారు. మొత్తం దరఖాస్తుల్లో ఒక్కో దేశానికి కేవలం 7 శాతం మాత్రమే కేటాయించాలన్నది ప్రస్తుత విధానం. దీనిపై అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ డైరెక్టర్ సీనియర్ అడ్వైజర్ డగ్లస్ రాండ్ తాజాగా స్పందించారు. ఇమ్మిగ్రేషన్ చట్టాల ప్రకారం అమెరికా ఏటా 2,26,000 ఫ్యామిలీ ప్రిఫరెన్స్, 1,40,000 ఉపాధి ఆధారిత గ్రీన్‌కార్డులను జారీ చేసేందుకు వీలుంటుందని తెలిపారు. ఇందులో ఒక్కో దేశానికి 7 శాతం అంటే కేవలం 25,620 గ్రీన్ కార్డులను జారీ చేస్తారని పేర్కొన్నారు. చిన్న దేశాలకు ఈ కోటా సరిపోతుంది. కానీ భారత్, చైనా, మెక్సికో, ఫిలిప్పీన్స్ వంటి దేశాల నుంచి ఈ కార్డుల కోసం విపరీతమైన పోటీ ఉంటుంది. ఏటా లక్షల మంది వీటి కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. దేశాల వారి కోటా కారణంగానే వారు శాశ్వత నివాస పత్రాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూడాల్సి వస్తుంది. దీన్ని అమెరికా కాంగ్రెస్ మాత్రమే మార్చగలదు. కార్డుల జారీపై కోటాను స్థిరంగా ఉంచారు. కానీ డిమాండ్ మాత్రం ఏటేటా పెరుగుతోంది. అలాంటప్పుడు పరిమితులకు లోబడి డిమాండ్‌కు అనుగుణంగా గ్రీన్ కార్డుల జారీని పెంచడంపై కాంగ్రెస్ పునరాలోచన చేయాలి అని రాండ్ సూచించారు. గ్రీన్ కార్డుల జారీని వేగవంతం చేసేందుకు అధికార డెమొక్రటిక్ పార్టీ ఇటీవల అమెరికా కాంగ్రెస్‌లో 2023 పౌరసత్వ బిల్లు ప్రవేశపెట్టింది. గ్రీన్ కార్డుల జారీకి దేశాల వారీ కోటాలు వల్ల మునుపటి సంవత్సరాల్లో ఎవరికీ కేటాయించకుండా మిగిలిపోయిన గ్రీన్ కార్డులను వలసదారుల సంతానికి, భార్యలు లేదా భర్తలకు మంజూరు చేయడం ద్వారా వారి కుటుంబాలకు ఏకం చేయాలని సిఫార్సు చేసింది. కుటుంబాల వలసకు దేశాలవారీ కోటాలను పెంచాలని ప్రతిపాదించింది. ఈ బిల్లు ఆమోదం పొందితే లక్షలాది మంది భారతీయులతో పాటు మెక్సికన్, చైనీస్ దేశస్థులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ప్రవాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సమీర్ వాంఖడేకు హైకోర్టులో తాత్కాలిక ఉపశమనం

**ముంబయి, మే 19:** నార్కోటిక్స్ బ్యూరో జాయింట్‌డైరెక్టర్ సమీర్ వాంఖడేకు బాంబే హైకోర్టులో ఊరట లభించింది. బాలివుడ్ నటుడు షారూఖ్‌ఖాన్‌కుమారుడు ఆర్యన్‌ఖాన్ అరెస్టుకేసులో 25 కోట్లు లంచం డిమాండ్‌చేసారన్న అభియోగాలపై సిబిఐ ఆయన్ను విచారిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై వాంఖడే బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. సిబిఐ దాఖలుచేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దుచేయాలని కోరుతూ దాఖలుచేసి పిటిషన్‌పై బాంబే హైకోర్టు ఆయనకు రక్షణాత్మక ఉత్తర్వులు జారీచేసింది. డ్రగ్స్ క్రూయిజ్‌కేసులో ఆర్యన్‌ను తప్పించేందుకుగాను 25కోట్లు లంచం అడిగారని ఆయనపై ఆరోపణలు వచ్చినసంగతి తెలిసిందే. హైకోర్టు వెకేషన్ బెంచ్‌పై ఈ పిటిషన్ విచారణకు వచ్చింది. ఎలాంటి విచారణలేకుండా తనను అరెస్టుచేయకుండా ఉత్తర్వులు జారీచేయాలనిఅభ్యర్థించిన వాంఖడేకు బాంబే హైకోర్టు ఊరటనిచ్చింది. నార్కోటిక్స్ బ్యూరోకాని, సిబిఐకానీ చేసిన ఆరోపణలకు సరైన ఆధారాలుచూపించకపోవడంతో ఆయన్ను ఐదురోజులపాటు ఎలాంటి అరెస్టు చేయవద్దని ఆదేశించింది. అంతేకాకుండా సరైన వేదికను ఆశ్రయించేందుకు ఆయనకు స్వేచ్ఛ ఉందని హైకోర్టు వెకేషన్‌బెంచ్ వెల్లడించింది. సిబిఐ అంతకుముందురోజే వాంఖడేకు సమన్లు జారీచేసింది. అయితే వాంఖడే సిబిఐ ఎదుట హాజరుకాలేదు. హైకోర్టునాశ్రయించడంతో ఆయనకు ఊరటలభించింది.





# 1,100యేళ్లనాటి బైబిల్‌కు రూ.314 కోట్లు

**న్యూయార్క్, మే 19:** కోడెక్స్ సాసూన్ అనే హిబ్రూ బైబిల్ ప్రపంచంలోనే అతి పురాతనమైన బైబిల్‌లలో ఒకటి. 1,100 ఏళ్లనాటి ఈ బైబిల్‌ను న్యూయార్క్‌లో అమ్మకానికి పెడితే రూ.314 కోట్ల ధర పలికింది. చేతితో రాసిన ఈ బైబిల్ వేలంలో ప్రపంచంలోనే అత్యధిక ధర పలికిన రాతపత్రుల్లో ఒకటిగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. రొమేనియాలో అమెరికా మాజీ రాయబారి ఆల్ఫ్రెడ్ బి.మోసెస్ దీన్ని కొనుగోలు చేశారు. ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌లో ఉన్న మ్యూజియం ఆఫ్ జ్యూయిష్ పీపుల్‌కు ఈ బైబిల్‌ను విరాళంగా ఇచ్చారు. క్రీస్తు శకం 880 నుంచి 960 మధ్య కాలంలో దీన్ని రాసి ఉంటారని చరిత్రకారులు అంటున్నారు. రాతపత్రుల్లో 2021లో అమెరికా రాజ్యాంగం దాదాపు రూ.400 కోట్లకు పైగా ధర పలికింది. లియోనార్డో డావిన్సీ రాసిన కోడెక్స్ లీసెస్టర్ 1994లో జరిగిన వేలంలో అప్పట్లోనే రూ.300 కోట్లకు పైగా అమ్ముడుపోయింది.

# మూడు దేశాల పర్యటనకు ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మే 19:** ప్రధాని నరేంద్రమోడీ మరో విదేశీ పర్యటనకు బయల్దేరారు. తాజా పర్యటన 3 దేశాల్లో సాగనుంది. ఈ పర్యటన కోసం ప్రధాని మోడీ కొద్దిసేపటి కిందట దేశ రాజధాని ఢిల్లీ నుంచి బయల్దేరారు. విదేశీ పర్యటనలో భాగంగా మోడీ జపాన్‌లోని హిరోషిమా నగరంలో జరిగే జి7, క్వాడ్ సదస్సులలో పాల్గొంటారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో ద్వైపాక్షిక సమావేశాలల్లో పాల్గొంటారు. పాపువా న్యూగినియాలో నిర్వహించే ఫోరం ఫర్ ఇండియా పసిఫిక్ ఐలాండ్స్ కోపరేషన్ శిఖరాగ్ర సమావేశానికి కూడా ప్రధాని మోడీ హాజరు కానున్నారు. హిరోషిమా పర్యటనలో భాగంగా భారత జాతిపిత మహాత్మాగాంధీ ప్రతిమను మోడీ ఆవిష్కరించనున్నారు. తన పర్యటనలో భాగంగా మోడీ 40కిపైగా సమావేశాల్లో పాల్గొంటారు. రెండు డజన్ల మందికి పైగా ప్రపంచ నేతలతో ఈ సదస్సుల్లో సమావేశం కానున్నారు. ఇందులో కొన్ని ద్వైపాక్షిక సమావేశాలు కూడా ఉన్నాయి. హిరోషిమా నగరంలో జరిగే క్వాడ్ సదస్సుకు భారత ప్రధాని మోడీతో పాటు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఆతిథ్య దేశం జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ కూడా హాజరు కానున్నారు. ప్రధాని మోడీ విదేశీ పర్యటన షెడ్యూల్‌ను పరిశీలిస్తే ఈ నెల 19 నుంచి 21 వరకు జపాన్‌లో వివిధ కార్యక్రమాలకు హాజరు కానున్నారు. ప్రధాని మోడీ విదేశీ పర్యటన షెడ్యూల్‌ను పరిశీలిస్తే ఈ నెల 19 నుంచి 21 వరకు జపాన్‌లో వివిధ కార్యక్రమాలకు హాజరు కానున్నారు. అనం తరం ఈ నెల 22న పాపువా న్యూ గినియాలో ఎఫ్ఐపిఐసి సదస్సులో పాల్గొం టారు. తన పర్యటన చివరిలో ఆస్ట్రేలియా చేరుకుంటారు. ఈ నెల 23న ఆస్ట్రేలియా ప్రధానితో చర్చలు, ప్రవాస భారతీయులను కలిసే కార్యక్రమాలకు హాజరవుతారు.

# ప్రపంచదేశాల్లో 68.87 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.77 లక్షలకు చేరుకున్న వైరస్ మరణాలు

**జెనీవా, మే 19:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.87 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.77 లక్షలమంది చనిపోయారు. మరో 38,546 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 66.10 కోట్లకుపైగా నమోదుకాగామరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.57 లక్షలమందిచనిపోయారు. మరో 5871 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.51 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.90 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.64 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.32 లక్షలమందిచనిపోయారు. మరో 6313 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.42 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.72 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. మరో 15,605 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.09 కోట్లకుపైగా ఉంటే మరో 14.77 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లమంది కరోనాబారినపడి 13.55 లక్షలమంది చనిపోయారు. మరో 10,123 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,57,035 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# అదానీ హిండెన్‌బర్గ్ కేసులో సెబీ దర్యాప్తు సహేతుకమే



## హిండెన్‌బర్గ్‌పై ఎలాంటి ఆధారాల్లేవు - సుప్రీంకు నిపుణుల కమిటీ నివేదిక

**న్యూఢిల్లీ, మే 19:** ఆదాని హిండెన్‌బర్గ్ వ్యవహారంపై సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల ప్యానెల్ క్లీన్ చిట్ ఇచ్చింది. సెబి పరంగా ఎలాంటి చట్టపరమైన వైఫల్యాలు లేవని నిపుణుల కమిటీ తేల్చింది. అంతేకాకుండా ఆదానిగ్రూప్‌పై హిండెన్‌బర్గ్‌చేసిన ఆరోపణలు నిరాధారమైనవని సుప్రీం నియమిత కమిటీ తేల్చిచెప్పింది. స్టాక్ ధరల్ని కూడా పెంచి చూపించినట్లు, అదాని గ్రూపన అవకతవకలకు పాల్పడినట్లు కూడా ఎలాంటి ఆధారాలు లభించలేదని వెల్లడించింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల పెట్టుబడుల్లోకూడా ఎలాంటి మోసాలు జరగలేదని తేల్చింది. హిండెన్‌బర్గ్ రిపోర్టు వెలువడేందుకు కొన్ని రోజుల ముందు మాత్రం ఆదానిగ్రూప్ స్టాక్స్‌లో షార్ట్‌పొజిషన్లు పెరిగాయని చెప్పింది. ఇందులోధరల అవకతవకలకు సంబంధించి కూడా సెబీ వైఫల్యం అని ఒక నిర్ధారణకు రావడం అసాధ్యమని నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చింది. నందన్ నీలేకని సహా పలువురుప్రముఖులు ఎందరో ఉన్నారు. ఈ నిపుణల కమిటీ నిర్ణయంతో ఆదానికి ఊరట లభించింది. ఈ ఏడాదిజనవరి 24న హిండెన్‌బర్గ్ రీసెర్చి రిపోర్టు విడుదలచేసింది. ఆదానిగ్రూప్ స్టాక్ మార్కెట్లలో మోసాలకు పాల్పడుతోందని, కృత్రిమంగా షేర్లధరలను పెంచుతోందని ఆరోపించింది. దీన్ని ఖండించిన ఆదానిగ్రూప్ ఇన్వెస్టర్లలో తిరిగి విశ్వాసం నింపేప్రయత్నంచేసింది. కానీ ఇన్వెస్టర్లు విశ్వసించలేదు. దీనితోగ్రూప్‌షేర్లు దారుణంగా క్షీణించాయి. సుమారు 12 లక్షలకోట్లవరకూ నష్టపోయింది ఆ తర్వాత ఇపుడిపుడే పుంజుకుంటున్నది. ఇపుడు సుప్రీం కోర్టుకు సమర్పించిన నివేదికలో నిపుణుల కమిటీ ఎలాంటి ఆధారాలు లేవని తేల్చడంతో ఆదాని గ్రూప్‌లోని అనుబంధ కంపెనీల షేర్లు కూడా ఒక్కసారిగా జంప్ అయ్యాయి. గౌతమ్ ఆదానికి చెందిన గ్రూప్ స్టాక్ మార్కెట్లలో అవినీతికి ప్పాలడినట్లు చేసిన ఆరోపణలకు ఎక్కడా ఆధారాలు లేవని, సెబీ నియమిత దర్యాప్తు కూడా సజావుగానే కొనసాగించిందని తేల్చింది. కమిటీ ముందుకుసెబీ సుదీర్ఘ వివరణ ఇచ్చింది.

నిపుణుల కమిటీ తమ నివేదికలో ఎలాంటికృత్రిమ ట్రేడింగ్‌జరగలేదని, లేదా వాష్‌ట్రేడ్స్ వంటివికూడా జరిగినట్లు ఆధారాలు లేవని, ఆదాని షేర్లు బహుళ పర్యాయాలు ఇలాంటి అవకతవకలకు పాల్పడినట్లు కూడా రుజువుల్లేవని వెల్లడించింది. అలాగే కనీస పబ్లిక్‌షేర్‌హోల్డింగ్‌పైనా సెబీ వైఫల్యం ఉన్నట్లు నిర్ధారించలేదని, ఎలాంటి ఉల్లంఘనలు లేవని కమిటీ వివరించింది. కమిటీ సభ్యులుగా జస్టిస్ ఎఎం సప్రే, రిటైర్డ్ బాంబే హైకోర్టు జడ్జి జస్టిస్ జెపిదేవాదర్, మాజీ ఎస్‌బిఐ ఛైర్మన్ ఒపి భట్, మాజీ ఐసిసిఐబ్యాంకు చీఫ్ కెవికామత్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నందన్ నీలేకని, స్టాక్ మార్కెట్ల నిపుణుడు సోమశేఖర్ సుందరేశణలు ఉన్నారు. సుప్రీం కోర్టు గతంలోసెబీకి తన విచారణను ఆగస్టు 14వ తేదీలోపు పూర్తిచేయాలని ఆదేశించింది. హిండెన్‌బర్గ్ ఆరోపణలపై సవివరణ నివేదిక అవసరం అవుతుందని సూచించింది.

# అణుభూమిలో అగ్రభేటీ



**వాషింగ్టన్, మే 19:** మానవాళి చూసిన మొదటి అణు మారణహోమ క్షేత్రం హిరోషిమా! రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా ఆగ్రహానికి గురవడంతో అణు దాడి కారణంగా జపాన్‌లోని ఈ పట్టణంలో నాడు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. దాని తాలూకు దుష్ప్రభావాలతో ఇప్పటికీ అక్కడ అనారోగ్యంతో అనేక మంది జీవితాలు బలవుతున్నాయి. ఈ పట్టణం వేదికగా జి7 దేశాల శిఖరాగ్ర సదస్సు శుక్రవారం ఆరంభంకాబోతోంది. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో అమెరికా, జపాన్, జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీ, కెనడా దేశాల అధినేతలు పాల్గొంటారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, చైనా దూకుడు, మానవాళికి కృత్రిమ మేధ సవాళ్లపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. ప్రపంచ ఆర్థిక సంక్షోభం కూడా ప్రస్తావనకు రావొచ్చు. జపాన్ ప్రధాని కిషిద సొంతూరు హిరోషిమానే. ప్రస్తుత ఘర్షణాత్మక వాతావరణంలో అణ్వస్త్రాల విషయంలో అన్ని దేశాలు స్వీయనియంత్రణతో, సంయ మనంతో వ్యవహరించాలని ఆయన జి7 వేదికగా నొక్కి చెప్పబోతున్నారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఇప్పటికే జపాన్ చేరుకున్నారు. జపాన్‌తో సునాక్ పలు వాణిజ్య ఒప్పందాలు కూడా చేసుకున్నారు. భారత్, ఆస్ట్రేలియా, బ్రెజిల్, ఇండోనేషియా, దక్షిణ కొరియా, వియత్నాంలాంటి మరికొన్ని దేశాల అధినేతలు జి7 సదస్సుకు ప్రత్యేక ఆహ్వానితులుగా వస్తున్నారు. భారత్ తరఫున ప్రధాని మోడీ హాజరవుతున్నారు. ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ ఇంధన సంస్థ, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచబ్యాంకు, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థల నాయకులు సదస్సులో పాల్గొంటారు. ఆస్ట్రేలియాలో రద్దయిన క్వాడ్ సదస్సును జి7 సమావేశాల సందర్భంగా జపాన్‌లోనే నిర్వహించాలనుకుంటున్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతోపాటు వాణిజ్యపరంగా, తైవాన్ విషయంలో చైనా దూకుడును కట్టడి చేయటంపై, కృత్రిమ మేధతో తలెత్తే ముప్పులపై జి7 సదస్సులో ప్రధానంగా చర్చ జరిగే అవకాశముంది. రష్యాపై ఆంక్షలను మరింత పెంచాలని అమెరికా కోరుకుంటోంది. యుద్ధంలో ఉక్రెయిన్‌కు అమెరికా సారథ్యంలోని నాటో దేశాలన్నీ ఆర్థికంగా, ఆయుధపరంగా సాయం అందిస్తున్నా ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీలు మనస్ఫూర్తిగా సహకరించటం లేదనే అనుమానాలున్నాయి. యుద్ధ విరమణ దిశగా ఈ సమావేశంలో ఏమైనా చర్చిస్తే అది సంచలనమే అవుతుంది. అనేక దేశాల్లో చైనా ఆర్థిక దూకుడును, పెత్తనాన్ని తగ్గించాలని అమెరికా భావిస్తోంది. చైనాతో పోరులో తైవాన్‌కు అండగా నిలవాలనుకుంటోంది కూడా. జి7 దేశాలది పైకి ఒకే భావజాలంగా కనిపిస్తున్నా, చైనా విషయంలో విభేదాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఫ్రాన్స్ ఈ విషయాన్ని బహిరంగంగానే వ్యక్తం చేస్తోంది. తైవాన్, చైనా గొడవలతో తమకు సంబంధం లేదని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇటీవలే ప్రకటించారు. అమెరికా ఎలా చెబితే అలా నడుచుకోవటానికి తాము వారి బానిసలమేమీ కాదని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి అతిథులుగా వస్తున్న బ్రెజిల్, భారత్, ఇండోనేషియాలుకూడా రష్యాపై ఆంక్షల విషయంలో నాటోతో కలిసి రావటం లేదు. కాబట్టి రష్యా, ఉక్రెయిన్, చైనాలపై ఏకాభిప్రాయం అంత సులభం కాకపోవచ్చు. కృత్రిమ మేధ నష్టాల విషయంలో మాత్రం అన్ని దేశాలు ముక్తకంఠంతో ఓ ప్రకటన చేసే అవకాశం ఉంది.



# లేడీసింగం మృతిపై అనుమానాలు

**గౌహతి, మే19:** అస్సాంకు చెందిన మహిళా పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్, లేడీ సింగంగా గుర్తింపు పొందిన జున్మణి రాభా మృతి పలు అనుమానాలను రేకిత్తిస్తోంది. ఆ సందేహాలను బలపరిచేలా ఇప్పటికే ఓ ఆడియో, వీడియో క్లిప్ వైరల్ కాగా, వైద్యులు ఇచ్చిన పోస్ట్‌మార్టం నివేదిక మరింత చర్చనీయాంశంగా మారింది. ముందస్తు పథకం ప్రకారమే ఈ ఘటన జరిగి ఉండవచ్చనే అనుమానం అందులో వ్యక్తమైంది. నివేదికలో వైద్యులు పేర్కొన్న వివరాల ప్రకారం ఆమె శరీరంపై పలు చోట్ల, తల వెనుక భాగంలో గాయాలున్నాయి. ప్రమాదం తర్వాత మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించగా అది పూర్తిగా బిగుసుకుపోయిన స్థితిలో ఉంది. సాధారణంగా ఒక మనిషి చనిపోయిన కొన్ని గంటల తర్వాత శరీరం అలా మారుతుంది. ఘటనాస్థలం నుంచి వెలుగులోకి వచ్చిన దృశ్యాల్లో ప్రమాదం సమయంలోనే ఆమె శరీరం బిగుసుకుపోయిందని తెలుస్తోంది. కాళ్లు, చేతులు వాటి జాయింట్స్ వద్ద రాసుకుపోయిన గాయాలు, నుదురు ఎడమవైపు భాగంలో లోతుగా గాయం ఏర్పడింది. తల వెనుకవైపు ఎముక విరిగి ఉంది. ఛాతి, పొత్తికడుపు మధ్యభాగంలో ఎర్రగా కందిపోయిన గాయాలున్నాయి. రక్తస్రావం, షాక్ వల్ల గుండె, శ్వాస వ్యవస్థల వైఫల్యంతో మరణం సంభవించింది. వాటికి పొత్తికడుపు, మెదడులో గాయాలు తోడయ్యాయి అని వైద్యులు నివేదికలో చివరిగా ఒక అంచనాకొచ్చారు. ఇదంతా పక్కా ప్రణాళిక ప్రకారం జరిగిన ఘటన కావడానికి ఆస్కారం ఎక్కువ. ఆ గాయాలు ట్రక్కు ఢీకొనడం వల్లజరిగినవిగా కనిపించడం లేదని పేర్కొన్నారు. అలాగే ఘటనా స్థలం దృశ్యాలను బట్టి ఆమె కారు ఎయిర్‌బ్యాగ్స్ తెరుచుకుని ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఛాతి, పొత్తికడుపు వద్ద గాయాల తీవ్రత తక్కువగా ఉంటుందని తెలిపారు. లేడీసంగం, దబాంగ్ కాప్‌గా పేరు తెచ్చుకున్న మహిళా ఎస్సై జున్మణి రాభా తెల్లవారుఝామున కారు ప్రమాదంలో మృతి చెందారు. ఆమె ప్రయాణిసునతన్న ప్రైవేట్ కారును నగావ్ జిల్లా పరిధి జఖలాబంధా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ కంటైనర్ ట్రక్కు ఢీకొన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదానికి కొన్ని గంటల ముందే జున్మణిపై దోపిడీ కేసు నమోదు కావడం గమనార్హం. ప్రమాదం జరిగిన సమయంలో ఆమె ఎటువంటి సెక్యూరిటీ, యూనిఫాం లేకుండా ప్రేవేట్ కారులో ఒంటరిగా ఎందుకు వెళుతున్నారనేది తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఈ రోడ్డు ప్రమాదం వెనుక ఒక నకిలీ బంగారం సిండికేట్ హస్తం ఉందని, ఆ సిండికేట్ వ్యక్తుల్ని రక్షించేందుకు పోలీసు విభాగానికి చెందిన కొందరు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఈ కేసుకు సంబంధించిన సాక్ష్యాలను మాయం చేసే యత్నంలో ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయని కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయి.

# టపాసుల తయారీ ఫ్యాక్టరీలో పేలుడు

## ఘటనపై సవివరమైన నివేదిక ఇవ్వండి

### బెంగాల్ సిఎస్, డిజిపికి హక్కుల సంఘం నోటీసు

**న్యూఢిల్లీ, మే 19:** అక్రమంగా నిర్వహిస్తున్న టపాసుల తయారీ ఫ్యాక్టరీలో సంభవించిన పేలుడులో తొమ్మిది మంది కార్మికులు మృతి చెందిన సంఘటనపై సవివరమైన నివేదిక అందజేయాల్సిందిగా పశ్చిమబెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపికి జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) నోటీసులు జారీ చేసింది. ఇటీవల తూర్పు మిడ్నాపూర్ జిల్లా ఖాదికుల్ గ్రామంలోని అక్రమంగా నిర్వహిస్తున్న టపాసుల తయారీ కేంద్రంలో పేలుడు సంభవించి తొమ్మిది మంది కార్మికులు మృత్యువాత పడిన సంగతి విదితమే. టపాసుల తయారీ ఫ్యాక్టరీ యజమానితో పోలీసులు కుమ్మక్కయ్యారని గ్రామస్థులు పోలీసులపై ఘర్షణకు దిగారు. ఫ్యాక్టరీలో పేలుడు సంభవించినప్పుడు 15 మంది కార్మికులు పనిచేస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. టపాసుల తయారీతోపాటు యజమాని ఫ్యాక్టరీలో బాంబులు తయారుచేస్తున్నాడని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని, చర్యలు తీసుకుంటే ఇంతటి ఘోరం జరిగేది కాదన్నారు.

# బిజెపికి కర్ణాటక ఓటమి భయంతోనే మాపై కేసులు!

## బీహార్ డిప్యూటి సిఎం తేజస్వియాదవ్




**పాట్నా, మే 19:** కర్ణాటకలో ఓటమి తర్వాత వచ్చే ఏడాది బీహార్‌లో కూడా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, అందువల్లనే తమను బిజెపి కేంద్ర ప్రభుత్వం టార్గెట్‌చేస్తోందని ఆర్జెడి అధ్యక్షుడు, డిప్యూటి సిఎం తేజస్వియాదవ్ పేర్కొన్నారు. తన తల్లిరబ్రీదేవిని ఐదు గంటలపాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ప్రశ్నించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం రాజకీయ లబ్ధికోసమే మమ్మల్ని టార్గెట్‌చేసారని కర్ణాటక ఓటమి తర్వాత ఇపుడు బీహార్‌లో భయపడుతున్నారని బిజెపిపై తేజస్వి పరోక్ష విమర్శలుచేసారు. భవిష్యత్తులోకూడా తనను కేసుల్లో ఇరికించే అవకాశం ఉందన్నారు. కానే అవేమీ తాను లక్ష్యపెట్టనని తాను చిత్తశుద్ధితో ఉన్నానని, ఎలాంటి విషయంలో కూడా భయపడనని అన్నారు. ల్యాండ్‌ఫర్ జాబ్ కుంభకోణంలో మనీలాండరింగ్ అభియోగాలు నమోదుచేయడంతో ఇడి ఎదుట రబ్రీదేవి హాజరయ్యారు. ఇడి అధికారులు ఆమెను సుమారు ఐదు గంటలకుపైగా విచారణచేసారు. ఆర్జేడి అధినేత లాల్లూప్రసాద్ యాదవ్ సతీమణి, మాజీ సిఎం రబ్రీదేవినుంచి వారు వాంగ్మూలం నమోదుచేసారు. రబ్రీదేవి పిల్లలు బీహార్ డిప్యూటిసిఎం తేజస్వియాదవ్, కుమార్తెలు మీసాభారతి, చందా యాదవ్, రాగిణి యాదవ్‌లను కూడా ఇడి అధికారులు ప్రశ్నించారు. అంతేకాకుండా ఏజెన్సీ కోటిరూపాయల లెక్కలుతేలని సొమ్మునుకూడా స్వాధీనంచేసుకున్నారు. అలాగే సోదాల్లో 600 కోట్ల విలువైనపత్రాలనుకూడా సాధించినట్లు తేలింది. లాలూయాదవ్ రైల్వే మంత్రిగా ఉన్న కాలంలో 2000వ సంవత్సరంలో ఈ కుంభకోణం జరిగిందని సిబిఐ, ఇడి అధికారులు చెపుతున్నారు. సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇడి అధికారులు కూడామనీలాండరింగ్ ఆరోపణలపై కేసులునమోదుచేసారు. 2004నుంచి 2009 మధ్యకాలంలో అనేకమందిని జూనియర్‌స్థాయిల్లోనియమించారని, భారతీయ రైల్వేల్లో వివిధజోన్లలో వీరి నియామకాలు జరిగాయని, అందుకుప్రతిగా వారంతా కూడా యాదవ్‌కుటుంబసభ్యులకు భూములు రాసిచ్చారని సిబిఐ, ఇడి అభియోగాలున్నాయి. ఉద్యోగాలన్నింటినీ ముంబయి, జబల్‌పూర్, కోల్‌కత్తా, జైపూర్, హాజిపూర్ జోన్లలోనే నియమించినట్లు తేలింది. క్విడ్‌ప్రోకో కింద అభ్యర్థులు నేరుగా లేదా వారి కుటుంబసభ్యులపేరిట భూములు విక్రయించినట్లు రికార్డులు రూపొందించారని, అందులోనూ అత్యధిక డిస్కౌంట్ రేట్లకే భూములు అప్పగించినట్లు సిబిఐ గుర్తించింది. అప్పటి మార్కెట్‌ధరల్లో కేవలం నాలుగు,ఐదోవంతు ధరలకు మాత్రమే వీరికి అమ్మినట్లు రికార్డులుచూపించారని సిబిఐ అభియోగపత్రాలునమోదుచేసింది. తేజస్వియాదవ్ వీటన్నింటినీ ఖండించారు. తన తండ్రికి ఉద్యోగ నియామకాలపరంగా ఎలాంటి అధికారాలు లేవని, అందులోనూ ఎలాంటి అనుచిత లబ్ధిని ఆశించి ఇచ్చే నియామకాలకు ఆయనకు ఎలాంటి అధికారాల్లేవన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 864, మృతులు ముగ్గురు

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,84,923

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 864 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,84,923 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,44,013 మంది కోలుకోగా 9092 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,818చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68, 656కి చేరగా,80, 19,550మంది వరకు కోలుకున్నారు.

# సుప్రీం న్యాయమూర్తిగా విశ్వనాథన్ బాధ్యతల స్వీకారం



**న్యూఢిల్లీ, మే 19:** సీనియర్ న్యాయవాది కల్పతి వెంకటరామన్ విశ్వనాథన్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా శుక్రవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. ఈ స్థాయిని చేరుకోడానికి ఆయన జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. విశ్వనాథన్ సుప్రీం కోర్టు చీఫ్‌జస్టిస్ అయ్యే అవకాశం కూడా ఉంది. జస్టిస్ జెబి పార్థీవాలా 2030 ఆగస్టు 11వ తేదీ పదవీవిరమణ చేస్తారు. ఆ తర్వాత ఆయన స్థానంలో విశ్వనాథన్ 2031 మే 25వ తేదీవరకూ కొనసాగుతారు. 1988 లోనే తమిళనాడునుంచి ఢిల్లీకి వచ్చి సుప్రీంకోర్టు న్యాయవాదిగా ప్రాక్టీసుచేసారు. దక్షిణఢిల్లీలోని ఆర్‌కెపురంలో ఒకగదిని అద్దెకు తీసుకుని అక్కడినుంచే సుప్రీంకు వెళ్లేవారు. తమిళనాడునుంచి న్యాయవాదుల బార్‌అసోసియేషన్‌నుంచి సుప్రీం న్యాయమూర్తిగా వెళుతున్న వారిలో వరుసగా నాలుగో వ్యక్తి అని చెప్పవచ్చు.

ఎస్ఎంసిక్రి, యుయులలిత్; పిఎస్ నరసింహాల తర్వాత ఇపుడువిశ్వనాథన్ నాలుగో న్యాయమూర్తిగా వచ్చారు. 57 ఏళ్ల విశ్వనాథన్ తమిళనాడులోని పొల్లాచ్చి పట్టణానికి చెందిన వారు. కోయంబత్తూరు న్యాయకళాశాలలో ఆయన ఐదేళ్ల లాకోర్సు చదివారు. ఆయన తండ్రి కోయంబత్తూరులోనే పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా పనిచేసారు. సీనియర్ న్యాయవాది కెకెవేణుగోపాల్‌వద్ద 1990 నుంచి 95 వరకూ జూనియర్‌గా పని చేసారు.

## 26నుంచి గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



**తిరుపతి,మే19 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 26 నుంచి జూన్ 3వ తేదీ వరకువైభవంగా జరగనున్నాయి. మే 25 సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా ప్రతిరోజు ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు అలాగే రాత్రి 7నుంచి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయి. 26న ధ్వజారోహణం, పెద్దశేష వాహనం, 27న చిన్నశేషవాహనం, హంస వాహనం, 28న సింహ వాహనం,ముత్యపుపందిరి వాహనం, 29న కల్పవృక్షవాహనం, సర్వభూపాల వాహనం, 30న మోహిని అవతారం, గరుడవాహనం, 31న హనుమంతవాహనం, గజ వాహనం, జూన్ 1న సూర్యప్రభవాహనం, చంద్ర ప్రభవాహనం, 2న రథోత్సవం, అశ్వవాహనం, 3న చక్రస్నానం, ధ్వజారోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్ , దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక , భక్తి సంగీత , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# ఎంపి అవినాష్ తల్లికి కర్నూల్లో చికిత్స

## సిబిఐ విచారణ విషయంతో అందరి దృష్టి అతనివైపే!

### లక్ష్మమ్మ ఆరోగ్యం నిలకడగా ఉందంటున్న విశ్వభారతి వైద్యులు

**కర్నూలు, మే 19, ప్రభాతవార్త :** కడప ఎంపీ అవినాష్ రెడ్డి తల్లి లక్ష్మమ్మకు కర్నూలు నగరంలో వైద్యం అందిస్తున్నారు. గుండె నొప్పితో బాధపడుతున్న ఆమెను కర్నూలు నగరంలోని విశ్వ భారతి ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ వైద్యం అందించాక ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఎంపీ అవినాష్ రెడ్డి అన్న పేరు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ ఉన్న విషయం తెలిసిందే. ఏపీ సీఎం వైయస్ జగన్ చిన్నాన్న వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి ఉన్నాడన్న అభియోగాలకు సిబిఐ బలం చేకూర్చుతోంది. ఈ నేపథ్యంలో అవినాష్ ను సిబిఐ వరుసగా విచ్చేరిస్తోంది. తాజాగా ఆయన విచారణకు హాజరు కావలసి ఉండగా తన తల్లికి ఆరోగ్యం బాగోలేదని సిబిఐకి లేఖ రాసి విచారణకు గైర్హాజరయ్యారు. ఈ విషయంపై అటు సిబిఐ అధికారులు ఇటు మీడియా తీవ్రంగా స్పందించింది. ఆయన విచారణను తప్పించుకునేందుకు ఇలాంటి కారణం చూపుతున్నాడటూ అనుమానించారు. ఆ మేరకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన అవినాష్ వాహనాలను సిబీఐ అధికారులు, మీడియా ప్రతినిధులు వెంబడించారు. ఒక దశలో అవినాష్ అనుచరులు మీడియా వాహనాలపై దాడి చేసి వాహనాలకు నష్టం కలిగించడంతో, పాటు మీడియా ప్రతినిధులను దుర్భాషలాడుతూ దాడి చేశారు. ఈ క్రమంలో ఆయన తల్లి అనారోగ్య విషయం చాలా ఆసక్తికరంగా మారింది. ఆయన తల్లి లక్ష్మమ్మ పులివెందులలో ఉన్నారు. ఆమెకు ఉదయం చాతీలో నొప్పి వచ్చింది. వెంటనే పులివెందులలోని దినేష్ ఆసుపత్రికి ఆమెను తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం సూపర్ స్పెషాలిటీకి తరలించాలని సూచించారు. అయితే కడప జిల్లాలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ లేని కారణంగా ఆమెను హైదరాబాద్ తరలించాలని నిర్ణయించుకున్నారు. ఆ మేరకు అంబులెన్స్ లో ఆమెను తరలించే ప్రయత్నం ప్రారంభించారు. అదే క్రమంలో హైదరాబాద్ నుంచి అవినాష్ రెడ్డి పులివెందులకు బయలుదేరారు. ఆయన తల్లి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు కనుక్కుంటున్న అవినాష్ వైద్యుల సూచనలతో పులివెందుల నుంచి అంబులెన్స్ లో ఆమెను హైదరాబాద్ వైపు తీసుకురావాలని సూచించారు. అయితే తల్లి హైదరాబాద్ చేరుకునే వరకు ఓర్చుకోలేని ఆయన అంబులెన్స్ కు ఎదురు వెళ్లి మరింత త్వరగా ఆమె హైదరాబాద్ తీసుకురావాలని ప్రయత్నించాడు. అయితే అంబులెన్స్ లో ఉన్న వైద్యులు ఆమె పరిస్థితి దిగజారుతోందని చెప్పడంతో అప్పటికప్పుడు ఆమెను కర్నూలు నగరంలోని విశ్వభారతి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు అమ్మకు హుటాహుటిన వైద్యం అందించారు. అదే సమయానికి అవినాష్ కూడా ఆస్పత్రికి చేరుకొని వైద్యులతో సంప్రదింపులు జరిపి అక్కడే ఉన్నారు. కర్నూలు నగర శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్ తో పాటు ఇతర వైసీపీ నాయకులు హాస్పిటల్ వద్దకు చేరుకొని అవినాష్తో పాటు అక్కడే ఉన్నారు. సాయంత్రానికి లక్ష్మమ్మ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు చెప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాగా ఆమె ఎన్ని రోజులు ఆస్పత్రిలో వైద్య పర్యవేక్షణలో ఉండాలని విషయం ఇంకా చెప్పలేదు. ఇది ఇలా ఉండగా సిబిఐ అధికారులు అవినాష్ను ఫాలో చేసి కర్నూలు ఆసుపత్రి వద్ద నుండి వెలు జరిగినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా అవినాష్ సిపిఐ విచారణ పై తీవ్ర ఆసక్తి నెలకొంది.



## జాతర తొలి శుక్రవారం తాతయ్యగుంట గంగమ్మకు మంత్రి రోజా సారె

**తిరుపతి,మే 19ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ జిల్లాల్లోనే అత్యంత ప్రాధాన్యత ఉన్న, తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి చెల్లెలుగా భక్తులను కరుణిస్తున్న తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర ముగిసిన తొలిశుక్రవారం ఉదయం రాష్ట్ర మంత్రి ఆర్కె రోజా సారెను సమర్పించారు. తిరుపతి ప్రజలనేగాక తెలుగురాష్ట్రాల్లో ఉన్న ప్రజలు,భక్తులను గంగమ్మతల్లి చల్లంగా చూడాలని వేడుకున్నారు. తన కుటుంబసభ్యులతో కలిసి పసుపు,కుంకుమ, పూలు,పళ్ళు, రవికె, పట్టుచీరల సారెను భక్తిశ్రద్ధలతో తీసుకువచ్చి ఆలయంలో అందజేశారు. ఆలయంలోనికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గంగమ్మ ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఆలయ ఇఒ మునికృష్ణయ్య అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బర్డ్‌ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,మే 19ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్టులలో బర్డ్ఆస్పత్రి ట్రస్ట్‌కు దాత విరాళాలందించారు. ఒరిస్సాకు చెందిన శివం కాండేవ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శుక్రవారం 10లక్షలు రూపాయలు డిడిని ఆ సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర టిటిడి పరిపాలన భవనంలో ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బర్డ్ ప్రత్యేక అధికారి డాక్టర్ రెడ్డప్పరెడ్డి పాల్గొన్నారు.



## నల్లధనాన్ని అరికట్టే చర్యలకు వైఎస్సార్సీ సంపూర్ణంగా మద్దతు

**విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త** నల్ల ధనాన్ని అరికట్టే చర యలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తుంది.
అందులో భాగంగానే 2000 నోట్లును రద్దు చేయాలన్న ఆర్‌బీఐ నిర్ణయిన్ని స్వాగతిస్తున్నాం అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పార్లమెంటరీ పార్టీ లీడర్ విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో తెలిపారు.

# అశేష జనవాహిని మధ్య సాగుతున్న లోకేశ్ యువగళం పాదయాత్ర

## లోకేశ్‌కు స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి

## టంగుటూరు శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన లోకేశ్

**బనగానపల్లెరూరల్,మే19,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర నంద్యాల నియోజకవర్గం నుండి బనగానపల్లె నియోజకవర్గంలోకి శుక్రవారం చేరుకున్నారు.బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని టంగుటూరు గ్రామ శివార్లలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం యువగళం పాదయాత్రను రాయపాడు విడిది కేంద్రం నుండి బనగానపల్లె నియోజకవర్గంలోని బనగానపల్లె మండల సరిహద్దు ప్రాంతమైన టంగుటూరు గ్రామం నుండి సాయంత్రం 4గంటలకు ప్రారంభమైంది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున టీడీపీ శ్రేణులతో కలిసి ఘనస్వాగతం పలికారు.అనంతరం పాదయా త్రను ప్రారంభించారు.టంగుటూరు గ్రామానికి చేరుకోగానే నారా లోకేశ్‌కు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.అదే విధంగా నారా లోకేశ్‌ను చూసేందుకు భారీగా రోడ్ల పైకి మహిళలు,వృద్ధులు,యువత పెద్దఎత్తున తరలివచ్చారు.ఇందులో భాగంగానే వారి సమస్యలను నారా లోకేశ్ దృష్టికి తీసుకువెళ్లారు.విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామ ప్రజలు నారా లోకేశ్‌కు విన్నవించుకున్నారు.ఈ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి నిత్యవసర వస్తువుల ధరలు,విద్యుత్ చార్జీలు,వంటగ్యాస్,నూనె వంటి వస్తువుల ధరలు ఆకాశన్నంటాయన్నారు.దీంతో సామాన్య ప్రజలు బతకడం చాలా కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ జగన్ అసమర్థన పాలనలో పన్నుల భారాన్ని,ప్రభుత్వ విధానాల గురించి అక్కడి ప్రజలకు నారా లోకేశ్ వివరించారు.అనంతరం రైతులతో సమావేశాన్ని నిర్వహించి మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు అవసరమయ్యే విత్తనాలు,ఎరువులు మరియు సేంద్రియ ఎరువుల వంటి వాటి ధరలను తగ్గిస్తామని హామీ ఇచ్చారు.అదే విధంగా అప్పలాపురం గ్రామంలో వడ్డెర సామాజిక వర్గంవారు యువనేత నారా లోకేశ్‌ను కలిసి వారి సమస్యలను విన్నవించుకున్నారు.ఏపీలో దాదాపు 40లక్షల మంది వడ్డెర కులస్తులు ఉన్నారన్నారు.గనులు,భవన నిర్మాణం రంగంలో కార్మికులుగా,ట్యాంకులు,బావులు,ఆనకట్టలు,రైల్వే వంతెనలు,వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నమన్నారు.1970 వరకు వడ్డెరులు ఎస్టీలుగా ఉండేవారని అన్నారు.ఆ తరువాత ఈ వడ్డెర సామాజిక వర్గాన్ని బీసీ ఏ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు.అనంతరామన్ కమిషన్ వడ్డెర విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలనే నివేదిక ఇస్తే దాన్ని ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడిన వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వారు కోరారు.వడ్డెర విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలన్నారు.వడ్డెరులకు ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలన్నారు.45 సంవత్సరాలు దాటిన వడ్డెరులకు పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు.ఈ సందర్భంగా యువనేత నారా లోకేశ్ స్పందిస్తూ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వడ్డెరులతోపాటు బీసీలకు కూడా తీరని ద్రోహం చేశారన్నారు.బీసీలకు చెందాల్సిన రూ.75,760కోట్ల సబ్‌ప్లాన్ నిధులను జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు.గత ప్రభుత్వంలో అమలుచేసిన సంక్షేమ పథకాలను జగన్ అధికారంలోకి వచ్చాక ఈ పథకాలన్ని కనుమరుగయ్యాయన్నారు.గత టీడీపీ ప్రభుత్వంలో ఆదరణ పథకం కింద రూ.964కోట్ల విలువైన పనిముట్లను 90శాతం సబ్సీడీ పై బీసీలకు అందించిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు.అదే విధంగా 2018 సంవత్సరంలో మొట్టమొదటిసారిగా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.147కోట్లను వడ్డెర సామాజిక వర్గానికి కేటాయించడం జరిగిందన్నారు.ఈ వైసీపీ ప్రభుత్వం ఎటువంటి నిధులు ఇవ్వకుండా కార్పొరేషన్లను కూడా నిర్వీర్యం చేసిందన్నారు.టీడీపీ అధికారంలోకి వచ్చాక సత్యపాల్ కమిటీ ఆధారంగా వడ్డెరులకు న్యాయం చేస్తామని నారా లోకేశ్ భరోసా కల్పించారు.అదే విధంగా వడ్డెరులకు చంద్రన్న బీమా పథకాన్ని కూడా వారికి అమలు చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం కైప గ్రామానికి చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన విడిది కేంద్రానికి చేరుకుని శుక్రవారం పాదయాత్ర ముగించారు.శనివారం బనగానపల్లె పట్టణానికి పాదయాత్ర చేరుకోనున్నది అక్కడ బహిరంగ సభలో ప్రసంగించనున్నారని బనగానపల్లె నియోజకవర్గ పార్టీ ప్రచార కార్యదర్శి మురళీధర్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి,బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి,బీసీ రామనాథరెడ్డి,మాజీ ఎమ్మెలే య్ తనయుడు బీసీ మనోహర్‌రెడ్డి,ఐ.వి.పక్కీర్‌రెడ్డి,కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి,నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి,అంబాల రామకృష్ణారెడ్డి,పి.వి.కుమార్‌రెడ్డి,టంగుటూరు శీనయ్య,రాయలసీమ సలాం,మౌళీశ్వరరెడ్డి,సంగు శంకేశ్వరరెడ్డి,మీరాపురం బత్తుల నారాయణరెడ్డి,వెంకటాపురం అమర్‌నాథ్‌రెడ్డి,వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్,టిప్‌టాప్ కలాం,కొణిదేల పుల్లారెడ్డి,ఎర్రబోలు పవన్‌కుమార్‌రెడ్డి,నాగేంద్రారెడ్డి,టీడీపీ పట్టణ అధ్యక్షులు ఖాసీంబాబు,నుశి విష్ణువర్ధన్‌రెడ్డి,బొబ్బల రామమద్దిలేటిరెడ్డి,కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి,పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి,మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి,గుళ్లదుర్తి హరి,శ్రీను,పట్టణ ఉపసర్పంచ్ బురాహనుద్దీన్,స్టోర్ ఖాసీం,మెకానిక్ సుభాన్,కార్పెంటర్ షబ్బీర్,ఖాదర్ బాషా,వెంకటాపురం గడ్డం నాగేశ్వరరెడ్డి,ఎర్రగుడి దొనపాటి భాస్కర్‌రెడ్డి,పసుపల షేక్షా,కొంగని శ్రీధర్,కొంగని విజయ్,సుధాకర్,సుబ్రహ్మణ్యం,మీరాపురం ఆర్‌సి నాగిరెడ్డి,బీసీ అభిమానులు,టీడీపీ నాయకులు,కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# అభివృద్ధిలో నాది ముందు చూపు... దోచుకోవడంలో జగన్ ది పక్క చూపు

## టిడిపి అధినేత చంద్రబాబు

**శృంగవరపుకోట, మే19 (ప్రభాత వార్త) :** అభివృద్ధిలో నాది ముందు చూపు, దోచుకోవడంలో జగన్ ది దొంగచూపు అని టీడీపీ పార్టీ అధినేత చంద్రబాబు తెలిపారు. ఎస్.కోటలో చంద్రబాబు రెండు రోజులు పర్యటనలో భాగంగా శుక్రవారం శిరికి గ్రిన్ సిటీలో దాసరి కులస్తులతో చంద్రబాబు ప్రత్యేకంగా ముఖాముఃసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పలువురు దాసరి కుల సంఘాల నేతలు దాసరి కులం వెనుకబాటుతనం గురించి, అన్ని కులాలు కంటే దాసరి కులం జీవనవిధానం, ఎస్సీ, ఎస్టీలుతో సమానమైన మాకు తగు రిజర్వేషన్లు కల్పించాలని, ప్రస్తుతం ఉన్న బీసీఏ నుంచి ఎస్టీ జాబితాలోకి చేర్చాలని, దాసరి కులస్తులను అన్ని రంగాల్లో ప్రత్యేక స్థానం కల్పించాలని అందుకు మీవంతు కృషి చేయాలని చంద్రబాబును కోరారు. అనంతరం టీడీపీ అధినేత చంద్రబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని అధికారంలోకి వచ్చిన వెంటనే ముందుగా దాసరి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక కృషి చేస్తానని అందుకు పార్లమెంటు ఆమోదం పొందేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో దాసరి కులస్తులు ఎన్నో ఏళ్లుగా వెనుక బాటుతనానికి గురై విద్య, ఉద్యోగ, ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని వారిని ఆదుకోవడం కర్తవ్యంగా బావిస్తున్నానని అధికారంలోకి రాగానే దాసరి కులస్తులకు న్యాయం చేస్తానన్నారు. ప్రస్తుతం జగన్‌రెడ్డి పరిపాలనలో సంక్షేమం దారితప్పిందని ఎక్కడ చూసినా అవినీతి, అరాచక, భూకబ్జాలకు పాల్పుడుతున్నారని తెలిపారు. యువతకు ఉద్యోగవకాశాలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. మద్యపాన నిషేధం అటుకెక్కిందని, ఇసుక దోపిడీ ఇలా అన్ని రకాలుగా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రాజ్యమేలుతుందని ఆరోపించారు. కొత్తవలసలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు భూములు కేటాయించానని, పతాంజలి సంస్థ ఏర్పాటుకు కూడా భూములు కేటాయించానని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని రద్దు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. బొడ్డవరలో జింధాల్ పరిశ్రమ రాకుండా అడ్డుపడ్డారన్నారు. ఖాళీగా ఎక్కడ భూములు కనపడితే అక్కడ జగన్ రెడ్డి కన్ను పడుతుందని, దోచుకోవడం, దాచుకోవడమే ఆయనకు తెలుసునన్నారు. ఈరోజు టీడీపీ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తుంటే జన సందోహం చూసి జగన్ రెడ్డికి నిద్ర పట్టడంలేదన్నారు. లోకేష్ బాబు పాదయాత్రతో జగన్ రెడ్డికి ముచ్చెమటలు పడుతున్నాయన్నారు. గడచిన నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేశారని ధనార్జనే ధ్యేయంగా జగన్ రెడ్డి పరిపాలన సాగించారని ఆరోపించారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం ఒక్క టీడీపీతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అందుకు మీ అందరి ఆశ్వీర్వాదం కావాలని చంద్రబాబు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ నేతలు, దాసరి కుల సంఘాల నేతలు, కుటుంబం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు ఓపియం స్మగ్లింగ్

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ఇద్దరు స్మగ్లర్లు

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** వేల కిలోమీటర్ల దూరంలో పాకిస్థాన్‌కు సరిహద్దులో వున్న రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు ఓపియం స్మగ్లింగ్ అవుతున్న ఘటన ఇది. రాజస్థాన్‌లో కొందరు స్మగ్లర్లు దర్జాగా ఓపియం పంట (గసగసాల పంట)ను సాగుచేస్తూ దానిని దేశ వ్యాప్తంగా అనేకచోట్ల పంపిణీ చేస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నారు. ఈ క్రమంలో రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు బతుకుదెరువు కోసం వచ్చిన ఇద్దరు రాజస్తానీయులు ఓపియం స్మగ్లింగ్ చేస్తూ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు దొరికిపోయారు. పట్టుబడ్డ ఇద్దరిలో ఒకతను స్మగ్లర్ కాగా మరొకతను వినియోగదారుడు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి రెండున్నర లక్షల రూపాయల విలువ చేసే 1400 గ్రాముల నాణ్యమైన ఓపియంను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి మీడియాకు వెల్లడించారు. రాజస్థాన్‌కు చెందిన హనుమాన్ రాంశివార్లలోని కుత్బుల్లాపూర్‌కు కొంతకాలం వలసవచ్చి దినసరి కూలీగా పనిచేయసాగాడు. కాగా నగరంలోని తిరుమల్‌గిరిలో దినసరి కూలీగా వుంటున్న చున్నీలాల్ కూడా రాజస్థాన్ వాసి. వీరిద్దరు జీడిమెట్లలోని ఓ దేవాలయానికి తరచుగా వెళ్లే సమయంలో ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడింది. అయితే ఇందులో హనుమాన్ రాం తాను పనిచేసే చోట తగినంత వేతనం లభించక పోవడంతో కుటుంబ పోషణ భారంగా మారి ఓపియం స్మగ్లర్‌గా మారాడు. ఇదే సమయంలో చు న్నీలాల్ కూడా కుటుంబ పోషణకు దారితప్పాడు. తన అవసరాల కోసం హనుమాన్ రాం రాజస్తాన్‌లోని పిట్‌కాశ్మీ అనే ప్రాంతం నుంచి కిల్లు అనే బడా స్మగ్లర్ నుంచి ఓపియం కొనసాగాడు. కిల్లు తానుండే ప్రాంతంలోనే ఓపియం సాగుచేస్తూ తనకు నమ్మకంగా వుండే వారికి తక్కువ ధరకు అమ్ముతుంటాడు. కొన్ని రోజుల క్రితం హనుమాన్ రాం పిట్‌కాశ్మీకి వెళ్లి కిల్లును కలిసి 1400 గ్రాముల ఒపియంను లక్షా 18 వేల రూపాయలకు కొన్నాడు. అనంతరం దానిని భద్రంగా బస్సులో హైదరాబాద్‌కు తీసుకువచ్చాడు. అనంతరం ఇందులో 360 గ్రాముల ఓపియంను హైదరాబాద్‌లోని తన స్నేహితుడు చున్నీలాల్‌కు విక్రయించి మిగతా దానిని తన వద్ద వుంచుకున్నాడు. ఈ సరుకును నగరంలోని గౌలిగూడ వద్దకు తీసుకువచ్చి మరో వ్యక్తికి అమ్మేందుకు యత్నించసాగాడు. దీనిపై పక్కాగా సమాచారం అందుకున్న తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్‌తోపాటు అఫ్జల్‌గంజ్ పోలీసులు దాడిచేసి హనుమాన్ రాంను అరెస్టు చేసి అతని వద్ద వున్న 1040 గ్రాముల ఓపియంను జప్తు చేశారు.

దీని తరువాత అతనిచ్చిన సమాచారం ఆధారంగా చున్నీలాల్‌ను కూడా అరెస్టు చేసి అతని వద్ద వున్న 360 గ్రాముల ఒపియంను కూడా స్వాధీనం చేసుకు న్నారు. కాగా ఇద్దరు నిందితులను, 1400 గ్రాముల ఒపియంను తదుపరి విచారణ నిమిత్తం అఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించారు. కాగా ఈ కేసులో ఒపియంను వీరికి అందజేసిన రాజస్థాన్‌కు చెందిన కిల్లు కోసం గాలిస్తున్నారు.

## పేద, సన్నకారు రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ

### మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** జిఓ.111 పరిధిలో ఉన్న పేద, సన్నకారు రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి అన్నారు. జిఓ పరిధిలో ఉన్న 80శాతం భూములు ఇప్పటికే రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్, వ్యాపారులు అధికారులు, అనధికారికంగా తక్కువ ధరకు సొంత చేసుకున్నారు. ఎఫ్‌టిఎల్ పరిధిలో టిఆర్ఎస్ పార్టీ మంత్రులు, మాజీ మంత్రులు, పార్టీ నాయకులు ఫాంహౌజ్‌లు నిర్మించుకున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తరతరాలుగా వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు మేలు చేయకుండా రైతులు తమ భూములను తెగనమ్ముకునే వరకు జిఓ నెంబరు.111ను అడ్డం పెట్టుకుని ధనవంతులకు, రాజకీయ నాయకులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అండగా నిలిచిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళి కలతో 111 జిఓను సంపూర్ణంగా ఎత్తేసిందన్నారు.

## ఎల్‌బినగర్ జంక్షన్‌కు శ్రీకాంతచారి జంక్షన్‌గా నామకరణం

### జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీలో 11 అంశాలకు ఆమోదం

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ జంక్షన్‌కు తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతచారి జంక్షన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నామకరణం చేసింది. దీనికి సంబంధించి జిహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ శుక్రవారంనాడు ఆమోదం తెలిపింది. గతంలో స్టాండింగ్ కమిటీ పంపిన ప్రతిపాదనలకు అనుకూలంగా మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ ఏప్రిల్ 4వ తేదిన ఉత్తర్వులు జారీ చేసిన ఉత్తర్వులను కమిటీ ప్రస్తావించింది. శుక్రవారం మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 11 అంశాలు స్టాండింగ్ కమిటీ సభ్యులు ఆమోదం చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ లోకేష్‌కుమార్, స్టాండింగ్ కమిటీ సభ్యులు శాంతి సాయిజెన్ శేఖర్, సయ్యద్ మిన్హాజుద్దీన్, సయ్యద్ సోహెల్ ఖాద్రీ, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, మహ్మద్ అబ్దుల్ ముక్తాదర్,మాజీద్ హుస్సేన్, వనం సంగీతయాదవ్, పండాల సతీష్‌బాబు, రాజ్ జితేంద్ర, మహేశ్వరి, అధికారులు అదనపు కమిషనర్లు ప్రియాంకఆలా, ఇఎస్ఐ జియాఉద్దీన్, సిసిపి దేవేందర్‌రెడ్డి, సిఈ దేవానంద్, అదనపు కమిషనర్ విజయలక్ష్మి, జయరాజ్ కెనడీ, జోనల్ కమిషనర్లు మమత, పంకజ, రవికిరణ్, శంకరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, స్రామాట్ అశోక్, హౌజింగ్ ఓఎస్‌డి సురేష్, చీఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్‌రెడ్డి, చీఫ్ ఎంటమాలజిస్టు రాంబాబులు పాల్గొన్నారు. రోడ్‌నెంబరు.92 జుబ్లీహిల్స్ నుంచి రోడ్ నెంబరు. 12 బంజారాహిల్స్ వరకు ఆర్‌డిపి కింద 18 లీటర్ల లింక్ రోడ్డు వెడల్పుకు మాస్టర్ ప్లాన్‌లో చేర్చుట, ప్రభుత్వ ఆమోదంనకు సిఫార్సుతో పాటు 15 ఆస్తుల సేకరణ కమిటీ ఆమోదం. ఎస్ఆర్‌డిపి ద్వారా నిర్మించిన ఎల్‌బినగర్ ఆర్‌హెచ్ఎస్ ఫ్లైఓవర్‌కు మాల్ మైసమ్మ ఫ్లైఓవర్‌గా నామకరణం చేసేందుకు మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ ద్వారా 4.4.2023న ప్రభుత్వం ఉత్తర్వు 53ను జారీచేసినందుకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. రంగారెడ్డి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం గ్రామం పెరికి చెరువు వద్ద డ్రైనేజీ డైవర్షన్‌ను రూ.3కోట్ల వ్యయంతో నిర్మించేందుకు పరిపాలన ఆమోదంతో పాటు టెండర్ అనుమతికి కమిటీ ఆమోదం.

## అసాధ్యాలను సుసాధ్యం చేయడం.. కెసిఆర్‌కే సాధ్యం

### నూతన సచివాలయాన్ని సందర్శించిన ఎంపి విజయేంద్రప్రసాద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 19:** అతి తక్కువ సమయంలో ఇంత గొప్ప సచివాలయాన్ని నిర్మించడం అద్భుతమని రాజ్యసభ సభ్యుడు, ప్రసిద్ధ సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కొత్త సచివాలయాన్ని ఆయన సందర్శించారు. వారసత్వం, సాంస్కృతిర వైభవం.ఆధునికతల కలబోతకు నిలువెత్తు నిదర్శనంగా సచివాలయం ఉందని ప్రశంసించారు. ఆయన పట్టుదల,అకుంఠిత దీక్షతో అద్భుతమైన దేవాలయాలను,ప్రజా నిర్మాణాలను కెసిఆర్ చేస్తున్నారన్నారు. మనుషులు రుషులవుతారనే నానుడిని... ముఖ్యమంత్రి నిజం చేస్తున్నారని విజయేంద్రప్రసాద్ కొనియాడారు. తన కలంతో ప్రపంచం మెచ్చిన బాహుబలి,ఆర్ఆర్ఆర్ వంటి పాన్ వరల్డ్ సినిమాలను అందించిన విజయేంద్ర ప్రసాద్... కెసిఆర్ నాయకత్వంపై హర్షం వ్యక్తం చేశారు. పది నెలల సమయంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ నిర్మాణం. ప్రజా సచివాలయాన్ని నిర్మించడం చాలా గొప్ప విషయమన్నారు.

## ఈటల, రాజగోపాల్‌రెడ్డి బిజెపి మతతత్వ విధానాలతో రాజీ పడుతున్నారా? తేల్చి చెప్పాలి

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** బిజెపిలోనే కొనసాగతామంటున్న ఈటల రాజేందర్, కోమటి రాజగోపాల్‌రెడ్డి బిజెపి అనుసరిస్తున్న మతతత్వ విధానాలతో రాజీపడుతున్నారా అన్న విషయాలను తేల్చి చెప్పాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. తాము తప్పనిసరి పరిస్థితుల్లో, అప్పట్లో బిజెపిలో చేరినా వారి రాజకీయ నేపథ్యం, సిద్ధాంతాలు నేడు బిజెపి అనుసరిస్తున్న విధానాలకు పూర్తిగా భిన్నమైనవి కావా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ముస్లింలకు అమలులో ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దుచేస్తామని చేవెళ్ల సభలోన అమిత్ షా చేసిననప్రకటన మీకు సమ్మతమేనా అంటూప్రశ్నించారు.
హిందువుల ఐక్యత పేరుతో విషం చిమ్మే ప్రసంగాలు, సమాజంలో చిచ్చుపెట్టే పోకడలతో మీరు భాగస్వామయం కావాలను కుంటున్నారా అంటూ ప్రశ్నించారు. దేశంలో మోడి, రాష్ట్రంలో కెసిఆర్ అనుసరిస్తున్న విధానాలు ఏ పార్టీ దేశానికి మేలు చేకూరుస్తాయో ఆలోచించుకోవాలన్నారు.

## అమరావతిలోని వైసీపీ నేతలు పుట్టిన గడ్డపై విషం కక్కుతున్నారు

**తుళ్లూరు, మే19, ప్రభాతవార్త:** అమరావతి ప్రాంతంలోని వైసీపీ నేతలు పుట్టినగడ్డపై విషం కక్కుతున్నారని ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్ కుమార్ అన్నారు. తుళ్లూరులో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నేతలు మీడియాతో మాట్లాడుతూ రాజధానిలోని వైసీపీ నేతలు ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలభిషేకాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. లంక అసైన్డ్ భూములకు సమాన ప్యాకేజీ కౌలు చెల్లింపులు, రూ.5 వేలకు నిరుపేద పరిహార భృతి పెంపు హామీ వంటి హామీలు ఇచ్చిన సీఎం జగన్‌ను వాటిని అమలు చేసేలా స్థానిక వైసీపీ నేతలు, ఎంపీలు ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. అమరావతిలో సెంటు భూమి అనేది ఒట్టి మోసమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అమరావతి నగర అధ్యక్షుడు కొమ్మినేని సురేష్, అడుసుమల్లి శ్రీనివాస్, వెలగలేటి కోటేసు, షేక్ రఫీ, అడుసుమల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హాజ్‌యాత్ర పట్ల ప్రభుత్వ నిర్ణయంపై వక్ఫ్‌బోర్డు కార్యవర్గం హర్షం

**గుంటూరు విద్య, మే 19, ప్రభాతవార్త :** హాజ్ యాత్రలకు అదనం భారం పడకుండా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాష్ట్ర ప్రభుత్వమే భరించేందుకు తీసుకున్న నిర్ణయానికి గుంటూరు మస్తాన్ దర్గాలో గుంటూరు జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ ప్రెసిడెంట్ స్టార్ మస్తాన్, జాయింట్ సెక్రటరీ షేక్ సుభాని ఆధ్వర్యంలో జగన్మోహనరెడ్డి కి అభినందనలు తెలియజేస్తూ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా స్టార్ మస్తాన్ మాట్లాడుతూ ప్రతి ముస్లీం పవిత్ర హాజ్ యాత్ర చేయడం ముఖ్యలక్ష్యంగా బావిస్తారని అలాంటి హాజ్‌యాత్ర చేసే ప్రతి ముస్లీంలు రూ.80,000ల



భారాన్ని తగ్గించి తీసుకున్న నిర్ణయం పట్ల మరోసారి ముస్లీం పక్షపాతిగా జగన్మోహనరెడ్డి నిలిచారన్నారు. రాష్ట్రంలో 1813ముస్లీంలు హాజ్‌యాత్రలో పాల్గొంటున్నట్లుగా రూ.14.53 కోట్ల భారాన్ని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం మంచి శుభపరిణామమన్నారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లీంలకు 4శాతం రిజర్వేషన్ అమలుచేసి ముస్లీంల మనస్సులో చిరస్థాయిగా నిలిచారని అదేవిధంగా తనయుడు జగన్మోహనరెడ్డి దేశంలో ఎక్కడా లేనటువంటి ముస్లీం కొరకు అనేక పథకాలను అమలుచేసి వారికి పదవులను కేటాయించి వారి అభివృద్ధి కొరకు కృషిచేశారన్నారు. మాజీ సీఎం చంద్రబాబు ముస్లీంలను అనేక విధాలుగా వంచించారన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తూ నిరంతరం పేద ప్రజల అభివృద్ధి కొరకు కృషిచేస్తున్న జగన్మోహనరెడ్డి నిండూ ఆయురారోగ్యాలతో ఉండాలని మస్తాన్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమంలో మస్తాన్ దర్గా ధర్మకర్త రావి వెంకట్రావు వక్ఫ్‌బోర్డు సభ్యులు సయ్యద్ సుభాని, మున్నా, ఉమర్ ఆలీ, మార్కెట్ ఖాసీం, షేక్ అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## 21న అవగాహన...లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, మే 19, ప్రభాతవార్త :**

అవగాహన సంస్థ ప్రతిఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం మూత్రపిండాలు సంబంధిత వ్యాధులపై సభ నిర్వహింపబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలోనిర్వహించే ఆరోగ్యసభకు ప్రముఖ నెఫ్రాలజిస్టు డాక్టర్ కిలారి సునీల్‌కుమార్ ప్రధానవక్తగా పాల్గొంటారన్నారు. ఈ ఆరోగ్యసభకు హాజరుకావలసిందిగా ఆరోగ్యాభిలాషులందరికీ విజ్ఞప్తిచేస్తున్నారు.

## 21న హైందవ ధర్మ శంఖారావం

**గుంటూరు విద్య, మే 19, ప్రభాతవార్త :** ఈనెల 21న హిందూ ధర్మ దీక్షా సేవక్ జిల్లా ఆధ్వర్యంలో పీఠాధిపతులు, స్వామిజీలు, రాష్ట్రస్థాయి వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులతో హైందవ ధర్మ శంఖారావం సభను నిర్వహిస్తున్నామని శ్రీశైవక్షేత్ర పీఠాధిపతి శ్రీ శివస్వామి తెలిపారు. ఈ సభ ఆదివారం శ్రీవాసవీ హోల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ పక్కన ఉన్న స్థలంలో జరుగుతుంది. ఉమ్మడి



గుంటూరు జిల్లాల్లోని మండాల్లో, గ్రామాల్లో గుడి కేంద్రంగా మా ధర్మప్రచారర్ ద్వారా వివిధ ధార్మిక కార్యక్రమాలు జరుగుతుందని ఆయా ప్రాంతాల నుండి వేలాదిగా భక్తజనులు పాల్గొని నేడు హిందూ దేవీదేవతల విగ్రహాలపై ఆలయాలపై భక్తులపై భౌతికదాడులు, మతమార్పిడులు జరుగుతున్నాయంటే హిందువుల అనైక్యతయే కారణం అని తెలియపరుస్తూ హిందువులను చైతన్య పరిచి హిందూత్వం యొక్క విశిష్టతను తెలిపి సంఘటితంగా మనధర్మాన్ని, సంస్కృతిని కాపాడుకోవలసిన సందేశాన్ని అందిస్తున్నామన్నారు. ఈ సభకు హిందూ బంధువులు వేలాదిగా పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. సమావేశంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ఇక్కుర్తి సదాశివరావు, కాపు శ్రీనివాసరావు, గ్రంధి హనుమంతరావు, గుడివాడ రవీంద్ర, కార్పొరేటర్ బాబు, రాఘవ్, భాస్కర్ చక్రీ తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామయ్య కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలి

**గుంటూరు విద్య, మే 19, ప్రభాతవార్త :** మూడునెలలుగా గుంటూరు నగరపాలక సంస్థ 21వ డివిజన్ పరిధిలోని కోదండరామయ్య కాలనీలో మంచినీటి ఎద్దడి నెలకొన్న సందర్భంగా జనసేన పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు నేరేళ్ళ సురేష్ ఆధ్వర్యంలో పలువురు నేతలు శుక్రవారం ఆయా ప్రాంతంలో పర్యటించారు. స్థానిక ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒకవైపు అసలే ఎండలు మండిపోతున్నాయి. ఉక్కపోతతో అల్లాడుతున్నామని మరోవైపు మంచినీళ్ళు ఎప్పుడు వస్తాయో తెలియక నిద్రాహారాలు మాని కూర్చోవలసి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తంచేశారు. ఎప్పుడో అర్ధరాత్రి ఒక పది నిముషాలు మాత్రమే వస్తాయని మండిపడ్డారు. అవి కూడా ఒకరి ఇంటికివస్తే మరొకరి ఇంటికి రావన్నారు. సమస్య గురించి ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, కార్పొరేటర్ గురవయ్య



దృష్టికి తీసుకెళ్ళగా చేద్దాం చూదాం అంటూ కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వానికి పన్నులు కట్టించుకోవడం మీద ఉన్న శ్రద్ధ మౌలిక సదుపాయాలు కల్పించడంలో లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు,. మాకు పథకాలు వచ్చినా రాకపోయినా పరవాలేదు గుక్కెడు మంచినీరు మాత్రం ఇవ్వండని స్థానికులు పాలకులను, అధికారులను కోరారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ స్పందిస్తూ మంచినీటి సరఫరాలో నెలకొన్న అంతరాయంపై పాలకులపై, అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తంచేశారు. ప్రజలకు కనీస సదుపాయాలు కల్పించలేని సంక్షేమం దేనికని ప్రశ్నించారు. సంక్షేమం పేరుతో చేస్తున్న లక్షల కోట్ల అప్పు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయో అందరికి తెలుసన్నారు. తాగునీరు లేక స్థానిక ప్రజలు పడుతున్న బాధల్ని పట్టించుకునే నాధుడే లేడని ధ్వజమెత్తారు. వాటర్ డిఈ తో మంచినీటి సమస్యపై మాట్లాడారు. ఆదివారంలోపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోతే ఖాళీ బిందెలతో కార్పొరేషన్‌ను ప్రజలను కలుపుకొని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళహరి, నగర కార్యదర్శులు కొడగంటి రవి, మెహబూబ్ భాషా, పులిగడ్డ గోపి, డివిజన్ అధ్యక్షుడు చెన్నం శ్రీకాంత్, సయ్యద్ తీ షర్ఫుద్దీన్, పవన్‌హరి, పఠాన్ షరీఫ్, కగ్గా సాయి, ప్రతాప్, రామకృష్ణ, స్థానికులు పాల్గొన్నారు.

## 2వ డివిజన్‌లో ఉచిత మజ్జిగ పంపిణీ

**గుంటూరు విద్య, మే 19, ప్రభాతవార్త :** గుంటూరు రెండవ డివిజన్ కార్పొరేటర్ మర్రి అంజలి, డివిజన్ అధ్యక్షులు మర్రి సత్యనారాయణ ల ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ, వాటర్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. కాకానిరోడ్డులోని మణిపురం బ్రిడ్జివద్ద జరిగిన కార్యక్రమంలో శ్రీను, మల్లికార్జున్, సుజాత, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి సత్యనారాయణ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు నావంతు సహకారంగా ఈ ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.



## వైభవంగా శ్రీ తాళ్ళపాక అన్నమయ్య జయంతి ఉత్సవాలు

**గుంటూరు కల్చరల్, మే 19, ప్రభాతవార్త :**

స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై గాయత్రీ మహిళా సంగీత సమ్మండలి ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషురాణి ఆధ్వర్యంలో సంగీత సద్గురువులు శ్రీ త్యాగబ్రహ్మ, శ్రీ శ్యామశాస్త్రి, పదకవితా పితామహ శ్రీతాళ్ళపాక అన్నమాచార్యుల జయంతి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రిన్సిపాల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి వై.వి.ఎస్.బి.జి.పార్ధసారధి, ఆత్మీయ అతిధిగా సాహితీ సమాఖ్య కార్యదర్శి ఎస్.వి.ఎస్.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. కార్యక్రమాలను తొలుత టి.ఆదిత్యరాణి, గుంటూరు అతిథులు జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు. ముఖ్యఅతిధి మాట్లాడుతూ గాయత్రీ మహిళా సంగీత సమ్మండలి సాంప్రదాయ సంగీతంతోపాటు అనేక సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా మహిళలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సభానంతరం విధూషి స్వాతి శ్రీకృష్ణ, చెన్నై త్యాగరాజ, శ్యామశాస్త్రి, తాళ్ళపాక అన్నమయ్య కీర్తనలతో నిర్వహించిన శాస్త్రీయ సంగీత కచేరి శ్రావ్యంగా సాగింది. వీరికి వయోలిన్‌పై హేమాద్రి చంద్రకాంత్, మృదంగంపై సురేష్‌బాబు, ఘటంపై ఎమ్.హరిబాబు లు చక్కటి వాద్యసహకారాన్ని అందించారు. సంస్థ ఉపాధ్యక్షురాలు మాధవపెద్ది మీనాక్షి, పాటిబండ్ల లలిత, డాక్టర్ రాజరాజేశ్వరీ, కోశాధికారి విజయలక్ష్మీ, కార్యదర్శి మంగాదేవిల ఆధ్వర్యంలో కళాకారులను అతిధులను సత్కరించారు.

## అడల్ట్ ఇమ్యూనైజేషన్ అత్యంత కీలకం

**గుంటూరు విద్య, మే 19, ప్రభాతవార్త :**

ఆరోగ్యవంతమైన వృద్ధాప్యం అంటే వృద్ధాప్యంలో శ్రేయస్సును అందించే కార్యాచరణ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం మరియు నిర్వహించడం అని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) నిర్వచించిందని ఈ ప్రపంచ ఆరోగ్య సంస్థనే తమ డికేడ్ ఆఫ్ హెల్తీ ఏజింగ్-బేస్‌లైన్ రిపోర్టు 2022 నివేదికలో హెల్తీ ఏజింగ్ కోసం అతి ముఖ్యమైన వ్యూహాల్లో అడల్ట్ ఇమ్యూనైజేషన్ ఒకటిగా గుర్తించిందని డాక్టర్ సీతారామ్ పేర్కొన్నారు. వయస్సు మీదపడితే రోగ నిరోధక శక్తి కూడా తగ్గుతుంది. వయస్సు మీద పడిన వ్యక్తులు అతి తీవ్రమైన అంటువ్యాధులు అయిన ఇన్‌ఫ్లూయేంజా, న్యూమోనియా, షింగెల్స్ వంటి వాటిబారిన పడటంతో పాటుగా ఇతర సమస్యలను ఎదుర్కోవలసి రావోచ్చు డాక్టర్ కె.సీతారామ్, స్కిన్‌కేర్ సెంటర్, గుంటూరు, డెర్మాటాలజిస్ట్ డాక్టర్ హనుమ మాట్లాడుతూ అడల్ట్ ఇమ్యూనైజేషన్ అత్యంత కీలకమని యాభై సంవత్సరాలు దాటిన పెద్దలు షింగెల్స్, న్యూమోనియా, ఇన్‌ఫ్లూయెంజా లాంటి వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు వ్యాక్సిన్లు తీసుకోవాలిసిందిగా సూచిస్తున్నాను. ఈ ఇన్‌ఫెక్షన్ల కారణంగా పెద్ద వయస్సులో ఇతరులపై ఆధారపడే అవకాశం పెరుగుతుందన్నారు.

## కామ్రేడ్ సుందయ్య జీవితం ఆదర్శనీయం

**నకరికల్లు, మే 19 ప్రభాతవార్త :**

నిరాడంబరత, ఎంతటివారినైనా ప్రశ్నించేతత్వం, నీతి నిజాయితీకి నిదర్శనీయం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సుందరయ్య 38వ వర్ధంతి సభను ఏవికె దుర్గారావు అధ్యక్షతన నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చట్ట సభల్లో పుచ్చలపల్లి సుందరయ్యకు మాట్లాడాలంటే పేపర్ అవసరం లేదని, అనేక ప్రాంతాల్లో ఆయన పర్యటించి సమస్యలను గుర్తించి సభ దృష్టికి తీసుకురావడంతో పాటు వాటి పరిష్కారాలను స్పష్టంగా చెప్పేవారని తెలిపేవారని వారు అన్నారు. అసెంబ్లీకి, పార్లమెంట్‌కు సైకిల్‌పై వెళ్ళిన గొప్ప నాయకుడు ఆయన అని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శివకుమారి, ఫాతిమా, దుర్గా, శిలార్, సుభాష్‌చంద్రబోస్, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో వివాహిత దారుణ హత్య

### మూడెకరాల భూమి కోసం కత్తులతో దాడిచేసి హతమార్చిన రెండో భర్త?

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లా కేంద్రంలో పట్టపగలు వివాహితను అత్యంత దారుణంగా హత్య చేశారు. ద్విచక్రవాహనంపై వచ్చిన దుండగులు కత్తులతో మహిళపై దాడిచేసి హెచ్చరిస్తూ వెళ్లిపోయారు. దీంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. హత్య ఘటనకు సంబంధించిన విడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో ఈ ఘటన జిల్లాలో సంచలనం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోటిపల్లి మండలం వెంచపల్లికి చెందిన జనగామ స్వప్న(26) కొంతకాలంగా జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌లో భర్త జనగామ రవితో కలిసి నివాసం ఉంటున్నది. మృతురాలికి మూడు పెళ్లిళ్ల జరిగినట్లు సమాచారం. మొదటి భర్త విద్యుత్‌షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయాడు. దీంతో అదే గ్రామానికి చెందిన వేల్పుల మధుతో రెండో వివాహం జరిగింది. అతడు భార్యను పట్టించుకోకపోవడంతో కుటుంబంలో వివాదాలు తలెత్తాయి. దీంతో ఆమె రెండో భర్త మధు నుంచి విడాకులు తీసు కుంది. అనంతరం జనగామ రవి అనే వ్యక్తిని పెళ్లి చేసుకుని జిల్లాలోని రాజీవ్‌నగర్‌లో ఉంటున్నది.

**ఆస్తి కోసం హత్య చేసిన రెండో భర్త?**

స్వప్న రెండో భర్త వేల్పుల మధుతో కలిసి ఉన్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితులకు మూడెకరాల భూమి పథకం ద్వారా భూమి పొందింది. విడాకుల అనంతరం ఈ భూమిపై వాటా కోసం మధు చాలాసార్లు గొడవ పెట్టుకున్నాడు. పెద్దల సమక్షంలో ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ గొడవ సద్దుమణగలేదు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో పని నిమిత్తం మాజీ భర్త బంధువుల అమ్మాయి రాజమణి ఫోన్‌చేసి పిలువడంతో స్వప్న మంచిర్యాలకు వచ్చింది. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట నుంచి రోడ్డుపై వెళుతున్న క్రమంలో ద్విచక్రవాహనంపై మాజీ భర్త, అతని సోదరుడు రాజేష్, తండ్రి వెంకటితో కలిసి కత్తులతో దాడి చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. మూడెకరాల భూమి కోసం ఈ హత్య చేసి ఉంటారని మృతురాలి బంధువులు తెలిపారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన మంచిర్యాల పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి భర్త జనగామ రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నిస్తేజంగా ఉంటే ఏర్పడేది ఫాసిజమే

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 19, ప్రభాతవార్త:** నేటి పాలకులకు చరిత్ర అంటే గౌరవం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత కమ్యునిస్ట్ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా 38వ స్మారకోపన్యాసాన్ని శుక్రవారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఎస్‌వికె ట్రస్ట్ చైర్మన్ బి.వి.రాఘవులు అధ్యక్షతన జరిగింది. 'భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం-సవాళ్ళు, రాజ్యాంగ విలువలు' అనే అంశంపై పీడీటీ చారి ప్రసంగించారు. విలువ అంతకన్నా లేదని, తమవాదనలు నెగ్గించుకోవడానికి వీలుగా తప్పుడు చరిత్రను సృష్టించడానికి వాస్తవాలను తలకిందులు చేయటానికి కూడా నేడు వారు సన్నదద్దులేనని అన్నారు. ప్రజాస్వామ్యం విలువ ఏమిటో ప్రజలకు అర్థమైతేనే ప్రజాస్వామ్యం అని, రాజ్యాంగ విలువలు కాపాడుకోవడానికి నడుంబిగ్గించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రస్తుతం మనచుట్టూ జరుగుతున్న అనేక పరిణామాలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరిస్తున్నా స్పందించలేని స్థితికి చేరుకున్నామని, నాగరికత ప్రస్థానంలో ఏ ఒక్క తరం నిస్తేజంగా మారినా ఫాసిస్టు రాజ్యాం ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే నేటి లౌకి ప్రజాతంత్ర గణతంత్ర భారతం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాలు అని అన్నారు. రానున్న కాలంలో పరిణామాలు ఏ మలుపు తీసుకుంటాయో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి దాపురించిందన్నారు. భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో ఎప్పుడైతే శక్తివంతమైన నాయకుడు అధికారానికొస్తాడో ఆయా సందర్భాల్లో పార్లమెంట్ బలహీనపడుతూ రావడం దురదృష్టకరమైన సందర్భం అని, రానురాను భారత ప్రజాస్వామ్యం వ్యవస్థాగత ప్రజాస్వామ్యంగా మనుగడ సాగించడానికి బదులు నాయకత్వానికి కేంద్రంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. శక్తివంతమైన నాయకుడికి ఎక్కడాలేని ప్రాధాన్యత ఇవ్వడం అలవాటుగా మారిందని, వివిధ రాజకీయ పార్టీల అధినేతల ముందు సాష్టాంగ ప్రమాణం చేసే వేదికలుగా చట్టసభలు మారిపోయాయని, అధినేత అన్న పదం ప్రజాస్వామిక సంస్కృతిని వ్యక్తం చేసే పదం కాన్నప్పటికీ మన పార్లమెంటేరియన్‌లు తమ విధేయతను ప్రదర్శించుకోవడానికి అధినేతల అడుగులకు మడుగులొత్తటం ప్రారంభమైందని అన్నారు. భారత పార్లమెంట్ ఎదుర్కొంటున్న సవాళ్ళు ఏమిటన్న ప్రశ్న వేసుకుని విశ్లేషించే క్రమంలో భారత పార్లమెంట్ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్ళు వర్తమాన రాజకీయాలేనని అని అన్నారు. భారత పార్లమెంటరీ వ్యవస్థలో 150కోట్ల భారతీయుల భవిష్యత్తును నిర్ణయించే బడ్జెట్‌ను కేవలం 15 నిమిషాల్లోనే ఆమోదం పొందడం కార్యనిర్వాహకవర్గపు బాధ్యతారాహిత్యానికి నిదర్శంగా చెప్పవచ్చని, ఇవి ఉదాహరణలు మాత్రమేనని అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చెప్పినట్లుగానే భారతదేశ ప్రజాస్వామ్యం అసమానతలు, అణచివేతతో కూడిన సమాజాన్ని రుద్దటమేనని, రాజ్యాంగం మన దేశానికి పరిచయం చేసిన న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ సూత్రాలు భారతీయ చరిత్ర సాంప్రదాయాలకు తేలీని అంశాలుగా మిగిలిపోయాయని, కాని తెలిసిందల్లా దైవత్వం ఆపాదించబడిన సామాజిక అసమానతలేనని అన్నారు. కాని నేడున్న పరిస్థితులను చూస్తుంటే దేశంలో ప్రజాస్వామ్యం కార్యనిర్వాహకవర్గం చేతుల్లో బంధీ అయిందని మాత్రం చెప్పగలను అని, అదే సమయంలో నిబద్ధత కలిగిన నెహ్రూ లాంటి ప్రజాతంత్ర వాదులు శక్తివంతమైన కార్యనిర్వాహక వర్గాన్ని అదుపులో ఉంచగలిగారని, కానీ అదే కార్యనిర్వాహకవర్గం తర్వాతి కాలంలో అనూహ్యమైన స్థాయిలో ఎదగటంతో ప్రజజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు. మరోవైపు ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా ఉండాల్సిన మీడియా ప్రభు త్వాలకు బాకాగా మారేలా అనేక ఒత్తిళ్ళకు గురిచేస్తోందని, ఈ పరిణామాలన్నీ వెరసి 1975లో అత్యవసర పరిస్థితి రూపంలో ముందుకొచ్చిందని చెప్పవచ్చు న్నారు. రాజ్యాంగం దేశానికి ఓ ప్రజాస్వామిక సౌధాన్ని అందించిందని, కానీ ఆది నుండీ కార్యనిర్వాహకవర్గం రకరకాల రూపాల్లో పౌరస్వేచ్ఛ హరిస్తూనే ఉంద న్నారు. కార్యక్రమంలో ఎస్వీకె మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయకుమార్, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి, డిజి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇసెట్ పరీక్ష

### 23,263 మంది దరఖాస్తు

**హైదరాబాద్, మే 19,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఇసెట్-2023 పరీక్షను నేడు (శని వారం) నిర్వహించనున్నారు. పాలిటెక్నిక్‌లో ఇంజినీరింగ్ డిప్లమాను పూర్తి చేసిన వారు.. నేరుగా ద్వితీయ సంవత్సరం ఇంజినీరింగ్ కోర్సులో చేరడం కోసం ఇసెట్ పరీక్షను నిర్వహించనున్న సంగతి తెలిసిందే. పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 23,263 మంది దరఖాస్తు చేసుకున్నారని ఇసెట్-2023 అధికారులు తెలిపారు. ఇసెట్-2023 పరీక్ష కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో 91 కేంద్రాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ రీజియన్‌లో 40, తెలంగాణ జిల్లాల్లో 44, ఆంధ్రప్రదేశ్‌లో 7 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రంలోనికి గంటన్నర ముందు నుంచే అనుమతించనున్నట్టు అధికారులు స్పష్టం చేశారు. పరీక్షకు నిమిషం ఆలస్యం అయినా అనుమతించబోమని తెలిపారు. విద్యార్థులు త్వరగా పరీక్ష కేంద్రాలకు రావాలని సూచించారు.

## జర్నలిస్టులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలుచేయాలి

### వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలి

### సర్కారుకు ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 19,ప్రభాతవార్త:** రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎఐఎస్‌ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ డిమాండ్ చేసింది. 2014 ఎన్నికల హామీ అయిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు విషయం ఇప్పటివరకు కెసిఆర్ ప్రభుత్వం అమలు చేయలేదని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ విమ ర్శించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా సమయపాలన లేకుండా సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తూ.. ప్రజాసమస్యలను వెలికితీస్తున్న జర్న లిస్టుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడటం తగదన్నారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఇళ్ల స్థలాలు ఇస్తామంటూ ప్రజాప్రతినిధులు మాటలు, ప్రకటనలకే పరిమితం అయ్యారు తప్ప అమలు చేయడంలో విఫలం అయ్యారని విమ ర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. జర్నలిస్టుల సంక్షేమ నిధి, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, అందరికీ హెల్త్‌కార్డులు, అందరికీ అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వడంలో జాప్యం తగదన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను అందించాలని.. హైదరాబాద్‌లో జర్నలిస్టు భవన్‌ని నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భర్త వేధింపులకు నవవధువు బలి

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), మే 19, ప్రభాతవార్త:** భర్త వేధింపులు భరించలేక నవవధువు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాపునగర్‌కు చెందిన నర్సింహారెడ్డి కుమార్తె నిషిత(24) వివాహం ఇటీవలె వీర్లపల్లి శ్రీరాంరెడ్డి కుమారుడు సంతోష్‌రెడ్డితో వైభవంగా జరిగింది. వివాహ సమయంలో సంతోష్‌రెడ్డికి కట్నంగా ఇస్తానన్న 550 గజాల స్థలం వెంటనే తన పేరుమీద రిజిష్టర్ చేయాలని భార్య నిషిత, మామ నర్సింహారెడ్డిని ఒత్తిడి చేశాడు. అయితే సంతోష్‌రెడ్డి మామ వారంరోజుల తరువాత రిజిష్టర్ చేస్తానని చెప్పినా వినకుండా భార్య నిషిత సెల్‌ఫోన్‌ను బలవంతంగా తీసుకొని ఫోన్ కాంటాక్ట్‌లో ఉన్న అబ్బాయిల నెంబర్లు, వాట్సాప్ ఛాటింగ్‌లను చూపించి వారితో నిషితకు అక్రమంగా సంబంధం అంటగట్టి నిత్యం వేధించేవాడు. ఈ క్రమంలో సంతోష్‌రెడ్డి తన భార్యను తీసుకొని ఈ నెల 18న మామ నర్సింహారెడ్డి ఇంటికివెళ్లి అక్కడే నిషితపై దుర్భాషలాడుతూ చేయిచేసుకొని భార్య ఫోన్‌ను తీసుకొని వెళ్లిపోయాడు. ఈ విష యంపై నర్సింహారెడ్డి పెద్దమనుషులతో మాట్లాడుతుండగా రాత్రి 10గంటల సమయంలో సంతోష్‌రెడ్డి ఫోన్‌చేసి నిషితతో గొడవ పెట్టుకోగా మనస్తాపం చెంది గ్రౌండ్‌ఫ్లోర్‌లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఎన్టీఆర్ శత జయంతి వేడుకలకు సర్వం సిద్ధం

**హైదరాబాద్ (మూసాపేట), మే 19, ప్రభాతవార్త:** నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలకు సర్వం సిద్ధమైంది. నేడు సాయంత్రం 5గంటలకు కూకట్‌పల్లిలోని కైతలాపూర్ గ్రౌండ్‌లో ఈ సభను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు టీడీ జనార్ధన్ వెల్లడించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నందమూరి కుటుంబ సభ్యులతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సినీ రాజకీయ ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన నందమూరి తారక రామారావుకి భారతరత్న ప్రకటించాలని ప్రధాని మోదీని విజ్ఞప్తి చేశారు. నేడు సాయంత్రం జరగబోయే సభలో ఎన్టీఆర్ జీవిత చరిత్రతో కూడిన పుస్తక ఆవిష్కరణతో పాటు ఆప్ వెబ్ సైట్‌ను కూడా ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, సినీ నటుడు మురళీమోహన్, నందమూరి రామకృష్ణతోపాటు పలువురు పాల్గొన్నారు.

## బిసిలంతా కాంగ్రెస్ పార్టీని నమ్మాలి

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** బిఆర్ఎస్, బిజెపిలు ఎన్నడూ లేని విధంగా బిసి నినాదాన్ని ఎత్తుకున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ నేతు రాములు నాయక్, సంగిశెట్టి జగదీష్, నగేష్ ముదిరాజ్, చరణ్‌కౌశిక్, రోహిన్‌రెడ్డి, మానవతారాయ్‌లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ నిరుద్యోగులను, బిసిలను బిజెపి మోసం చేసిందన్నారు. బిసిలు కాంగ్రెస్ పార్టీని నమ్మాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే పనిచేసి తీరుతుందన్నారు. బిసిలంతా ఏకమైన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడోన యాత్ర తరువాత బిసి జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని లేఖ రాశారన్నారు.

### ఉద్యోగ కేంద్రాల్లో మహిళలపై వేధింపుల నివారణకు

## పోలీసు శాఖ వినూత్న ప్రక్రియ

### 'సాహస్'ను ప్రారంభించిన హోంమంత్రి మహమూద్‌అలీ

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళల భద్రతకు పోలీసు శాఖ మరో వినూత్న ప్రక్రియను చేబట్టింది. ఇప్పటికే షీ బృందాలతో పాటు భరోసా కేంద్రాలు సమర్థవంతం గా సేవలదింస్తుండగా తాజాగా ఉద్యోగ కేంద్రాల్లో పనిచేస్తున్న మహిళల భద్రత కోసం కొత్తగా సాహస్ పేరిట మరో కార్యాచరణను హోం మంత్రి మహమూద్ అలీ శుక్రవారం ప్రారంభించా రు. డిజిపి కార్యాలయంలో మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో హోం మంత్రి దీనిని లాంఛనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ కేంద్రాలలో మహిళలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వుండేందుకు సాహస్ ఉపయోగ పడుతుందని తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు భేషుగ్గా వున్నాయని, మారుమూల గ్రా మంలోని పోలీసు స్టేషన్లలో కూడా మహిళా పోలీసులు ధైర్యంగా పనిచేస్తుండడం గమనించాల్సిన అంశమని ఆయన అన్నారు.

ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేనట్లుగా రాష్ట్రంలో సాహస్ ఏర్పాటవడం శుభ పరిణామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో నేరాల నివారణకు పోలీసు లు అహర్నిషలు కృషి చేస్తున్నారని, ఇదే సమయంలో అనేక సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరిస్తున్నారని ఆయన కొనియాడారు. డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖ లో అత్యధిక మహిళా పోలీసులు వున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. సాహస్‌ను రూపొందించి, అమలు చేయడంతో మహిళా భద్రతా విభాగం మరో మైలు రాయిని అధిగమిం చిందని ఆయన తెలిపారు.

మహిళా భద్రతా విభాగం అదనపు డిజిపి శిఖా గోయల్ మాట్లాడు తూ రాష్ట్రం ఏర్పాటయ్యాక రూపుదిద్దుకున్న మహిళా భద్రతా విభాగం వల్ల రాష్ట్రంలోని మహి ళలు, చిన్నారుల భద్రతకు ఒక భరోసా లభించిందని తెలిపారు. మహిళా భద్రతా విభాగం ఏర్పాటయ్యాక మహిళలపై అఘాయిత్యాలు తగ్గాయని ఆమె అన్నారు. ఈ క్రమంలోనే ఉద్యోగ కేంద్రాలలో మహిళలకు వేధింపులు లేకుండా చూసేందుకు సాహస్‌ను ప్రారంభించామని ఆమె వెల్లడించారు. ఈ క్రమంలోనే సాహస్ మైక్రోసెట్, సాహస్ సాతి, చాట్ బోట్, సాహస్ వాట్సాప:, నంబర్, ఫోరం, ఆన్‌లైన్ సపోర్ట్ సౌకర్యాలను ప్రారంభించామని ఆమె తెలిపారు. సాహస్ రూపకల్పనలో పోలీసు శాఖతో పాట పారిశ్రామిక సంస్థల సహకారం కూడా వుందని శిఖా గోయల్ కొనియాడారు.

సాహస్‌కు సంబంధించిన సమాచారం కోసం మహిళా భద్రతా విభాగం వెబ్‌సైట్‌ను లాగిన్ చేయాలని, వాట్సాప్ నంబర: 7331194540 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని ఆమె తెలిపారు. దీంతోపాటు సాహస్‌మిత్రు.డబ్ల్యుఎస్‌డబ్ల్యు ఎట్‌ది రేట్ ఆఫ్ జి మెయిల్.కాంకు ఈ మెయిల్ చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రే హౌండ్స్ అదనపు డిజి విజయ్ కుమార్, ఐజి రమేష్ రెడ్డి, 2020 మిస్ ఇండియా మానస, సిఐఐ చైర్మన్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 20

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 19:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 20 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,44,118పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4596మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,88,85,058 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,892 మంది కోలుకోగా (99.50శాతం) శుక్రవారం 13మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 115కు చేరింది. శుక్రవారం జిహెచ్ఎంసి పరిధిలో 10 మందికి పాజిటీవ్‌గా నమోదు అయింది.

# నావరకూ కోహ్లీకంటే క్లాసెన్ సూపర్

## ఇంగ్లండ్ మాజీ లెజెండ్ కెవిన్ పీటర్సన్



**ముంబయి:** సన్‌రైజర్స్‌తో తప్పక గెలిచే మ్యాచ్‌లో ఆర్సీబీ స్టార్ కోహ్లీ చెలరేగాడు. అద్భుత సెంచరీతో జట్టుకు మంచి విజయం తెచ్చాడు. దీనితో ఆజట్టు ప్లే ఆఫ్స్ రేసులో కీలకంగా ఉంది. అదేమ్యాచ్‌లో సన్‌రైజర్స్ వికెట్‌కీపర్ బ్యాటర్ హెన్రిక్ క్లాసెన్‌కూడా సెంచరీచేసాడు. వీళ్లిద్దరిలో అందరూ కోహ్లీసెంచరీని మెచ్చుకుంటుంటే ఇంగ్లండ్ మాజీ లెజెండ్ కెవిన్ పీటర్సన్‌మాత్రం క్లాసెన్ సెంచరీయే సూపర్ అంటున్నాడు. ఈ మ్యాచ్‌లో ఐపిఎల్ చరిత్రలోనే తొలిసారి రెండుజట్లలో ఒక్కొక్కరు ఒక్కో సెంచరీతో చెలరేగారు. ఇలా ఇప్పటివరకూ ఐపిఎల్‌లో జరగలేదు. అంత పాపులర్ అవని ఓపినియన్ చెపుతున్నా వినండి కోహ్లీ, క్లాసెన్ ఇద్దరూ సెంచరీచేసినా నావరకూ హెన్రిక్ సెంచరీ బెటర్. సరైన సహకారం కూడా లేని సరిగ్గా పనిచేయని ఒక టీమ్‌లో నువ్వు ఉన్నావనుకో అలాంటప్పుడు ఇంత అద్భుత సెంచరీ చేయడం మాటలు కాదు. ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసునుంచి తప్పుకున్న జట్టుకు ఆడుతూ కూడా క్లాసెన్ ఇరగదీశాడు అని మెచ్చుకున్నాడు. ఓవరాల్‌గా చూసుకున్నా క్లాసెన్ తన ఆటలో ప్రత్యర్థిపై బాగా ఎదురుదాడికి దిగాడని చెప్పాలి. కొన్ని అద్భుత షాట్లతో 200కిపైగా స్ట్రైక్‌రేట్‌తో క్లాసెన్ తన సెంచరీ పూర్తిచేసుకున్నాడు.

ముఖ్యంగా స్పిన్నర్లను క్లాసెన్ ఎదుర్కొన్న తీరు అందరికీ ఆశ్చర్యం కలిగించింది. చాలామంది ఓవర్సీస్ బ్యాటర్లు స్పిన్నర్లను ఎదుర్కొనడంలో తడబడతారనే విషయం తెలిసిందే. కానీ క్లాసెన్‌మాత్రం స్పిన్ బౌలింగ్‌లోనే తన ప్రతాపంచూపించడం చాలా మందిని ఆకర్షించింది. రివర్స్‌స్వీప్, స్వీప్ వంటిషాట్ల జోలికి క్లాసెన్ వెళ్లలేదు. క్లాసిక్‌షాట్లతోపాటు తన బలాన్ని నమ్ముకుని ఘుభారీ షాట్లు ఆడటం అందరికీ నచ్చింది. ముఖ్యంగా భారత పిచ్‌లపై స్పిన్నర్లను ఇలా ఒక విదేశ ఈప్లేయర్ ఎదుర్కొనడం చాలామందికి ఆశ్చర్యం కలిగించింది.

అయితే కోహ్లీసెంచరీని కూడా తక్కువ అంచనా వేయకూడదు. ప్లే ఆఫ్స్ రేసులో కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లో కోహ్లీ అదరగొట్టాడు. క్రీజులో అడుగుపెట్టినప్పటినుంచే సన్‌రైజర్స్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. అలాగే ఐపిఎల్‌లో ఆరుసెంచరీలు సాధించిన ఏకైక ఇండియన్ క్రికెటర్‌గా రికార్డు సాధించాడు.



# ఉమ్రాన్‌ను పక్కనపెడుతున్న సన్‌రైజర్స్

## స్పీడ్‌స్టర్‌కు మద్దతుగా పలువురు మాజీల ఆరోపణ

**ముంబయి:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఉమ్రాన్ మాలిక్‌ను సరిగ్గా వినియోగించలేదని సన్‌రైజర్స్‌పై మాజీలు విమర్శలుచేసారు. మేనేజ్‌మెంట్ ఆతడికి అండగా లేదని ఆరోపించారు. యువపేసర్ జీవితంతో చెలగాటం ఆడుతున్నారన్న విమర్శలు కూడా వెల్లువెత్తాయి. గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేసే మాలిక్ ప్రత్యర్థి బ్యాటర్లకు చెమటలు పట్టించాడు. టీమిండియాకు మరో స్పీడ్‌స్టర్ దొరికాడని భావించారు. మాలిక్ ప్రతిభకు మరింత మెరుగుపెడితే భారత జట్టుకు ఒక ఆయుధం అవుతాడని భావించారు. ఐర్లాండ్‌తో జరిగిన టి20 మ్యాచ్‌తో అరంగేట్రం కూడా చేసాడు. ఈసీజన్‌లో మాత్రం ఉమ్రాన్ ఆకట్టుకోలేదు. ఏడు మ్యాచ్‌లు ఆడిన మాలిక్ ఐదు వికెట్లు మాత్రమే తీసాడు. 10.35 ఎకానమితో పరుగులిచ్చాడు. ఆడిన చివరిమూడు మ్యాచ్‌ల్లో ఒక్కవికెట్‌కూడా తీయలేదు. ఢిల్లీతోజరిగిన మ్యాచ్‌లో ఒక ఓవర్ బౌలింగ్‌చేసి 22 పరుగులిచ్చాడు. దీనితో ఆతడికి మళ్లి బౌలింగ్ ఇవ్వలేదు. ఫామ్‌లోలేడనే కారణంతో ఆరు మ్యాచ్‌ల పాటు ఉమ్రాన్‌ను పక్కనపెట్టారు. ఇదే విషయమై కెప్టెన్ ఎయిడెన్‌మార్‌క్రమ్ ఎక్స్‌ఫ్యాక్టర్‌గా ఎలా ఉంటాడని పేర్కొన్నాడు. వెనుక ఏంజరుగుతుందో నిజంగా తనకు తెలియదని బదులిచ్చాడు. దీనితో సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ ఉమ్రాన్‌మాలిక్ విషయంలో సక్రమంగా వ్యవహరించడంలేదని జహీర్‌ఖాన్, ఇర్ఫాన్‌ఖాన్‌లాంటి మాజీ క్రికెటర్లు నిశితంగా విమర్శించారు.

# ఢిల్లీ జెర్సీపైనే చెన్నైకి గుబులు



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్ కథ శనివారంతో ముగుస్తుంది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసునుంచి నిష్క్రమించిన ఢిల్లీకేపిటల్స్ తన చివరి మ్యాచ్‌ని చెన్నై సూపర్‌కింగ్స్‌తో ఆడుతోంది. ఈ మ్యాచ్‌కి ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియం వేదిక అవుతోంది. సీజన్‌లో తమకి లాస్ట్ మ్యాచ్‌కావడంతో ఢిల్లీ కేపిటల్స్ రెయిన్‌బో జెర్సీతో ఈ మ్యాచ్ ఆడుతోంది. ఇదే ఇపుడు చెన్నై సూపర్‌కింగ్స్ జట్టును కంగారుపెడుతోంది. 2020 సీజన్ నుంచి ఢిల్లీ కేపిటల్స్ టీమ్ ప్రతిసీజన్‌లోనూ కనీసం ఒక మ్యాచ్ రెయిన్‌బో జెర్సీలో ఆడుతున్నది. ఈ జెర్సీలో ఆడిన మ్యాచ్‌ల్లో ఢిల్లీ టీమ్ ఇప్పటివరకూ ఓటమి చవిచూడలేదు. 2021లో ముంబయి ఇండియన్స్‌ని 4వికెట్ల తేడాతో ఓటమి పాలుచేసింది. గత ఏడాది కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌ని కూడా నాలుగు వికెట్ల తేడాతో ఢిల్లీ టీమ్ ఓడించింది. దాంతో ఒకవేళ శనివారం మ్యాచ్‌లోకూడా ఢిల్లీ గెలిస్తే అప్పుడు చెన్నై టీమ్ ప్లేఆఫ్స్ కష్టాలు మొదలవుతున్నాయి. ముంబయి ఇండియన్స్ లేదా ఆర్సీబీ జట్టు తమ చివరిమ్యాచ్‌లో ఓడిపోవాలని చెన్నై కోరుకోవాల్సి ఉంటుంది. సీజన్‌లో ఇప్పటివరకూ 13 మ్యాచ్‌లు ఆడిన చెన్నై సూపర్ కింగ్స్ ఏడు విజయాలు సాధించింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా ఎల్ఎస్‌జితో కలిసిపంచుకుంది. దాంతో 15పాయింట్లతో ప్రస్తుతం రెండోస్థానంలో ఉంది. ఢిల్లీకేపిటల్స్ 13మ్యాచ్‌లుఆడి 8మ్యాచ్‌ల్లోఓడింది. దాంతో పాయింట్లపట్టికలో 9వ స్థానంలో ఉంది. పంజాబ్‌కింగ్స్‌తో ఈనెల 17న జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 213 పరుగులుచేసి తర్వాత పంజాబ్‌ని 198పరుగులకే పరిమితంచేసి మంచి జోష్‌లోకి వచ్చింది.



# హైదరాబాద్ ఫ్యాన్స్‌కు కోహ్లీ ఫిదా

**హైదరాబాద్:** ఐపిఎల్ 16వ సీజన్‌లో హైదరాబాద్‌లోని ఉప్పల్ వేదికగా ఎస్సార్‌హెచ్ ఆర్సీబీ మ్యాచ్ తర్వాత కోహ్లీ స్టేడియంలో ఫ్యాన్స్ చూపించిన అభిమానంపట్ల ఫిదా అయ్యాడు. అందుకే సెంచరీ చేయగానే స్టేడియంలో ఉన్న ప్రతిస్టాండ్‌వైపు తన బ్యాట్‌ను చూపి తన అభిమానం చాటుకున్నాడు. ఇక మ్యాచ్‌ముగిసిన అనంతరం ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ స్టేడియం సిబ్బందితోకోహ్లీ దిగిన ఫోటో ఇపుడు సోషల్‌మీడియాలోవైరల్ అయింది. హైదరాబాద్ మ్యాచ్‌లో అటు సన్‌రైజర్స్ జట్టులో క్లాసెన్ సెంచరీకి స్టేడియంలో చప్పట్లు మారుమోగించిన ఫ్యాన్స్ కోహ్లీ సెంచరీకిసైతం చప్పట్లు మారుమోగించడంతో కోహ్లీ వీరి అభిమానానికి ముగ్ధుడయ్యాడు. స్టేడియం సిబ్బందిపై కోహ్లీ ప్రశంసలు కురిపించాడు.

ఆటలో 11 మంది ఎంతముఖ్యమో 12 వాటగాడిగా సిబ్బంది అంతే కీలకపాత్రపోషిస్తారు. మేం మ్యాచ్ ఆడటానికి ముందు సిబ్బందిపడే కష్టం ఎలాంటిదో నాకు తెలుసు. వాళ్లపై నిరంతరంప్రేమను చూపించాల్సిందే. వాళ్లంతా మాదృష్టిలో 12వ ఆర్మీమాన్ అని పేర్కొన్నాడు. ఈ ఫోటోను ఆర్సీబీ తన ట్విట్టర్‌లో పోస్టుచేసింది.

# స్పైడర్‌మ్యాన్ లుక్‌తో శుభ్‌మన్‌గిల్!



**అహ్మదాబాద్:** గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ శుభమన్ గిల్ స్పైడర్‌మాన్ అవతారం ఎత్తాడు. ఓపెనర్‌గా సెంచరీలు బాదేస్తూ సంచలనం సృష్టిస్తున్న ఈ యువ ఓపెనర్ ఇపుడు చిన్నారుల సూపర్‌హీరో స్పైడర్ మాన్ సినిమాకు ఇటీవలే డబ్బింగ్‌చెప్పాడు. హిందీ, పంజాబీ వెర్షన్‌కు గిల్ గొంతును ఇచ్చినట్లు చిత్ర నిర్మాతలు తెలిపారు. తాజాగా ఆ సినిమా ట్రైలర్ లాంచ్‌లోకూడా గిల్‌పాల్గొన్నాడు. హ్యాండ్‌సమ్‌లుక్‌తో స్పైడర్‌మ్యాన్ తరహాలో కారుపై ఎక్కి ఫోటోలకు ఈ యువబ్యాటర్ ఫోజులిచ్చాడు. కాగా ఫార్మాట్‌తో సంబంధంలేకుడా అంచనాలకు మించి రాణిస్తున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లోసెంచరీ సాధించాడు. ఈసీజన్‌లో 13 మ్యాచ్‌లాడిన శుభ్‌మన్‌గిల్ 576 పరుగులుచేసి ఆరెంజ్‌క్యాప్‌రేసులో రెండోస్థానంలో ఉన్నాడు. ఫ్యూచర్ ఇండియన్‌స్టార్‌గా పిలిపించుకుంటున్న ఈయువబ్యాటర్ ఇపుడు స్పైడర్‌మాన్ ట్రైలర్‌లో నటించి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆతనికి మార్కెట్‌లోకూడా మంచి డిమాండ్ ఉంది. దీనితో ఆతని ఫేమ్‌ను ఉపయోగించుకోవాలనిమేకర్స్ భావిస్తున్నారు. అందువల్లనే స్పైడర్‌మ్యాన్ సినిమాకు డబ్బింగ్‌చెప్పాడు.

# మైక్రోసాఫ్ట్ సిఇఒకు ట్విట్టర్ హెచ్చరిక

**వాషింగ్టన్, మే 19:** తమ డేటాను టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ అక్రమంగా ఉపయోగించుకుంటోందని ట్విట్టర్ ఆరోపించింది. ఈ మేరకు మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్లకు లేఖ రాసింది. ట్విట్టర్ డేటా వినియోగం విషయంలో మైక్రోసాఫ్ట్ నిబంధనలను అతిక్రమించిందని లేఖలో ఆరోపించింది. పైగా దీనికి డబ్బులు చెల్లించడానికి కూడా నిరాకరిస్తోందని తెలిపింది. నిబంధనల ప్రకారం ఉపయోగించాల్సిన దాని కంటే అధిక డేటాను మైక్రోసాఫ్ట్ ఉపయోగించుకుందని ట్విట్టర్‌లేఖలో ఆరోపించింది. అలాగే ఎలాంటి అనుమతి లేకుండా తమ డేటాను ప్రభుత్వ ఏజెన్సీలతో పంచుకున్నట్లు పేర్కొంది. ఇలా పలు విధాలుగా మైక్రోసాఫ్ట్ నిబంధనలను ఉల్లంఘించిందని ఎలాన్ మస్క్ వ్యక్తిగత న్యాయవాది అలెక్స్ స్పిరో నాదెళ్లకు పంపిన లేఖలో ఆరోపించారు. తమ డేటాను వినియోగించుకుంటున్న మైక్రోసాఫ్ట్ నుంచి డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశంతోనే ట్విట్టర్ ఈ చర్యకు ఉపక్రమించి ఉండొచ్చని టెక్ నిపుణులు అంటున్నారు.



తాజాగా పంపిన లేఖ దానికి నాంది అయి ఉండొచ్చని భావిస్తున్నారు. గత యేడాది ట్విట్టర్‌ను ఎలాన్ మస్క్ 44 బిలియన్ డాలర్లకు సొంతం చేసుకున్న విషయం విదితమే. దాదాపు దివాలా అంచున ఉన్న ఈ కంపెనీని గట్టెక్కించేందుకు ఆయన పలు చర్యలు చేపట్టారు. ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రిప్షన్ పాలసీని తీసుకొచ్చారు. ఖర్చులను తగ్గించుకోవడం కోసం ఉద్యోగులను తొలగించారు. ఈ క్రమంలోనే తమ డేటాను వినియోగించుకుంటున్న కంపెనీల నుంచి ఆదాయం సమకూర్చుకోవడాన్ని కూడా ట్విట్టర్ ఒక మార్గంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. మస్క్, మైక్రోసాఫ్ట్ మధ్య గతకొంతకాలంగా సంబంధాలు అంత సజావుగా ఏమీ లేవు. చాట్‌జిపిటిని అభివృద్ధి చేసిన ఒపెన్‌ఎఐ స్థాపనలో మస్క్ కృషి కూడా ఉంది. అయితే ఈ కంపెనీలో 13 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేసిన మైక్రోసాఫ్ట్, పూర్తిగా కార్యకలాపాలను నియంత్రిస్తోందని మస్క్ ఆరోపించారు.

# అదానీకి లాభాల సిరులు

**ముంబై, మే 19:** హిండెన్‌బర్గ్ నివేదికలో అసలు వాస్తవం ఎంత అనే విషయాన్ని తేల్చేందుకు సెబి దర్యాప్తును ప్రారంభించింది. దేశంలోని రాజకీయ ప్రతిపక్షాలు పట్టుతో అది సుప్రీంకోర్టులో విచారణకు వెళ్లిన విషయం విదితమే. ఇదే క్రమంలో ఇటీవల మారిషస్ ప్రభుత్వం కూడా తమ దగ్గర షెల్ కంపెనీలు లేవంటూ బదులిచ్చింది. అదానీ గ్రూప్‌పై దర్యాప్తునకు సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల బృందం కొన్ని వివరాలను వెల్లడించింది. ప్రస్తుతం ఉన్న దశలో అదానీ గ్రూప్ షేర్ల ధరలను తారుమారు ఆరోపణలపై నియంత్రణ వైఫల్యం జరిగినట్లు నిర్ధారించడం సాధ్యం కాదని చెప్పింది. దీంతో అదానీ షేర్లు భారీగా లాభపడ్డాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ స్టాక్ బిఎస్ఇలో క్రితం ముగింపు రూ.1888.05తో పోలిస్తే 3.92శాతం పెరిగి రూ.1,962కి చేరుకుంది. అయితే ఈ యేడాది ఈ షేరు 49శాతం మేర క్షీణించింది. మధ్యాహ్నం ట్రేడింగ్‌లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ మార్కెట్ విలువ రూ.2.22 లక్షల కోట్లకు పెరిగింది. బిఎస్ఇలో మొత్తం 2.24 లక్షల షేర్లు చేతులు మారాయి.



ఇదే సమయంలో అదానీ టోటల్ గ్యాస్ మినహా ఇతర అదానీ గ్రూప్ స్టాక్స్ 4శాతం వరకు పుంజుకున్నాయి. అయితే అదానీ విల్మార్ షేర్లు 4.3శాతం పెరిగి 394.35 రూపాయల వద్దకు చేరుకోగా, అదానీ పోర్ట్స్ స్టాక్ 2.75శాతం పెరిగి రూ.682.20కి చేరుకుంది. అలాగే అదానీ గ్రీన్ ఎనర్జీ స్టాక్ బిఎస్ఇలో మునుపటి ముగింపు రూ.861.50 నుంచి 3.54శాతం పెరిగి రూ.892కి చేరింది. అలాగే అదానీ పవర్ స్టాక్ 4.13 శాతం పెరగ్గా, అదానీ ట్రాన్స్‌మిషన్ స్టాక్ 2.20శాతం పెరిగి 767.90 రూపాయలకు చేరుకుంది. చివరిగా టోటల్ గ్యాస్ స్టాక్ మాత్రం 5శాతం మేర నష్టాల్లో ట్రేడయింది.

# ఐటి కంపెనీల్లో వేతనాల కోత


**న్యూఢిల్లీ, మే 19:** ఐటి రంగంలో పనిచేస్తున్న చాలా మంది ఉద్యోగులకు ప్రస్తుతం షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఎందుకంటే కఠినమైన వ్యాపార పరిస్థితుల కారణంగా దిగ్గజ టెక్ కంపెనీలు ఉద్యోగుల వేరియబుల్ వేతనాల్లో భారీగా కోతలు విధిస్తున్నాయి. నాలుగో త్రైమాసికంలో దేశీయ ఐటి సేవల సంస్థ విప్రో తన ఉద్యోగులకు 80.25 శాతం వేరియబుల్ పేను విడుదలచేసింది. ఇదే సమయంలో మరో దిగ్గజ ఐటి కంపెనీ ఇన్ఫోసిస్ మాత్రం కేవలం 60 శాతం వేరియబుల్ వేతనాన్ని చెల్లించనున్నట్లు వెల్లడైంది. విప్రో మూడవ త్రైమాసికంలో 87 శాతం, రెండవ త్రైమాసికంలో 100 శాతం వేరియబుల్ వేతనాన్ని ఉద్యోగులకు చెల్లించింది. మే పేరోల్‌లో ఉద్యోగులు తమ పనితీరు వేతనాన్ని అందుకోనున్నారు. టిసిఎస్ మాత్రం 100 శాతం వేరియబుల్ వేతనాన్ని ఉద్యోగులకు అందించింది. కంపెనీలకు డీల్స్ వేగంగా ముందుకు సాగకపోవడం, ఖర్చులను మదించుకుంటూ జాగ్రత్తగా ముందుకెళ్తున్న వాతావరణంలో కంపెనీలు పోరాడుతున్నాయి. ఇది నాలుగవ త్రైమాసికం వేరియబుల్ వేతనాలపై పడింది. ముఖ్యంగా భారతీయ టెక్ కంపెనీలు ఇప్పటి వరకు పెద్దగా ఉద్యోగులను తొలగించలేదు. డీల్స్ రాంప్ డౌన్ కారణంగా కంపెనీలు అంచనా వేసిన నాలుగవ త్రైమాసిక గణాంకాల కంటే తక్కువగా నివేదించబడ్డాయి. మొత్తానికి గత ఆర్థిక సంవత్సరం దేశంలోని ఐటి కంపెనీలు బలమైన పనితీరు కనబరిచినప్పటికీ, చివరి త్రైమాసికంలో మాత్రం అస్థిర మార్కెట్లు, ఊహించని సంఘటనలు కంపెనీలను ప్రభావితం చేసినట్లు ఇన్ఫోసిస్ ఉద్యోగి ఒకరు వెల్లడించారు.




# పసిడిప్రియులకు కేంద్రం షాక్

# వాణిజ్యం

**ముంబై, మే 19:** భారతదేశంలో పసిడికి ఉండే ఆదరణ కారణంగా దానిపై ఎల్లప్పుడూ కేంద్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను ప్రవేశపెడుతూనే ఉంది. వాటి క్రయవిక్రయాలను క్రమబద్ధీకరించేందుకు అనేక కొత్త రూల్స్ ప్రవేశపెడుతోంది. ఈ క్రమంలో తాజాగా తీసుకొచ్చిన మార్గదర్శకాలు సామాన్యులకు కొత్త కష్టాలను తీసుకురానున్నాయి. దేశంలోని అనేక కుటుంబాలకు బంగారు ఆభరణాలు ఉన్న విషయం విదితమే. అయితే ఇకపై వారు తమ పాత బంగారు ఆభరణాలను విక్రయించడం లేదా మార్పిడి చేయలేరు. వాస్తవానికి హాల్ మార్కింగ్ నిబంధనలను కేంద్ర ప్రభుత్వం దేశంలో తప్పనిసరి చేయడం వల్లే ఈ సంక్షోభం తలెత్తింది. కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1, 2023 నుంచి బంగారం స్వచ్ఛత కోసం హాల్‌మార్కింగ్ నియమాన్ని తప్పనిసరి చేసింది. దీనితోపాటు గోల్డ్ ఆర్నమెంట్స్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ లోగో, స్వచ్ఛత గుర్తును కలిగి ఉండడం కూడా తప్పనిసరి అయింది. ఇది సామాన్య పసిడి ప్రియులను మోసాల నుంచి రక్షిస్తుంది. దీంతో కొనుగోలుపై స్వచ్ఛమైన బంగారం లభిస్తుంది. అయితే ఇప్పుడు వచ్చిన చిక్కల్లా ఇంట్లో ఉన్న పాత హాల్ మార్కింగ్ లేని ఆభరణాలను విక్రయించడం లేదా మార్పిడి చేసుకోవడం గురించే. బిఐఎస్ ప్రకారం హాల్‌మార్క్ లేని బంగారు ఆభరణాలను కలిగి ఉన్న వినియోగదారులు దానిని విక్రయించే ముందు లేదా కొత్త



ఆభరణాల కోసం మార్చుకునే ముందు తప్పనిసరిగా హాల్‌మార్క్ పొందాల్సి ఉంటుంది. ఇందుకోసం దగ్గరలోని బిఐఎస్ నమోదిత బంగారు వ్యాపారిని సంప్రదించాల్సి ఉంటుంది. ఆభరణాలను హాల్‌మార్కింగ్ కోసం బిఐఎస్‌హెచ్ అప్రైజల్, హాల్‌మార్కింగ్ సెంటర్‌కు తీసుకువెళతారు. ఒక్కో వస్తువుకు కేవలం రూ.45 రుసుము చెల్లించాల్సి ఉంటుంది. దీంతో పాటు నాలుగు కంటే ఎక్కువ ఆభరణాలు ఉంచుకుంటే రూ.200 ఛార్జీ ఉంటుంది. అయితే ఇందులో కొందరికి ఉపశమనం కూడా ఉంది. 2 గ్రాముల కంటే తక్కువ బరువున్న బంగారు ఆభరణాలపై ఉపశమనం లభిస్తుంది. విదేశీ ఎగుమతుల కోసం తయారు చేసిన వస్తువులు, దేశంలో లేదా విదేశాల్లో ప్రదర్శన కోసం ప్రభుత్వ ఆమోదంతో తయారు చేసిన ఆభరణాలు, మెడికల్, డెంటల్, వెటర్నరీ, సైంటిఫిక్ లేదా ఇండస్ట్రియల్ ప్రయోజనాల కోసం ఉపయోగించే ఏదైనా ఆర్టికల్. బంగారు గడియారాలు, ఫౌంటెన్ పెన్నులు, ప్రత్యేక నగలు మొదలైన వాటికి ఉపశమనం లభిస్తుంది.


# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు మూడు రోజుల నష్టాలకు బ్రేక్ వేసి, శుక్రవారం లాభాల్లో ముగిసాయి. దాదాపు చివరి గంటన్నర వరకు ఒడుదుడుకుల మధ్య ట్రేడయ్యాయి. ఆఖరికి కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 297.94 పాయింట్లు లాభపడి 61,729.68 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 73.45పాయింట్లు లాభపడి 18,203.40 వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.67 వద్ద నిలిచింది. టాటామోటార్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్, యాక్సిస్‌బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్, టైటాన్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. రెప్రో ఇండియా షేర్లు 2.05 శాతం పెరిగి రూ.601.20 వద్ద నిలిచింది. గోద్రేజ్ ఇండస్ట్రీస్ ఏకీకృత నికర లాభం మార్చి త్రైమాసికంలో 33శాతం పెరిగింది. దీంతో కంపెనీ షేరు విలువ శుక్రవారం 2.24 శాతం పెరిగి రూ.470 వద్ద నిలిచింది.




# ఒరాకిల్‌లో ఉద్యోగుల తొలగింపు

**ముంబై, మే 19:** కరోనా మహమ్మారి వల్ల ఏర్పడిన సంక్షోభం ఇప్పటికీ వెంటాడుతూనే ఉంది. దానికి తోడు అంతర్జాతీయంగా ఏర్పడిన మాంద్యం పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా రోజూ ఏదో ఒక మూల నుంచి లేఆఫ్‌లు వినిపిస్తూనే ఉన్నాయి. దిగ్గజ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఆపిల్, అమెజాన్, మెటా, గూగుల్ ఇప్పటికే కొంత మంది ఉద్యోగులను తొలగించాయి. తాజాగా క్లౌడ్ మేజర్ ఒరాకిల్ వంతు వచ్చింది. ఎలక్ట్రానిక్ హెల్త్ కేర్ రికార్డ్స్ సంస్థ సెర్నర్‌ను ఒరాకిల్ కొనుగోలు చేసిన విషయం విదితమే. 28.4 బిలియన్ డాలర్లు వెచ్చించి ఆ కంపెనీని సొంతం చేసుకుంది. కాగా 28వేల మంది ఉద్యోగులు అందులో పనిచేస్తున్నారు. వారిలో 3వేల మందిని తాజాగా తొలగించినట్లు నివేదికలు వెలువడ్డాయి. దానికి తోడు ఈ యేడాది జీతాల పెంపు, ప్రమోషన్లను కూడా నిలిపివేసింది. మార్కెటింగ్, ఇంజినీరింగ్, అకౌంటింగ్, లీగల్, ప్రొడక్షన్ టీమ్స్ తాజా లేఆఫ్ వల్ల ప్రభావితం అయినట్లు ఓ మాజీ ఉద్యోగి చెప్పినట్లు నివేదిక వెల్లడించింది. గతంలో 200 మంది క్లౌడ్ నిపుణులను తొలగించిన ఒరాకిల్, రెండోసారి 3వేల మందిని ఇంటికి పంపించింది. అయితే మరో రౌండ్ తొలగింపులు ఉంటాయా లేదా ఇంతటితో ముగిసినట్లేనా అనే ప్రశ్నకు మాత్రం సమాధానం దొరకలేదు.



# 6% పెరిగిన రిటైల్ అమ్మకాలు

**న్యూఢిల్లీ, మే 19:** ఈ యేడాది ఏప్రిల్‌లో దేశవ్యాప్తంగా రిటైల్ అమ్మకాలు గతేడాది కంటే 6శాతం సగటుతో వృద్ధి చెందినట్లు రిటైలర్ల సంఘం తెలిపింది. కరోనాకు ముందు 2019తో పోలిస్తే రిటైల్ అమ్మకాలు 23శాతం, 2021 ఏప్రిల్ కంటే 41శాతం పెరిగాయి. ఈ యేడాది ముగిసేలోగా రిటైల్ అమ్మకాల వృద్ధి రెండంకెల స్థాయికి చేరుకుంటుందనే నమ్మకం ఉందని, రానున్న నెలల్లో అమ్మకాలు మరింత పెరుగుతాయని రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఆర్ఎఐ) సిఇఒ కుమార్ రాజగోపాలన్ అన్నారు. ప్రధానంగా దక్షిణాదితో పాటు తూర్పున అమ్మకాలు 7శాతం చొప్పున పెరిగాయని, పశ్చిమలో 6శాతం, ఉత్తరాదిలో 3శాతం వృద్ధి కనిపించిందని ఆర్ఎఐ తెలిపింది. మొత్తం అమ్మకాల్లో క్విక్ సర్వీస్ రెస్టారెంట్ల అమ్మకాలు 16శాతం పెరగ్గా, ఆహార, కిరాణా అమ్మకాలు 15శాతం, ఫర్నిచర్ అండ్ ఫర్నిషింగ్ 14శాతం అమ్మకాలు సాధించాయని ఆర్ఎఐ వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14